

# సూర్య

www.suryaa.com

# ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 23-8-2025 పేజీలు: 23




# విశాఖ ఉక్కుపై దద్దరిల్లిన కౌన్సిల్

**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో:**
విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అంశం జీవీఎంసీని కుదిపేసింది. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా విపక్ష సభ్యులు చేపట్టిన నినాదాలతో కౌన్సిల్ దద్దరిల్లిపోయింది. శుక్రవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో చర్చించి ఆమోదించడానికి 84 అంశాలతో అజెండాను సిద్ధం చేశారు. అయితే సభ ప్రారంభానికి ముందే వైసీపీ, సీపీఐ, సీపీఎం కార్పొరేటర్లు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ జీవీఎంసీకి చేరుకున్నారు. పరిశ్రమల్లో పలు విభాగాలను ప్రైవేటుపరం చే సే ప్రక్రియను నిలుపుదల చేయాలని నిరసన తెలిపారు. ప్లకార్డులు పట్టుకుని సభలోకి ప్రవేశించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు

(తరువాయి 2వ పేజీలో)

## టి డి ఆర్ లు, కోడి వ్యర్థాలపై భగ్గుమన్న కౌన్సిల్



- అధికారుల తీరును ఎండగట్టిన కౌన్సిల్ సభ్యులు
- ప్రత్యేక దృష్టి సారిస్తామన్న కమిషనర్

2వ పేజీలో

## మేయర్ కు సహకరించని స్వపక్షం



2వ పేజీలో



## క్రీడా హబ్‌గా విశాఖ

- రూ. 200 కోట్లతో కొమ్మాదిలో దివ్యాంగుల స్టేడియం
- ఎమ్మెల్యే గంటా

6వ పేజీలో

# ఇక 'ఉక్కు' ఉద్యమమే!

విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులలో సహనం సన్నగిల్లింది. ఆగ్రహం కట్టలు తెంచుకుంది. స్టీల్ ప్లాంట్ ను దశలవారీగా ప్రైవేటుపరం చేస్తున్నప్పటికీ కూటమి నేతలు, ఇప్పటికి ప్లాంట్ ప్రైవేట్ పరం కాదు అంటూ నమ్మబలకడాన్ని కార్మికులు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## సెప్టెంబర్ లో సమ్మెకు సన్నాహాలు

- మహోద్యమానికి సిద్ధపడుతున్న స్టీల్ కార్మికులు
- దశలవారీగా పోరాటం
- చంద్రబాబు ఢిల్లీ పర్యటనపై అసంతృప్తి
- ఎమ్మెల్యే పల్లా వ్యాఖ్యలపై భగ్గుమంటున్న కార్మిక లోకం

2వ పేజీలో



# ఇక 'ఉక్కు' ఉద్యమమే!

**విశాఖపట్నం, ఆగస్టు 22, రీజనల్ బ్యూరో:** విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులలో సహనం సన్నగిల్లింది. ఆగ్రహం కట్టలు తెంచుకుంది. స్టీల్ ప్లాంట్ ను దశలవారీగా ప్రైవేటుపరం చేస్తున్నప్పటికీ కూటమి నేతలు, ఇప్పటికి ప్లాంట్ ప్రైవేట్ పరం కాదు అంటూ నమ్మబలకడాన్ని కార్మికులు తీవ్రంగా ఖండిస్తున్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీను ను కొద్ది రోజుల క్రిందట కార్మికులు కలిసినప్పుడు ఆయన కార్మికుల వైఖరిని తప్పుపడుతూ, వారితో అసహనంగా మాట్లాడినట్లు కార్మిక వర్గాలు తెలియజేస్తున్నాయి. ప్లాంట్ ప్రైవేటీకరణపై పల్లా శీను దాటవేత వైఖరిని అవలంబిస్తున్నారని కార్మిక నేతలు చెప్తున్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం ఢిల్లీలో పర్యటించారు. ఆ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంపై చంద్రబాబు సంబంధిత మంత్రులతో మాట్లాడకపోవడాన్ని వారు తీవ్రంగా గర్హిస్తున్నారు. గత ఎన్నికల్లో తమ ఓట్లతో గెలిచిన నాయకులు, ఇప్పుడు కార్మికులు రోడ్డు పడుతుంటే వారిని పట్టించుకోకుండా ముఖం చాటేస్తున్నారంటూ కార్మిక వర్గాలు వారి పట్ల నిరసన తెలియజేస్తున్నాయి. ఒకపక్క స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ప్లాంట్ ను దశలవారీగా ప్రైవేటు పరం చేయటం, మరోపక్క కూటమి నాయకులు కార్మికులకు అండగా నిలబడక పోవడం పట్ల తీవ్ర మనస్థాపానికి గురైన కార్మికులు, ఉద్యోగులు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడుతున్నారు. దీనికి సంబంధించిన కార్యాచరణను కూడా రూపొందించారు. ఈ ఆదివారం గంగవరం, వడ్లపూడి, గంట్యాడ, అగనంపూడి, ఉక్కునగరం కాలనీలో కార్మికులు పాదయాత్ర చేయనున్నారు. అదేరోజు కొన్ని ప్రాంతాలలో బైక్ ర్యాలీ కూడా నిర్వహించనున్నారు. సోమవారం స్టీల్ ప్లాంట్ కార్మికులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఇంటికి వెళ్లి (డోర్ టు డోర్) క్యాంపెయిన్ చేయనున్నారు. ప్లాంట్ లోని 46 విభాగాలను స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఏ విధంగా ప్రైవేటీకరిస్తుందో కార్మికులు వారికి వివరించనున్నారు. ఈనెల 31వ తేదీన కార్మికులు తమ తమ కుటుంబాలతో కూర్మన్నపాలెంలో మహా ధర్నా నిర్వహిస్తారు. ఆ తర్వాత ఒకరోజున ఒక గంట పాటు టూల్ డౌన్ చేసి నిరసన తెలుపనున్నారు. ఆ తర్వాత శ్రీకాకుళం నుంచి రాష్ట్రంలోని ప్రధాన నగరాలలో బస్సు యాత్ర చేసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని ప్రజలకు తెలియజేయనున్నారు. ఆ తర్వాత సెప్టెంబర్ మొదటి వారంలో స్ట్రైక్ బ్యాలెట్ ( సమ్మెకు వెళ్లాలా వద్దా అన్న అభిప్రాయం తెలుసుకునే కార్యక్రమం) చేపట్టనున్నారు. దీనికి సంబంధించి వచ్చే అభిప్రాయాలను తెలుసుకొని సెప్టెంబర్ లో సమ్మెలోకి వెళ్ళనున్నామని కార్మిక నాయకులు వివరించారు.

# టి డి ఆర్ లు, కోడి వ్యర్థాలపై భగ్గుమన్న కౌన్సిల్

**విశాఖపట్నం,ఆగస్టు 22 (మేజర్ న్యూస్):** టీడీఆర్ చెల్లింపులు, కోడి వ్యర్థాల వ్యవహారంపై జీవీఎంసీ కౌన్సిల్ అట్టుడికింది. ఈ వ్యవహారంపై పార్టీలకతీతంగా కౌన్సిల్ సభ్యులు అధికార యంత్రాంగాన్ని ముక్తకంఠంతో నిలదీశారు. టీడీఆర్ లో కోట్లాది రూపాయల అవకతవకలు జరిగాయని సభ్యులు ఆరోపించారు. పలుకుబడి కలిగిన పెద్దలకు నిబంధనలకు విరుద్ధంగా కోట్లాది రూపాయలు టీడీఆర్లు కట్టబెట్టారని ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులకు ఇవ్వవలసిన టిడిఆర్ ల విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని కౌన్సిల్ సాక్షిగా ఎండగట్టారు. ఇందు సంబంధించి సమాచారం కార్పొరేటర్లు అడిగిన అధికారులు సమాచారం ఇవ్వడం లేదంటూ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతోపాటు కోడి వ్యర్థాల వ్యవహారంపై కూడా సభ్యులంతా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కోడి వ్యర్థాలు వేరే ప్రాంతాలకు తరలిపోతున్నాయన్నారు. ఈ వ్యవహారంలో అధికారులు పాత్ర ఉందని అందుకు సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశాలతో దీనిపై కౌన్సిల్లో వివరణ ఇవ్వవలసిన అధికారులు సభ్యులు ప్రశ్నలకు నీళ్లు నమిలారు. దీనిపై మేయర్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు గట్టిగా పట్టుబట్టడంతో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ రంగంలోకి దిగారు. కూడి వ్యర్థాలు వ్యవహారంపై కాంట్రాక్ట్ రద్దు చేసినప్పటికీ కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకోవడంతో ప్రస్తుతం కాంట్రాక్టు కొనసాగించడం జరుగుతుందని వివరించారు. అయితే ప్రస్తుతం వెళుతున్న వాహనాలకు జిపిఎస్ సిస్టమును అనుసంధానం చేయడం జరిగిందని అలానే దీనిపై మోనిటరింగ్ చేసేలా ఆయా వార్డుల సానిటరీ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు.

జీవీఎంసీ ఆస్తులు తాకట్టు వ్యవహారంపై కూడా సభలో వాడి వేడిగా చర్చ జరిగింది. అలాగే కరోనా సమయంలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాసం కల్పిస్తామని గతంలో జీవీఎంసీ హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇప్పటివరకు కారుణ్య నియమకాలు జరగపోవడానికి కారణం ఏమిటని సభ్యులు ప్రశ్నించారు. ఈ అంశంపై తాను కూడా గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కౌన్సిల్లో లేవనెత్తడం జరిగిందని మేయర్ గుర్తు చేశారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం నిమకాలను వెంటనే భర్తీ చేయాలని మేయర్ అధికారులకు సూచించారు.

# మేయర్ కు సహకరించని స్వపక్షం

**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో :** జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో మేయర్ పీలా శ్రీనివాసరావుకు స్వపక్షం నుంచి చుక్కెదిరింది. శుక్రవారం జీవీఎంసీ లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో విపక్షాల కంటే మేయర్ ను కూటమి కార్పొరేటర్లు టార్గెట్ చేశారు. కౌన్సిల్ ప్రారంభం నుంచి ముగిసేంతవరకు అడుగడుగునా మేయర్ ను కూటమి కార్పొరేటర్లు ఇరకాటంలో పెట్టారు. దీంతో కూటమి కార్పొరేటర్లకు మేయర్ కు మధ్య విభేదాలు మరోసారి కౌన్సిల్ సాక్షిగా బట్టబయలయ్యాయి. ఇటీవల జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో క్రాస్ ఓటు పడటానికి మేయర్ వైఖరే కారణమని పలువురు కూటమి కార్పొరేటర్లు బహిరంగంగానే విమర్శలకు దిగారు. జనసేన పార్టీ కి చెందిన కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ ప్రెస్ మీట్ పెట్టిమరి క్రాస్ ఓటుకు కారణం మేయర్ పిలా శ్రీనివాసరావు అంటూ చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో మేయర్ కు కూటమి కార్పొరేటర్లకు మధ్య సఖ్యత లేదన్న విషయం బయటపడింది. అయితే శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఏ అంశంలో కూడా మేయర్ కు కూటమి కార్పొరేటర్లు సహకరించలేదు. అంతేకాదు పలు సందర్భాల్లో కూటమి కార్పొరేటర్లు మేయర్ తో వాగ్వాదానికి దిగారు. కూటమి కార్పొరేటర్లు మాట్లాడుతున్న పలు సమయంలో కేవలం మీడియాలో ఫోటో కోసం మాత్రమే హడావిడి చేస్తున్నారంటూ కూటమి కార్పొరేటర్ల ఉద్దేశించి మేయర్ ఆక్షేపించడం కూడా చర్చనీయాంశం అయింది. అలాగే తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదంటూ మేయర్ పై పలువురు కూటమి కార్పొరేటర్లు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకానొక సందర్భంలో మేయర్ కూడా కూటమి కార్పొరేటర్ల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షంలో ఉండి ప్రతిపక్షంగా ప్రవర్తించడం ఏమిటట్టు పలువురు కూటమి కార్పొరేటర్ పై మేయర్ మండిపడ్డారు. దీనిపై అధిష్టానానికి కూడా ఫిర్యాదు చేస్తానని ఒకానొక సందర్భంలో మేయర్ చెప్పడం కోసమెరుపు..

# కౌన్సిల్‌లో పలు అంశాలకు ఆమోదం

**విశాఖపట్నం,ఆగస్టు 22 (మేజర్ న్యూస్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ సర్వసభ్య (సాధారణ) సమావేశంలో పలు అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని నూతన సమావేశ మందిరంలో పలువురు శాసనసభ్యులు, కార్పొరేటర్లతోపాటు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ఉన్నతాధికారులు లతో కలిసి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన అజెండాలోని 84 అంశాలు, 67 అంశాలతో టేబుల్ అజెండాల తో పాటు మొత్తం 151 అంశాలు పొందుపరిచగా, వాటిని సభ్యులు చర్చించి ప్రధాన అజెండాలోని మొదటి అంశంలో నాలుగు అంశాలపై చర్చ జరిగిందని, అలాగే 40, 41 అంశాలు వాయిదా వేయగా టేబుల్ అజెండాలోని అన్ని అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని మేయర్ తెలిపారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభంలోనే కార్పొరేటర్లు అందరూ స్టీల్ ప్లాంట్ పై చర్చ జరిపి స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అనంతరం మేయర్ జీరో అవర్ ప్రకటించగా సభ్యులు తమ వార్డులలోని పలు అంశాలతో పాటు అభివృద్ధి పనుల పై జీరో అవర్లో చర్చించగా, ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని సభ్యులకు మేయర్ తెలిపారు.



# విశాఖ ఉక్కుపై దద్దరిల్లిన కౌన్సిల్

(మొదటి పేజీ తరువాయి

పంపించాలని పట్టుబట్టారు.

మేయర్ పోడియాన్ని చుట్టుముట్టిన సభ్యులు

మేయర్ పీలా శ్రీనివాస్ సభకు వచ్చిన వెంటనే వైసీపీ, వామపక్ష సభ్యులు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. ఈ సందర్భంగా వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణపై తీర్మానం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రధాన మంత్రికి పంపించాలని డిమాండ్ చేశారు. సీపీఎం గంగారామ్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం కౌన్సిల్‌లో మూడోసారి చర్చించుకుంటున్నామన్నారు. విశాఖ ప్లాంట్‌ను పరిరక్షించుకోడానికి కౌన్సిల్‌లో తీర్మానం చేసి పంపించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే పరిశ్రమలో 44 విభాగాలుగా విడదీసి ప్రైవేటు వారికి అప్పగించడానికి రంగం సిద్ధం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జింక్‌ను కూడా ఇలాగే వేదాంత్‌కు అమ్మేశారని గురు చేశారు. గడిచిన మూడు నెలల్లో 5 వేల మంది కార్మికులను తొలగించారని తెలిపారు. కౌన్సిల్‌లో తీర్మానం చేసి ప్రభుత్వాలకు పంపించేదాక సభను జరగనివ్వమని తేల్చి చెప్పారు. సీపీఐ ఫ్లోర్ లీడర్ స్టాలిన్ మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్‌గా విశాఖ ఉక్కుకు పేరుందన్నారు. దీనిని పరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇంతలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు కలగజేసుకుని మాట్లాడుతూ.. పెట్టుబడుల ఉపసంహరణ అంశాన్ని గతంలో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ తీసుకువచ్చింద న్నారు. బీజేపీ ప్రభుత్వం ఎటువంటి పరిస్థితుల్లోను స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్‌తో మాట్లాడాకే విషయాన్ని సభకు వివరించడానికి వచ్చినట్లు చెప్పారు.

మైక్‌ను లాక్కున్న వైసీపీ కార్పొరేటర్లు

స్టీల్‌ప్లాంట్ అంశం తర్వాత అజెండాను ప్రారంభించాలని మేయర్ పీలా శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. అయితే స్టీల్‌ప్లాంట్‌పై తీర్మానం చేయకుండా అజెండాలోకి వెళ్లడానికి వీలు లేదని మైక్‌ను లాగేశారు. దీంతో మైక్ కింద పడి విరిగిపోయింది. దీంతో సభలో పది నిమిషాల పాటు గందరగోళ పరిస్థితులు నెలకున్నాయి. 20 నిమిషాల తర్వాత కమిషనర్ కేతన్ కార్గ్ కలగజేసుకుని దీనిపై వివరణ ఇస్తానని, సభ్యులు తమ స్థానాల్లో కూర్చోవాలని కోరారు. దీంతో వైసీపీ, సీపీఎం, సీపీఐ సభ్యులు వారి స్థానాలకు వెళ్లారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ ఇది కేంద్ర ప్రభుత్వ విషయం. నిర్ణయం కూడా కేంద్రమే తీసుకోవాలి. జీవీఎంసీ వంటి లోకల్ బాడీలో నిర్ణయించడం జరగదు. సభ్యులు చెప్పినట్టు.. తీర్మానం చేసి పంపించడం జరుగుతుంది. స్టీల్‌ప్లాంట్ ఎంత ముఖ్యమో.. అజెండాలో అంశాలు కూడా అంతే ముఖ్యమన్నారు. దాదాపు రెండు గంటలు గడిచిపోయిందని, అజెండాలో 84 అంశాలపై చర్చ జరగాలని సూచించారు. దీంతో ఒంటి గంటకు అజెండాను ప్రారంభించారు.

మేయర్‌కు సహకరించని కూటమి సభ్యులు

ఒకవైపు స్టీల్‌ప్లాంట్‌పై తీర్మానం చేయాలని వైసీపీ, వామపక్ష పార్టీల సభ్యులు మేయర్ పోడియాన్ని చుట్టిన కూటమి సభ్యులు నోరుమెదపలేదు. మేయర్ మైక్‌ను లాక్కున్న, మాట్లాడే అవకాశం ఇవ్వకపోయినా ఏ ఒక్కరూ వారిని వారించే ప్రయత్నం చేయలేదు. కేవలం మేయర్ మాత్రమే రెండు గంటల పాటు విపక్ష సభ్యులకు వివరణలు, సమాధానాలు ఇస్తూ వచ్చారు. సభలో తీవ్ర స్థాయిలో గందరగోళం జరిగినప్పటికీ.. కూటమి సభ్యులు మేయర్‌కు సహకరించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఎట్టకేలకు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసారు

# పాతపట్నం నియోజకవర్గంలో ధర్మల్ విద్యుత్ ప్రాజక్ట్ స్థాపించండి

- వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధికి సహకరించండి
- జెన్ కో యం డి ని కలసిన దేశం నేత లోతుగెడ్డ



**కొత్తూరు, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** అభివృద్ధిలో వెనుకబడి ఉన్న పాతపట్నం నియోజకవర్గంలో ధర్మల్ విద్యుత్ ప్రాజక్ట్ నెల కొల్పి ఈ ప్రాంత అభివృద్ధి కి తో డ్పాలని తెలుగుదేశం నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు శుక్రవారం,ఏ పి జెన్ కో యండి చక్రధ్రరరావు ను కలసి విజ్ఞప్తి చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేసిన సమయం లో నిర్వాసితుల కేసులో కొత్తూరు కోర్టుకు హాజరయ్యారు. మండల పరిషత్ ప్రాంగణంలో ఆయనను దేశం నేత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెన్ కో యండి తో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో 32వేల కోట్ల రూపాయల వ్యయం తో నిర్మించనున్న ధర్మల్ విద్యుత్ ప్రాజక్ట్ మా ప్రాంతంలో నిర్మించండ ని, ఇందుకు అవసరమైన రెండువేల ఎకరాలు భూమి చూపిస్తామని లోతుగెడ్డ జెన్ కో యండి చక్రధ్రారావు తో అన్నారు. ధర్మల్ విద్యుత్ ప్రాజాక్ట నిర్మిస్తే ఈ ప్రాంతంలో ఎక్కువ మందికి ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు.మీరు చేసిన విజ్ఞప్తి ని పరిశీలిస్తామని ఆయన అన్నారు. కొత్తూరు మండలంలో మహాసింగి వద్ద 2023 లో 132/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంఖు స్ధాపన చేశారని,ఈ రోజు వరకు పనులు పూర్తి కాలేదని ,తక్షణమే నిధులు మంజూరు చేసి,నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని లోతుగెడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ 132/33 కెవి సబ్ స్టేషన్ పార్టీ చేస్తే పాతపట్నం నియోజకవర్గం లో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా తో పాటు నాణ్యమైన విధ్యుత్ సరఫరా అవుతుందని అన్నారు.ముఖ్యంగా గిరిజన ప్రాంతాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు.లోతుగెడ్డ విజ్ఞప్తి కిఆయన సానుకూలంగా స్పందించారు.




# ప్రజాసమస్యల పరిష్కారమే నా ధ్యేయం

## ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే గొండు.శంకర్, ప్రజల కష్టాలు తీర్చటానికి, అందరికోసం .. అందరివాడై, ప్రజాసమస్యలను భుజానవేసుకొని, సత్వర పరిష్కారమందిస్తున్నారని, ప్రజాదర్బార్ లో వినతులు అందించటానికి వచ్చిన నియోజకవర్గ ప్రజలు, స్థానికులు తెలిపారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు శుక్రవారం జనవాహినితో కిక్కరిసిపోయింది. ప్రతీ సమస్యకు గొండు.శంకర్ తనదైన శైలిలో పరిష్కారమార్గం చూపిస్తుండటంతో, శ్రీకాకుళం అర్బన్, రూరల్, గార మండల ప్రజలు, వికలాంగుల బృందం, ప్రజాదర్బార్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సంప్రదించి, సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వము ప్రజా సమస్యల పరిష్కారానికే పెద్దపీట వేస్తుందని, సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ తిరుగులేని సుపరిపాలన అందిస్తుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

గడిచిన కాలంలో కూటమి అమలుపరిచిన పథకాలే ఇందుకు నిదర్శనమని, రానున్న కాలంలో రాష్ట్రభివృద్ధిని చూస్తారన్నారని, ప్రజాసమస్యల పరిష్కారమే నా ధ్యేయమని, అందరికీ అందుబాటులో ఉండి, న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, రూరల్, గార, పరిసర గ్రామ ప్రజలు, టీడీపీ నగర, మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎరువుల కొరతే లేదు

**9121863788 కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీపై పర్యవేక్షణ కోసం 9121863788 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని వివరించారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు జిల్లాలో వరి, ఇతర పంటలు కలిపి సుమారు 3,73,000 ఎకరాల్లో సాగు కొనసాగుతోందని చెప్పారు. దీనికి గాను 17 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేసినా, ఇప్పటివరకు రైతుసేవా కేంద్రాలు, వ్యవసాయ సహకార సంఘాలు ద్వారా 10,244 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల ద్వారా 11,400 మెట్రిక్ టన్నులు %–% మొత్తంగా 21 వేల మెట్రిక్ టన్నులు రైతులకు సరఫరా చేశామని తెలిపారు. అంటే అవసరానికి మించి సుమారు 4 వేల మెట్రిక్ టన్నులు అదనంగా అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో రైతుసేవా కేంద్రాలు, వ్యవసాయ సహకార సంఘాలు వద్ద 218.86 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల వద్ద 261 మెట్రిక్ టన్నులు, బఫర్‌లో 552 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 1,031.86 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. అదనంగా మరో 3,200 మెట్రిక్ టన్నులు వారం రోజుల్లో జిల్లాకు చేరుకుంటాయని కలెక్టర్ వెల్లడించారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎరువుల నిల్వపై రోజువారీగా పర్యవేక్షణ జరుగుతోందని, రెవెన్యూ, విజిలెన్స్ విభాగాల సహకారంతో తనిఖీలు కూడా చేపడుతున్నామని ఆయన తెలిపారు. రాబోయే రబీ సీజన్ కోసం రైతులు ముందస్తు సిద్ధం అవుతున్నప్పటికీ, ఏ సీజన్‌కు అవసరమైతే ఆ సీజన్‌కి సరిపడా ఎరువులు అందజేస్తామని భరోసా ఇచ్చారు. శాస్త్రవేత్తల సూచనలు పాటించి అవసరమైన మేరకే ఎరువులు, పురుగుమందులు వాడాలని సూచించారు. నానో ఎరువులు పూర్తిగా అందుబాటులో ఉన్నాయని, అర లీటర్ ధర రూ.220 మాత్రమేనని, ఇది ఒక బస్తా యూరియాకు సమానమని, డ్రోన్ల ద్వారా పిచికారి చేయడం ద్వారా రైతులు మెరుగైన లాభాలు పొందవచ్చని వివరించారు. ఎవరైనా ఎరువులు అక్రమంగా నిల్వ చేసినట్లు తెలిసినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ నంబర్ (9121863788)కు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.

# మెరుగైన వైద్య సేవలు అందించండి...

**ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**పోలాకి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** పోలాకి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో అడ్వైజరీ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాత శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని , ప్రభుత్వ ఆసుపత్రులలో మాత, శిశు మరణాలు కలగకుండా తగిన జాగ్రత్తలు వైద్య సిబ్బంది తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రత్యేకంగా ఆసుపత్రికి వస్తున్న రోగులకు సరైన వైద్యం అందించడంతోపాటు వారితో మమేకమై సేవలు అందించాలని సూచించారు.వైద్య సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, హాస్పిటల్ సిబ్బంది అభ్యర్థించిన మీటింగ్ హాల్ నిర్మాణానికి పై అధికారులతో మాట్లాడి మీటింగ్ గా నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పోలాకి వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , పోలాకి పిఎసియస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు , పోలాకి సర్పంచ్ , తాసిల్దార్ , ఎంపీడీవో గారు డాక్టర్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఆటవిక పాలనతో దివ్యాంగులకు బతుకు భారం..

**నరసన్నపేట నియోజకవర్గ దివ్యాంగజన అధ్యక్షులు: చల్ల తవిటయ్య..**



**నరసన్నపేట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆటవిక పాలన సాగిస్తుందని నరసన్నపేట వైసిపి పార్టీ నియోజకవర్గ దివ్యాంగ జన అధ్యక్షుడు చల్ల తవిటయ్య అన్నారు. అలవి గాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజానీకంతో వ్యవహరిస్తున్న తీరు రోజు రోజుకీ శృతిమించి నాటి బ్రిటిష్ పరిపాలనని గుర్తుతెస్తుంది అని అన్నారు. దీనికి ఒక ఉదాహరనే దివ్యాంగ జనానికి ఇప్పుడున్న దానికి మరింత మేలు చేయకపోగా ఏళ్ల క్రితం నుంచి వస్తున్న పింఛనును ఇప్పుడు అనర్హత వేటువేసి వారి జీవితాలను రోడ్డున పడేయడం ఎంతవరకు సబబు!? ఇదెక్కడి ఆటవిక పాలన అని దివ్యాంగ జనం పెన్షన్లు కోల్పోవడంతో బోరున విలపిస్తున్నారు. ప్రశ్నించడానికే జనసేన పార్టీ పుట్టింది అని పూనకం వచ్చేలా ఊగిపోయిన ఆ పార్టీ నేత పవన్ కళ్యాణ్ ఇటువంటి సందర్భంలో పత్తాలేకుండా పోవడం శోచనీయం!! మేనిఫెస్టో అంటే ఒక పవిత్ర గ్రంథంలా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భావించి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తే.. నేడు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోని కుక్కలు చింపిన విస్తరిలా చేసి సగటు పేదవాడి జీవితాలతో ఆటలాడుకుంటుంది . ఇప్పటికైనా అర్హుడైన ఏ ఒక్క వికలాంగుని పెన్షన్ పోకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. లేదంటే, భవిష్యత్తులో వికలాంగులు వారి కుటుంబాల ఆగ్రహానికి గురికావలసి వస్తుందని ఆయన అన్నారు.

## సమస్యలుంటే ప్రజా దర్బార్‌లో పరిష్కరించుకోవాలి



**చీపురుపల్లి ఆగస్టు 22 మేజర్ న్యూస్ :** గ్రామాల్లో సమస్యలుంటే ప్రజా దర్బార్‌లో పరిష్కరించుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. అనంతరం సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానిక కృషి చేస్తానని అర్జీదారులకు హామీ ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వారికి అండగా నిలవడమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, గరివిడి మండలం టీడీపీ నాయకులు పైన బలరాం, సారేపాక సురేష్, మహంతి రమణమూర్తి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



**విజయనగరం టౌన్, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు పిలుపు మేరకు విజయనగరం పట్టణం లో మెగా సోల్జర్స్, చిరంజీవి యువత ఆధ్వర్యం లో జరుగుతున్న పద్మవిభూషణ్ మెగా స్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా శుక్రవారం పట్టణం లో ఉన్న హొటల్ జీఎస్ఆర్ ఇంటర్నేషనల్ లో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యాలు పాల్గొని అభిమానులు సమక్షం లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషితో సినీరంగంలో ఎన్నో విజయాలను అందుకున్నారని కొనియాడారు.

ఎన్నో అద్భుత పాత్రలు పోషించిన ఆయన వెండితెర ఆణిముత్యమని, తరాలు మారినా చెక్కుచెదరని ప్రేక్షకాభిమానం ఆయన సొంతమని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ప్రతి ఏటా ఇలానే అనేక సేవా కార్యక్రమాలు చేసి చిరంజీవి పట్ల తమ అభిమానాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మెగా సోల్జర్స్,చిరంజీవి యువత ప్రతినిధులు ఎంటి రాజేష్, అడబాల వేంకటేష్, మేడేపల్లి పవన్ ,భార్గవ్,కుమార్, జగదీష్, సాయి, ఆనంద్, హిమంత్ తదితరులు పాల్గొన్నారు.




## బ్రిడ్జి త్వరగా పూర్తి అయ్యేది ఎప్పుడు ?

### నత్తనడకన బ్రిడ్జి నిర్మాణం!



**బొబ్బిలి, ఆగస్టు 22: మేజర్ న్యూస్ :** పారాది బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయని చెప్పవచ్చు. ఆర్ అండ్ బి అధికారులు బ్రిడ్జి వైపు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.బొబ్బిలి మండలం,గొర్లె సీతారాంపురం హేమ్లెట్ విలేజ్, భోజరాజుపురం గ్రామానికి సంబంధించి..,బ్రిడ్జ్ మరియు రోడ్డు గురించి 15 కోట్లు విడుదలైనప్పటికీ,పనులు మాత్రం నత్తనడకగా నడుస్తున్నాయి. గొర్లెసీతారాంపురం మెయిన్ రోడ్ నుంచి, భోజరాజుపురం వెళ్లే రోడ్డు చాలా ఇబ్బందికరంగా ఉంది. వర్షాకాలం ఆ రోడ్లో ప్రయాణించడం నరకం అని చెప్పవచ్చు. అతి కష్టం మీద ఆ రోడ్డులో ఏషియన్ ఎయిడ్ బ్లైండ్ స్కూల్ కూడా ఉంది..అంతేకాకుండా బొబ్బిలికి నీరు సరఫరా చేసే హెడ్ వాటర్ స్టోరేజ్ సిస్టం కూడా అక్కడే ఉంది. చాలా మంది రైతులు పొలానికి వెళ్లడానికి కూడా అదే రోడ్డు ఉపయోగిస్తూ ఉంటారు.కాబట్టి బ్రిడ్జ్ వర్క్, అదే విధంగా రోడ్డు వర్క్ ను త్వరగా పూర్తి చేయాలని గ్రామ పెద్దలు మరియు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు త్వరగా పనులు పూర్తి అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రజలందరూ కోరతున్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి శతసహస్రనామ కుంకుమార్చన



**నెల్లిమర్ల, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారికి శతసహస్ర నామ కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో 30 మంది శ్రీ వైష్ణవ రిత్విక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారిని వివిధ పుష్పాలతో అందంగా అలంకరించారు. కార్యక్రమాన్ని ఆలయ సహాయ కమిషనర్ వై.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో గొడవర్తి సూర్యనారాయణ కుటుంబ సభ్యులు, ప్రధాన అర్చకులు సాయిరాం ఆచార్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు

– విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించి, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖా పరమైన సమస్యలను స్వయంగా పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## రెండు వారాల్లో దాహార్తిని తీరుస్తా

**అతను ఒక పైపులైనుకు భూమి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవి**

**ప్రజలతో మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా తిప్పలవలసలో గ్రామ సమస్యలపై ఆరా తీసిన ఎమ్మెల్యే మాధవి**



**పూసపాటిరేగ, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** పక్షం రోజుల్లో మత్స్యకారులకు పూర్తిస్థాయిలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. మండలంలోని తిప్పలవలస పంచాయతీలో ప్రజలతో మన ఎమ్మెల్యే కార్యక్రమం తిప్పలవలస గ్రామ సచివాలయం పరిధిలో గురువారం రాత్రి జరిగింది ముందుగా ఉప్పలవలస పంచాయతీలో తాగునీటి సమస్య తీవ్రంగా బాధిస్తున్నందున కలెక్టర్ ప్రత్యేక గ్రాంట్ కింద రూ.1.60లక్షల వ్యయంతో అదనపు తాగునీటి పైపులైనుకు భూమి పూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లోక నాగ మాధవి నిర్వహించారు. అనంతరం గ్రామ సమస్యలపై పురవీధులలో పర్యటిస్తూ మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తిప్పలవలస పంచాయతీ పరిధిలో ఉన్న కొత్తూరు, మద్దూరు గ్రామాలకు తాగునీటి సమస్య తీవ్రంగా బాధిస్తుందంటూ మహిళలు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వద్ద మొరపెట్టుకున్నారు. ఇంటింటి కోలాయిలో అన్నారు. అవి కూడా రాలేదని, కొన్నిచోట్ల పైపులైను తగ్గినప్పటికీ సుజల ధార పథకం అమలు కావడం లేదంటూ ఫలితంగా గుక్కెడు నీరు కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందంటూ మహిళలు ఎమ్మెల్యే మాధవి వద్ద తమ సమస్యను వివరించారు. దీనితో ఎమ్మెల్యే సచివాలయ సిబ్బంది తాగునీటి శాఖ విభాగం అధికారులతో మాట్లాడగా పైపులైను వేసేందుకు అడుగుగా లేకపోవడం వలన తాగునీరు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందని అధికారు సిబ్బంది చెప్పినప్పటికీ ఎమ్మెల్యే సంతృప్తి చెందలేదు. పంచాయతీలో ఉన్న నిధులతో రక్షిత మంచినీరు సరఫరాకు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే తన ప్రత్యేక నిధులతో సురక్షిత జలాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికార సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. తాగునీటి సమస్యను మాత్రం రెండు వారాల్లో పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికార సిబ్బందికి సూచించారు. గ్రామంలో కొన్నిచోట్ల సిసి రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, అదేవిధంగా పలు వీధులకు డ్రైనేజీ సమస్య తీవ్రంగా బాధిస్తుందందున డ్రైనేజీ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని మత్స్యకారులు కోరడంతో అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకుడు కోట్ల రఘు, శ్రీనివాసరావు, జలపారి శివ, బాసి దుర్గ, పంచాయతీ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నం నియోజకవర్గంలో థర్మల్ విద్యుత్ ప్రాజక్ట్ స్థాపించండి

- వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధికి సహకరించండి
- జెన్ కో యం డి ని కలసిన దేశం నేత లోతుగెడ్డ



**కొత్తూరు, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** అభివృద్ధిలో వెనుకబడి ఉన్న పాతపట్నం నియోజకవర్గంలో థర్మల్ విద్యుత్ ప్రాజక్ట్ నెల కొల్పి ఈ ప్రాంత అభివృద్ధి కి తో డ్పాలని తెలుగుదేశం నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు శుక్రవారం,ఏ పి జెన్ కో యండి చక్రధ్రరరావు ను కలసి విజ్ఞప్తి చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేసిన సమయం లో నిర్వాసితుల కేసులో కొత్తూరు కోర్టుకు హాజరయ్యారు. మండల పరిషత్ ప్రాంగణంలో ఆయనను దేశం నేత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెన్ కో యండి తో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో 32వేల కోట్ల రూపాయల వ్యయం తో నిర్మించనున్న థర్మల్ విద్యుత్ ప్రాజక్ట్ మా ప్రాంతంలో నిర్మించండ ని, ఇందుకు అవసరమైన రెండువేల ఎకరాలు భూమి చూపిస్తామని లోతుగెడ్డ జెన్ కో యండి చక్రధ్రారావు తో అన్నారు. థర్మల్ విద్యుత్ ప్రాజాక్ట్ నిర్మిస్తే ఈ ప్రాంతంలో ఎక్కువ మందికి ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు.మీరు చేసిన విజ్ఞప్తి ని పరిశీలిస్తామని ఆయన అన్నారు. కొత్తూరు మండలంలో మహాసింగి వద్ద 2023 లో 132/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంఖు స్థాపన చేశారని,ఈ రోజు వరకు పనులు పూర్తి కాలేదని ,తక్షణమే నిధులు మంజూరు చేసి,నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని లోతుగెడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ 132/33 కెవి సబ్ స్టేషన్ పార్టీ చేస్తే పాతపట్నం నియోజకవర్గం లో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా తో పాటు నాణ్యమైన విధ్యుత్ సరఫరా అవుతుందని అన్నారు.ముఖ్యంగా గిరిజన ప్రాంతాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు.లోతుగెడ్డ విజ్ఞప్తి కిఆయన సానుకూలంగా స్పందించారు.




## ప్రజాసమస్యల పరిస్కారమే నా ధ్యేయం

### ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే గొండు.శంకర్, ప్రజల కష్టాలు తీర్చటానికి, అందరికోసం .. అందరివాడై, ప్రజాసమస్యలను భుజానవేసుకొని, సత్వర పరిస్కారమందిస్తున్నారని, ప్రజాదర్బార్ లో వినతులు అందించటానికి వచ్చిన నియోజకవర్గ ప్రజలు, స్థానికులు తెలిపారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు శుక్రవారం జనవాహినితో కిక్కరసిపోయింది. ప్రతీ సమస్యకు గొండు.శంకర్ తనదైన శైలిలో పరిస్కారమార్గం చూపిస్తుండటంతో, శ్రీకాకుళం అర్బన్, రూరల్, గార మండల ప్రజలు, వికలాంగుల బృందం, ప్రజాదర్బార్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సంప్రదించి, సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వము ప్రజా సమస్యల పరిస్కారానికే పెద్దపీట వేస్తుందని, సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ తిరుగులేని సుపరిపాలన అందిస్తుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

గడిచిన కాలంలో కూటమి అమలుపరిచిన పథకాలే ఇందుకు నిదర్శనమని, రానున్న కాలంలో రాష్ట్రభివృద్ధిని చూస్తారన్నారని, ప్రజాసమస్యల పరిస్కారమే నా ధ్యేయమని, అందరికీ అందుబాటులో ఉండి, న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, రూరల్, గార, పరిసర గ్రామ ప్రజలు, టీడీపీ నగర, మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్ఛార్జ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎరువుల కొరతే లేదు

### 9121863788 కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీపై పర్యవేక్షణ కోసం 9121863788 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని వివరించారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు జిల్లాలో వరి, ఇతర పంటలు కలిపి సుమారు 3,73,000 ఎకరాల్లో సాగు కొనసాగుతోందని చెప్పారు. దీనికి గాను 17 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేసినా, ఇప్పటివరకు రైతుసేవా కేంద్రాలు, వ్యవసాయ సహకార సంఘాలు ద్వారా 10,244 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల ద్వారా 11,400 మెట్రిక్ టన్నులు %-% మొత్తంగా 21 వేల మెట్రిక్ టన్నులు రైతులకు సరఫరా చేశామని తెలిపారు. అంటే అవసరానికి మించి సుమారు 4 వేల మెట్రిక్ టన్నులు అదనంగా అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో రైతుసేవా కేంద్రాలు, వ్యవసాయ సహకార సంఘాలు వద్ద 218.86 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల వద్ద 261 మెట్రిక్ టన్నులు, బఫర్‌లో 552 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 1,031.86 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. అదనంగా మరో 3,200 మెట్రిక్ టన్నులు వారం రోజుల్లో జిల్లాకు చేరుకుంటాయని కలెక్టర్ వెల్లడించారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎరువుల నిల్వపై రోజువారీగా పర్యవేక్షణ జరుగుతోందని, రెవెన్యూ, విజిలెన్స్ విభాగాల సహకారంతో తనిఖీలు కూడా చేపడుతున్నామని ఆయన తెలిపారు. రాబోయే రబీ సీజన్ కోసం రైతులు ముందస్తు సిద్ధం అవుతున్నప్పటికీ, ఏ సీజన్‌కు అవసరమైతే ఆ సీజన్‌కి సరిపడా ఎరువులు అందజేస్తామని భరోసా ఇచ్చారు. శాస్త్రవేత్తల సూచనలు పాటించి అవసరమైన మేరకే ఎరువులు, పురుగుమందులు వాడాలని సూచించారు. నానో ఎరువులు పూర్తిగా అందుబాటులో ఉన్నాయని, అర లీటర్ ధర రూ.220 మాత్రమేనని, ఇది ఒక బస్తా యూరియాకు సమానమని, డ్రోన్ల ద్వారా పిచికారి చేయడం ద్వారా రైతులు మెరుగైన లాభాలు పొందవచ్చని వివరించారు. ఎవరైనా ఎరువులు అక్రమంగా నిల్వ చేసినట్లు తెలిసినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ నంబర్ (9121863788)కు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.

## మెరుగైన వైద్య సేవలు అందించండి...

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్వైజరీ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాత శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని , ప్రభుత్వ ఆసుపత్రులలో మాత, శిశు మరణాలు కలగకుండా తగిన జాగ్రత్తలు వైద్య సిబ్బంది తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రత్యేకంగా ఆసుపత్రికి వస్తున్న రోగులకు సరైన వైద్యం అందించడంతోపాటు వారితో మమేకమై సేవలు అందించాలని సూచించారు.వైద్య సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, హాస్పిటల్ సిబ్బంది అభ్యర్థించిన మీటింగ్ హల్ నిర్మాణానికి పై అధికారులతో మాట్లాడి మీటింగ్ గా నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పోలాకి వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , పోలాకి పిఎసియస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు , పోలాకి సర్పంచ్ , తాసిల్దార్ , ఎంపీడీవో గారు డాక్టర్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ఆటవిక పాలనతో దివ్యాంగులకు బతుకు భారం..

### నరసన్నపేట నియోజకవర్గ దివ్యాంగజన అధ్యక్షులు: చల్ల తవిటయ్య..



**నరసన్నపేట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆటవిక పాలన సాగిస్తుందని నరసన్నపేట వైసిపి పార్టీ నియోజకవర్గ దివ్యాంగ జన అధ్యక్షుడు చల్ల తవిటయ్య అన్నారు. అలవి గాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజానీకంతో వ్యవహరిస్తున్న తీరు రోజు రోజుకీ శృతిమించి నాటి బ్రిటిష్ పరిపాలనని గుర్తుతెస్తుంది అని అన్నారు. దీనికి ఒక ఉదాహరనే దివ్యాంగ జనానికి ఇప్పుడున్న దానికి మరింత మేలు చేయకపోగా ఏళ్ల క్రితం నుంచి వస్తున్న పింఛనును ఇప్పుడు అనర్హత వేటువేసి వారి జీవితాలను రోడ్డున పడేయడం ఎంతవరకు సబబు!? ఇదెక్కడి ఆటవిక పాలన అని దివ్యాంగ జనం పెన్షన్లు కోల్పోవడంతో బోరున విలపిస్తున్నారు. ప్రశ్నించడానికే జనసేన పార్టీ పుట్టింది అని పూనకం వచ్చేలా ఊగిపోయిన ఆ పార్టీ నేత పవన్ కళ్యాణ్ ఇటువంటి సందర్భంలో పత్తాలేకుండా పోవడం శోచనీయం!! మేనిఫెస్టో అంటే ఒక పవిత్ర గ్రంథంలా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భావించి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తే.. నేడు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోని కుక్కలు చింపిన విస్తరిలా చేసి సగటు పేదవాడి జీవితాలతో ఆటలాడుకుంటుంది . ఇప్పటికైనా అర్హుడైన ఏ ఒక్క వికలాంగుని పెన్షన్ పోకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. లేదంటే, భవిష్యత్తులో వికలాంగులు వారి కుటుంబాల ఆగ్రహానికి గురికావలసి వస్తుందని ఆయన అన్నారు.

# క్రీడా హబ్ గా విశాఖ : ఎమ్మెల్యే గంటా



**పిఎం పాలెం, ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** విశాఖను క్రీడా హబ్ గా తీర్చి దిద్దుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ను ఇతర రంగాలతో పాటు క్రీడా రంగంలో కూడా నెంబర్ వన్ గా నిలబెడతామని ఆయన అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కొమ్మాది ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి మాదిరిగా విశాఖలో కూడా ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కొమ్మాది లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు శ్రీకారం చుట్టారన్నారు. దివ్యాంగుల కోసం దేశంలో రెండు స్టేడియంలు మంజూరు చేయగా, దక్షిణాదిలో ఒకటి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించారని పేర్కొన్నారు. కొమ్మాదిలో 22 ఎకరాల్లో రూ. 200 కోట్లతో ఈ దివ్యాంగుల స్టేడియం నిర్మించనున్నామని వెల్లడించారు. ప్రత్యేక క్రీడా పాలసీ తీసుకురావడం సహా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వ స్థలం, ఉన్నత ఉద్యోగం, నగదు ప్రోత్సాహకం ఇస్తున్నానని వివరించారు. అంతర్జాతీయ క్రీడా వేదికలపై ప్రతిభ కనబరచడం ద్వారా అనేక చిన్న దేశాలు ప్రపంచ ప్రఖ్యాతి చెందాయని తెలిపారు. క్రీడా ప్రాంగణాల అభివృద్ధి.. క్రీడాకారులను ఆర్థికంగా ఆదుకోవడానికి సి.ఎస్.ఆర్. నిధులు, దాతల సాయాన్ని తీసుకోవాలన్నారు. గెలుపు, ఓటములు కంటే ఆడడం ముఖ్యమని, క్రీడల్లో ప్రావీణ్యం సాధించడం వల్ల యువతను కుంగబాటుకు దూరం చేయవచ్చని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా శాప్ ఆధ్వర్యంలో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని అభినందించారు. శాప్ చైర్మన్ ఎ. రవి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల్లో.. పోటీ పరీక్షల్లో.. క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్ కోటా ఇస్తున్నామని, అందులో భాగంగా డీఎస్సీలో 427 పోస్టులు కేటాయించామని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో క్రీడా రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. ప్రతి స్కూల్ కి క్రీడా మైదానం ఉండాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిబంధన తీసుకు వచ్చారని పేర్కొన్నారు. యువ నాయకుడు గంటా రవితేజ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచే అమరావతి ఛాంపియన్ షిప్ వేదికను విద్యార్థులందరూ వినియోగించుకోవాలన్నారు. జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్. వెంకటేశ్వరరావు, శాప్ డైరక్టర్లు బుచ్చిరాజు, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలకు సత్కారం**

ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు, అర్జున అవార్డు గ్రహీతలు నీలంశెట్టి లక్ష్మి, ఎంవీ మాణిక్యాలరావు, ఎస్.జయరాం సహా విశాఖకే చెందిన జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు పూజారి శైలజ, కనకదుర్గ,పుణ్యవతి, హరి కమల్, కంచర్ల సూర్యనారాయణ, ప్రతాప్ కుమార్,సాయి సంహిత, వి. దేవుళ్లను గంటా శ్రీనివాసరావు, రవి నాయుడు సన్మానించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుల నైపుణ్యాలను తిలకించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కార్పొరేటర్లు నిరసన..



**అక్కయ్యపాలెం, ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** శుక్రవారం జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు" పేరుతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జీలు , నల్ల వస్త్రాలు ధరించి జీవీఎంసీ కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. అనంతరం మీటింగ్ హాలుకు వెళ్ళి మేయర్ పోడియం వద్ద బయటాయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటమురి సతీష్ , పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు , మాజీ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, కార్పొరేటర్లు అక్కరమణి పద్మ – రాము నాయుడు, దౌలపల్లి ఏడుకొండల రావు, కోరుకొండ వెంకట రత్న స్వాతి దాస్, అక్కరమని రోహిణి, కటారి అనిల్ కుమార్, మొల్లి లక్ష్మీ, నక్కిల లక్ష్మి , సాది పద్మారెడ్డి, పల్లా అప్పల కొండ, బిపిన్ కుమార్ జైన్, తోట పద్మావతి, చెన్న జానకి రామ్, గుండాపు నాగేశ్వరరావు, కోడిగుడ్ల పూర్ణిమ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ , బర్కత్ అలీ, కె.వి. శశికళ, గులిగిందల లావణ్య, పి.వి. సురేష్, బల్లా లక్ష్మణ్, మహమ్మద్ ఇమ్రాన్, గుడివాడ సాయి అనూష లతీష్, ఉరుకూటి రామచంద్రరావు (చందు) ,భూపతి రాజు సుజాత, మాడపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు ఎండి. షరీఫ్, ఫాతిమా రాణి, సేనాపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం వ్యవస్థ ఏర్పాటుకు
# వినతిపత్రం అందజేత



**భీమిలి,ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయితీలో సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కి పంచాయతీ కూటమి నాయకులు ఎంవిపి కాలనీలో ఆయన నివాసము నందు వినతి పత్రం అందజేశారు. ఈ పంచాయతీలో ఐదువేల మందికి పైగా జనాభా ఉండడంతో సచివాలయం సిబ్బంది సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో మరో సచివాలయాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని పంచాయితీ మాజీ సర్పంచ్ యరబాల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ యరబాల ఆనంద్, మాజీ వైస్ సర్పంచ్ అదపాక మురలీకృష్ణ టిడిపి నాయకులు శ్రీనివాస్,యం.అప్పలరాజు జనసేన సీనియర్ నాయకులు గుడివాడ కిరణ్ వార్డు మెంబర్ లు పాల్గొన్నారు

# గణపతి మండపాలకు అనుమతి తప్పనిసరి

- డీజేలకు అనుమతి లేదు
- పిఎం పాలెం సీఐ జి. బాలకృష్ణ



**పిఎం పాలెం, ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :**

వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి పొందాలని పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ శ్రీ జి. బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పీఎం పాలెం పీఎస్ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీలు, డీజే నిర్వాహకులు పోలీసులు ఇచ్చే సూచనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పందిర్లకు 11 రోజులకు మించి అనుమతులు ఇవ్వబడవని, పర్యావరణానికి హాని కలిగించే ఎటువంటి కార్యక్రమాలు సహించబోమని స్పష్టం చేశారు. చవితి మండపాలలో డీజేలు పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రాత బాగ్చి ఆదేశాల మేరకు వినాయక చవితి ఉత్సవాలలో "డాన్స్ బేబీ డాన్స్", అసాంఘిక నృత్యాలు, డీజే డాన్సులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు లేవని తెలిపారు. మండపాలలో కూడా సాధారణ శబ్దం వచ్చే చిన్నపాటి మైకులు మాత్రమే వాడుకోవచ్చని నిర్వాహకులకు సూచించారు. వినాయక మండపాలలో, ఊరేగింపులలో, నిమజ్జనం సమయాలలో డీజే సాంగ్స్ వాడటానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, మండపాల కోసం https://ganeshutsav.net వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తులో నిర్వాహకులు %-% చిరునామా, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లు, నిమజ్జనం తేదీ, నిమజ్జనం కోసం ఉపయోగించే వాహనం వంటి వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. అదనంగా, పోలీసులు మండప ప్రాంతాన్ని పరిశీలించి %ు=% కోడ్‌తో కూడిన ఎన్ఓసీ జారీ చేస్తారని, దాన్ని ఆన్లైన్ నుంచే డౌన్‌లోడ్ చేసుకుని మండప ఏర్పాట్లు చేసుకోవచ్చని తెలిపారు. రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయరాదని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సీఐ కౌన్సిలింగ్



**దువ్వాడ,/ గాజువాక ఆగస్టు 22 (మేజర్ న్యూస్ ):** దువ్వాడ రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ ద్వారా ప్రయాణికులను తీసుకుని వెళుతున్న ఆటో డ్రైవర్లు అధిక మొత్తం వసూలు చేయకూడదని దువ్వాడ ట్రాఫిక్ సిఐ కె వెంకటరావు స్పష్టం చేశారు. ట్రైన్స్ వచ్చే సమయానికి తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, కొత్త ధరల కోసం కృషి చేస్తన్నామని అప్పటివరకు సహకారం అందించాలని, కంప్లైంట్ వస్తే వాహనం సీజ్ చేస్తామని ట్రాఫిక్ సిఐ వెంకటరావు హెచ్చరించారు . ఆటో డ్రైవర్లు అందరు సీఐ మాటకు అంగీకరించినట్లు తెలిపారు.

# స్వచ్ఛాంధ్ర కార్య క్రమాలను విజయవంతంగా నిర్వహించాలి

**●అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**● ఉత్తమ మున్సిపాలిటీ, పంచాయతీ, పాఠశాల తదితర కేటగిరీల్లో అవార్డులు**



**విశాఖపట్నం, ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, సామాజిక కార్యకర్తలు సమష్టి భాగస్వామ్యంతో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఆగస్టు నెల థీమ్ "వర్షాకాలం పరిశుభ్రత" కు అనుగుణంగా కార్యలాపాలు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఆయా మండల స్పెషల్ ఆఫీసర్లు దగ్గరుండి కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా అత్యంత పరిశుభ్రత పాటిస్తూ.. ఉత్తమ రీతిలో కార్యకలాపాలు నిర్వహించే వారికి రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛ అవార్డులు కూడా ఇవ్వనుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఉత్తమ మున్సిపాలిటీ, ఉత్తమ గ్రామ పంచాయతీ, ఉత్తమ పాఠశాల, ఆసుపత్రి, రైతు బజార్, పరిశ్రమ, బస్టాండ్, పట్టణంలో అయితే స్వచ్ఛ వారియర్స్ పేరుతో, గ్రామీణంలో అయితే గ్రీన్ అంబాసిడర్స్ పేరుతో అవార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ నెల నాలుగో శనివారం నిర్వహించే కార్యక్రమాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆయా కార్యాలయాలు, గృహాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రెయిన్లను శుభ్ర పరచాలని చెప్పారు. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటి నీటి కాలువలు, నల్లాలు, నీటితో నిండిన ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు, మురుగునీటి కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు చేయాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ కార్యకలాపాలు చేపట్టాలన్నారు. కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లు శుభ్రపరచడం, చేతులు కడుక్కోవడానికి వీలుగా సౌకర్యాలు కల్పించాలన్నారు. నీటి ద్వారా సంక్రమించే వ్యాధులపై ఇంటింటికి వెళ్లి అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. నీటి నాణ్యత పరీక్ష సురక్షితమైన తాగునీటి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. చెత్త ఉండే పాయింట్లను గుర్తించి శుభ్రపరచాలన్నారు. పాఠశాలల్లో, ఇళ్లల్లో కమ్యూనిటీ చేతులు కడుక్కోవాడంపై ప్రచారాలు నిర్వహించాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, రీసైక్లింగ్ యూనిట్ల ఆవశ్యకతను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత హ్యాష్‌ట్యాగ్‌లను ఉపయోగించి సాసా ప్లాట్‌ఫామ్‌లో ఛాయాచిత్రాలు, రీల్స్, నివేదికలను షేర్ చేయాలని చెప్పారు. సీపీవో ద్వారా నివేదికలు సమర్పించాలని చెప్పారు.

# కమిషనర్ కు వినతి పత్రం అందజేత

**కార్పొరేటర్ కెల్లా సునీత**



**ఆరిలోవ, ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** జీవీఎంసీ, కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా 13 వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ జీవీఎంసీ కమిషనర్ కేతనగార్గ్ కి వార్డు సమస్యలు పరిష్కారం కొరకు వినతిపత్రాన్ని అందజేశారు. వినతి పత్రం లో ముడసర్లోవ పార్కు అభివృద్ధి, నీటి గ్యాలరీ ఆధునికరణ కొరకు, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ, శ్రీకాంత్ నగర్, పైనాపిల్ కాలనీ దగ్గర గల ఆర్వో ప్లాంట్లు ప్రారంభం, పైనాపిల్ కాలనీ, శ్రీ కృష్ణాపురం లో కాలువలు, రోడ్లు నిర్మాణం కొరకు రామకృష్ణాపురం మిగిలిన సిసి రోడ్ల నిర్మాణం, శ్రీకాంత్ నగర్ దగ్గర గల కమ్యూనిటీ హాల్ మిగిలిన పనుల కోసం వినతి పత్రం అందజేశారు. సమస్యలపై దృష్టి సారించి తొందరలోనే పరిశీలన చేసి త్వరలోనే పరిష్కరిస్తామని కమిషనర్ పేర్కొన్నట్లు తెలిపారు.

# స్కేటింగ్ లో సత్తా చాటిన కెఆర్ఎస్ఎ అకాడెమీ క్రీడాకారులు



**మధురవాడ ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** మధురవాడ సమీపంలో ఉన్న కె ఆర్ ఎస్ ఎ అకాడమీ అండర్ రవి కుమార్ స్కేటింగ్ క్రీడాకారులు మినీ డిస్ట్రిక్ట్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో తమదైన సత్తాని మెడల్స్ ప్రశంస పత్రాలను కైవసం చేసుకున్నారు. ఈనెల 9 10 తేదీలలో నగరంలో వుడ పార్కు స్కేటింగ్ రింక్ లో నిర్వహించిన మినీ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మధురవాడ వుడా కాలనీ సమీపంలో శిక్షణ పొందుతున్న కె ఆర్ ఎస్ ఎ అకాడమీ నుండి క్రీడాకారులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఇందులో భాగంగా 6 నుండి 8 సంవత్సరాల బాలికల విభాగంలో జెస్సికా రింక్ 1లో సిల్వర్ మెడల్, రింక్ 3లో బ్రాంజ్ మెడల్,రింక్ 2లో శాన్వి సిల్వర్ మెడల్ సాధించారు.8 నుండి 10 సంవత్సరాల బాలుర విభాగంలో చరణ్ జిత్ రింక్ 1లో సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే 10 నుండి 12 సంవత్సరాల బాలికల విభాగంలో కుసుమ రింక్ 1లో సిల్వర్, రింక్ 3లో బ్రాంజ్ మెడల్ సాధించింది. 12 నుండి 15 సంవత్సరాల బాలికల విభాగంలో వైష్ణవి రింక్ 2లో, మాస్ రెస్ లో సిల్వర్ మెడల్స్, సేవిత హర్షిణి మాస్ రెస్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు. అంతే కాకుండా ఇషాంత్, రేహిత,అర్జున్, చేతన్ యాషిక,హన్విక స్కేటింగ్ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలను కైవసం చేసుకున్నా క్రీడాకారులను అకాడమీ కోచ్ వి. రవి కుమార్, తల్లిదండ్రులు అభినందించారు.

# ముగిసిన భూలోకమాత ఉత్సవాలు

**ఆనందపురం ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** ఆనందపురం హైస్కూల్ సమీపంలో జరిగిన భూలోకమాత ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో సుమారు 3 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆనందపురం,లోడగల వాణి పాలెం, బీపీ కల్లాలు, వేములవలస, నేలతేరు తదితర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈసారి ఉత్సవాలను గ్రూపులు లేకుండా ఐక్యంగా నిర్వహించడం విశేషమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ప్రతి సంవత్సరం రెండు వర్గాలుగా నిర్వహించే ఉత్సవాలను ఈ ఏడాది అందరూ కలిసికట్టుగా నిర్వహించడం ప్రశంసనీయమని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్వి పాలెం సర్పంచ్ లోడగల రాజేశ్వరి, రమణ, చందక జనార్దన్ రావు, మీసాల సత్యనారాయణ, చందక సూరిబాబు,మాజీ సర్పంచ్ శ్రీనాథ్ నారాయణరావు, ఉపసర్పంచ్ ఈగల నాగరాజు, పార్టీ అధ్యక్షుడు ఎల్. సన్యాసిరావు, మాజీ ఎంపీటీసీ లోడగల వెంకట్రావు, మాజీ ఉపసర్పంచ్ కంచుబోయిన శ్రీను,ఉత్సవ కమిటీ సభ్యులు కంచుబోయిన పైడిరాజు, అప్పల రాము, శ్రీను గంగులు తదితరులు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించి, భక్తులకు అన్నదానం అందించారు.



## కానిస్టేబుల్ సెలక్షన్స్‌కు

# సర్టిఫికేట్స్ వెరిఫికేషన్



**ఆరిలోవ, ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** విశాలాక్షి నగర్ ఏఆర్ గ్రౌండ్స్ లో కానిస్టేబుల్ సెలక్షన్స్ కు సంబంధించి సర్టిఫికెట్ వెరిఫికేషన్ అవుతున్న నేపథ్యంలో అభ్యర్థులు శుక్రవారం పెద్ద ఎత్తున హాజరయ్యారు. వేకువజాము నుండే అభ్యర్థులు కైలాసగిరి మలుపు రోడ్డు నుండి ఏఆర్ గ్రౌండ్స్ గేట్ వరకు క్యూ కట్టారు. అడిషనల్ ఎస్పీ క్రైం ఎల్ మోహన్రావు పర్యవేక్షణలో ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్ జి ఎమ్ ను కలిసిన

# దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



**గాజువాక, ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సౌత్ కోస్ట్ రైల్వే జోన్ జనరల్ మేనే జర్ సందీప్ మాధుర్‌ను ఆయన కార్యాలయం లో శుక్రవారం కలిసి దువ్వాడ రైల్వే స్టేషన్ లోని అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ప్రధానంగా నరసాపురం ట్రైన్ ను తిరిగి ప్రారంభించాలని, దువ్వాడ లో వందే భారత్ ట్రైన్ కు హాల్ట్ ఇవ్వాలని,తిరుపతి డబల్ డెకర్ ట్రైన్ కు 2%ఖఎ, 3ఖఎ% సదుపాయం,దువ్వాడ స్టేషన్ లో భోగీలకు వాటర్ ఎక్కించే, కోచ్ మైంటెనెన్స్ సదుపాయం కల్పించాలని తదితర సమస్యల పై వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం 2 వీలర్, 4 వీలర్ పార్కింగ్ ధరలు తగ్గించాలని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు కార్యక్రమం లో అడ్వైసర్ ఎంఎస్ఎన్ మూర్తి, అధ్యక్షులు వి జాషువా, కార్యదర్శి కె ఈశ్వర్, ఉపాధ్యక్షులు బి కామేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



**ఆరిలోవ, ఆగస్టు22, మేజర్ న్యూస్ :** జీవీ ఎంసీ, 9 వ వార్డు, సంజయ్ గాంధీ కాలనీ శ్రీ పోలమాంబ ఆలయం వద్ద ఉన్న హైమాస్ట్ లైట్ స్తంభం అడుగు బాగాన్న తుప్పు పట్టి పోయి కట్ అయిపోయి పడిపోవడానికి సిద్ధం గా ఉండడంతో స్థానిక ప్రజలు భయ భ్రాంతులకు గురవు తున్నారు.

ఏ క్షణానైనా పడిపోతే పెద్ద ప్రమాదం జరగవచ్చు విద్యుత్ సంబంధించిన సంబంధిత అధికారులు స్పందించి స్తంభాన్ని అక్కడి నుంచి తొలగించ వలసిందిగా స్థానికులు కోరారు.




## " ప్రజా దర్బార్" నిర్వహించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలను సమర్పించారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే జగదీశ్వరి సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

# లక్ష్యాలను అధిగమిస్తూ... ఉత్తమ అవార్డులు సాధిస్తూ...

**– విధి నిర్వహణలో బాధ్యతగా ఉంటూ...అవార్డులు అందుకుంటూ – మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు**

**– ఒకే మండలంలో రెండుసార్లు ఉత్తమ వెలుగు ఏపీఎం అవార్డు**





**గరుగుబిల్లి, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** ఒకే మండలంలో రెండు పర్యాయాలు ఉత్తమ వెలుగు అసి స్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అవార్డు అందుకున్న ఘనత పెదిరెడ్ల అప్పల నాయుడుకు దక్కింది....ఉన్నతాధి కారులు నిర్దేశించిన లక్ష్యాలను దిగువ స్థాయి సిబ్బంది సహకారంతో అధిగమించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకుంటున్నారు మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు.మండల వెలుగు ఏపిఎంగా పెదిరెడ్ల అప్పలనాయుడు బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి క్లస్టర్ కోఆర్డినేటర్లు(సి సి)లు, వివోఏల సహకారంతో ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమిస్తూ పార్వతీపురం మన్యం జిల్లాలో గరు గుబిల్లి మండలంను ముందు వరసలో ఉండేలా తన వంతు కృషి చేస్తు న్నారు.ఈనేపథ్యంలో విధి నిర్వ హణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా పని చేస్తున్న పెదిరెడ్ల అప్పలనాయుడుకు ఉత్తమ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అవార్డు వరించింది. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర గిరిజన సంక్షేమము మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యా రాణి, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ చేతులు మీదుగా ఉత్తమ వెలుగు ఏపీఎం అవార్డును పెదిరెడ్ల అప్పల నాయుడు అందుకున్నారు.మండల వెలుగు ఏపిఎంగా బాధ్యతలు స్వీక రించిన దగ్గరనుంచి ఉన్నతాధికారులు అందజేసిన సూచనలు, సలహాలను పాటిస్తూ విధి నిర్వహణలో చక్కని ప్రతిభ కనబరచడంతో ఈఅవార్డు వరించింది. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ఎప్పటి కప్పు డు క్లస్టర్ కోఆర్డినేటర్ల (సిసి)లతో పాటు ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని ఇటు వెలుగు వివోఏలు, అటు గ్రామైక్య సంఘాల అధ్యక్షుల తో సమావేశాలు నిర్వహిస్తూ కార్య క్రమాలు అమలుపై దిశ నిర్దేశం చేస్తుండేవారు.మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఉన్నతాధికారులు అందజేసిన సూచనలు సలహాలను పాటిస్తూ విధి నిర్వహణలో చక్కని ప్రతిభ కనబరచడంతో ఈఅవార్డు వరిం చింది.మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలు మంజూ రు చేయించడంతో పాటు స్త్రీనిధి రుణాలు పంపిణీకి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేం దుకు సిబ్బంది సహ కారంతో తన వంతు కృషి చేశారు. వెలుగు ఆధ్వర్యంలో అమలు చేస్తు న్న పలు కార్యక్రమాలకు సంబంధించి ఇటు ప్రభుత్వం,అటు ఉన్నతాధి కారులు నిర్దేశించిన సమయంలోగా లక్ష్యాలను అధిగమించేందుకు తన వంతు కృషి చేశారు.వెలుగు ఆధ్వ ర్యంలో అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించిన అప్పలనాయుడుకు 2023 వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఉత్తమ ఏపిఎం అవార్డును అందు కున్నారు.ఈసందర్భంగా ఉత్తమ వెలుగు ఏ పి ఎం అవార్డు గ్రహీత పెదరెడ్ల అప్పలనాయుడు మాట్లా డుతూ వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు,బొంగు రామినాయుడు,వడిశాపు లక్ష్మణ రావు,తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు,కార్యాలయ సిబ్బంది కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారి (శాంతి),లు తమ వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు.అదే విధంగా వి వో ఏ లు ఇజ్జురోతు గౌరీ,



వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ ,కైంకర్యం కిరణ్మయి, బంటు రాజేశ్వరి ,మండ ల కళ్యాణి,యేగిరెడ్డి భవాని,చదురు వరలక్ష్మి, అల్లు ఉషారాణి, ఓలేటి పావని, గంట యశోధ, భేత సర స్వతి, గొట్టాపు సుజాత, గంట శ్రీదేవి, చింత ఉషారాణి, బలగ మంగమ్మ, గులిపల్లి అనూరాధ, గంట క్రాంతి కుమారి, పెనుగంటి తులసి, వెలగాడ శ్రీదేవి, గుంట కల్పన, నెల్లి లీలాకు మారి, ఎన్ తనూజ, అల్లు యశోద, బోను విజయలక్ష్మి, బడే సుధారాణి, మంత్రబుడ్డి సుజాత, బొబ్బిలి సుశీల, డోళ్ళు మానస, బలగ పద్మ, దాసరి సీతారాం, జామి సువర్ణ, ధనలక్ష్మి, గుల్ల రాజేశ్వరిల సహకా రంతో ఉన్నతాధికారుల నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడం జరుగు తోందని వెల్లడించారు.

## గుండె సంబంధిత సమస్యలకు ఉచిత వైద్య శిబిరం



పార్వతీపురం,ఆగస్టు22, మేజర్ న్యూస్ : పిల్లలో పుట్టుక,ఎదుగుదల లోపాలు సకాలంలో గుర్తించి,చికిత్స అందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ఎన్.హెచ్ఎమ్&ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం లో బాగంగా పార్వతీపురం జిల్లా ఆసుపత్రి దరిలో ఉన్న డిఇఐసి కేంద్రంలో పుట్టుక నుండి 18 ఏళ్ల వరకు ఉన్న బాలలకు సి.హెచ్.డి,గుండె సంబంధిత సమస్యలకు విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రి నుండి పిల్లల కార్డియాలజిస్ట్ డా. అశోక్ రాజు వైద్య బృందం వైద్యారోగ్యశాఖ సూచనల మేరకు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని గుండె సంబంధిత సమస్యలున్న పిల్లలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కోరారు. పరీక్షలో అవసరమైన వారికి 2డి- ఇఖో కూడా ఉచితంగా నిర్వహిస్తారన్నారు. అనువంశకంగా,జన్యుపరంగా,ఇతర కారణాలచే గాని పిల్లల్లో ఆరోగ్య సమస్యలు,పుట్టుక,ఎదుగుదల లోపాలు,వ్యాధులు సంభవించవచ్చని, వాటిని సకాలంలో గుర్తించి తగు చికిత్స అందించడంతో సమస్యను దాదాపుగా సరి చేయవచ్చని తెలిపారు.ఆర్.బి.ఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న అంగన్వాడీ,స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ లో ఆరోగ్య సమస్యలు,లోపాలు,వైకల్యాలు (4డి లు),వ్యాధులు పిల్లల్లో సత్వరమే గుర్తించి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆర్.బి.ఎస్.కె వాహనం ద్వారా డిఇఐసి కేంద్రానికి చేర్చాలన్నారు.సమావేశంలో పిఓ ఆర్.బిఎస్.కె డా టి. జగన్ మోహనరావు,డిఇఐసి పిల్లల వైద్య నిపుణులు డా. ఎల్. భరత్ చంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతిదేవి విగ్రహం ద్వితీయ వార్షికోత్సవం

**పూజలు నిర్వహించిన ద్వారపురెడ్డి సత్తిబాబు,గౌరమ్మలు**

**ఆధ్యాత్మికవేత్త రామ్మోహనరావు మాస్టారు ఆధ్వర్యంలో కార్యక్రమం**

**హెూమాలు నిర్వహించిన ద్వారపురెడ్డి సత్తిబాబు,గౌరమ్మ తదితరులు**



**గరుగుబిల్లి, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని చిలకాం గ్రామంలో శుక్రవారం సర స్వతిదేవి విగ్రహం ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు సరస్వతిదేవి విగ్రహం ద్వితీయ వార్షికో త్సవ కార్యక్రమంను ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు కంచుమోజు రామ్మోహనరావు మరియు అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్య నారాయణ (సత్తిబాబు) ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ద్వారపురెడ్డి సత్యనా రాయణ (సత్తిబాబు) గౌరమ్మ దంప తులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భగవద్గీత ఉపాసకులు భాగవతోత్తములు కంచుమోజు రామ్మోహనరావు దంపతులుతో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించారు. సరస్వతి దేవి విగ్రహం ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా పూజా కార్యక్రమాలతో పాటు హెూమాలు కార్యక్రమంను నిర్వహించారు. హెూమాలు కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.అదే విధంగా శ్రీసరస్వతి దేవి విగ్రహం ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. అన్న ప్రసాద వితరణ కార్య క్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదాలను పంపిణీ చేశారు.

## శ్రీ విజయ ఆసుపత్రి..ప్రజా ఆసుపత్రిగా మన్ననలు అందుకుంటుంది



**పాలకొండ, ఆగస్టు 22,మేజర్ న్యూస్ :** పాలకొండలో వున్న శ్రీ విజయ మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి ప్రజ ఆసుపత్రిగా మన్ననలు అందుకుంటూ, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్.భాస్కర రావు అన్నారు. శుక్రవారం విజయ మల్టీ సెష్పాలీ్టీ ఆసుపత్రి పాలకొండ వర్కింగ్ జర్నలిస్టులకు ఆరోగ్య హెల్త్ కార్డులను డిఎం అండ్ హెచ్‌వో చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కొర్పొరేట్ వైద్యంను శ్రీ విజయ ఆసుపత్రి సామాన్యుడికి అందిస్తుందని ఆయన అన్నారు.గ్రామీణ నేపద్యమున్న పాలకొండతోపాటు, చుట్టూ పక్కల గిరిజన గ్రామాలకు కార్పొరేట్ వైద్యమును విజయ ఆసుపత్రి అందిస్తోందన్నారు. అతి తక్కువ కాలంలోనే విజయ ఆసుపత్రి ప్రజా ఆసుపత్రిగా మన్ననలు అందుకుంటుందని కొనియాడారు. శ్రీ విజయ ఆసుపత్రి ఎండీ దూబ పద్మావతి మాట్లాడుతూ వైద్యం సేవా దృక్ఫదంతోనే అందిస్తున్నామన్నారు. ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలందించటంతో పాటు, చాలా మందికి ఉపాధి ఇవ్వడం జరుగుతుందన్నారు. వైద్య రంగంతోపాటు, నర్సింగ్ కళాశాలతో విద్యా రంగంలో కూడా అడుగు పెట్టనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ మేనేజర్ దూబ రాంబాబు, వైద్యులు డా. రత్నం, డా. అనుపమ,మేనేజర్ ధర్మ, విజయ ఆసుపత్రి సిబ్బంది తదితరులున్నారు.

# గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి



**బాడంగి, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** ఈనెల 27 నుంచి జరగనున్న వినాయక చవితి సందర్భంగా గణేష్ పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేయాలనుకునే వారు తప్పనిసరిగా అనుమతులు పొందాలని బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణ రావు, బాడంగి ఎస్ఐ జె.తారకేశ్వరరావులు తెలిపారు. శుక్రవారం ఓ సందర్భంలో ఇరువురు అధికారులు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో సిస్టం ద్వారా https:// ganeshutsav.net వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని వారు స్పష్టం చేశారు. వెబ్‌సైట్‌లో New Application పై క్లిక్ చేసి మొబైల్ నంబరు ఎంటర్ చేస్తే OTP ద్వారా వెరిఫికేషన్ జరుగుతుంది.దరఖాస్తులో పేరు, చిరునామా, కమిటీ వివరాలు, మండప స్థలం, విగ్రహం, మండపం ఎత్తు, నిమర్జనం తేదీ, వాహన వివరాలు నమోదు చేయాలని వారు తెలిపారు వాటిని స్థానిక పోలీసు అధికారులు పరిశీలించిన తరువాత అనుమతి మంజూరు చేస్తారు. తరువాత https://ganeshutsav.net/applicationStatus లో ఫోన్ నంబరు ఎంటర్ చేసి నో అబ్జక్షన్ సర్టిఫికేట్ (NOC), నిబంధనలతో కూడిన QR కోడ్ డౌన్లోడ్ చేసుకోవచ్చునని అన్నారు ఆ పత్రాలను ప్రింట్ తీసి మండపంలో ఉంచాలని సూచించారు. అశ్లీల నృత్యాలు, ఘర్షణలు జరిగితే కమిటీదే బాధ్యతని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు ఉత్సవాలు శాంతియుతంగా, ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా జరగడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని సిఐ, ఎస్ఐలు విజ్ఞప్తి చేశారు.

# వినాయక విగ్రహాల ఉచిత పంపిణి: స్పార్క్ సొసైటీ



**బొబ్బిలి ఆగస్టు 22: మేజర్ న్యూస్ :** విజయనగరం వారి స్పార్క్ సొసైటీ సౌజన్యంతో మట్టి వినాయకుల పంపిణీ శుక్రవారం జరిగింది. స్థానిక టి.ఆర్.కాలనీ, ఎంపీపీ స్కూల్ నందు ముఖ్య అతిథి పి.వి.పద్మనాభం, ఉప ఖజానా అధికారి, బొబ్బిలి పాల్గొన్నారు. మట్టితో తయారు చేసిన వినాయకుని ప్రతిమలను ఉచితంగా పంపిణి చేస్తూ అందరిలో పర్యావరణ పరిరక్షణ కొరకు జాగృతి కలిగిస్తున్నామని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రంగులు వేసిన బొమ్మల వల్ల జలజీవరాశులకు తీవ్రమైన హాని చేకూరుతుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వలన ఊపిరితిత్తుల సమస్యలు, క్యాన్సర్ కారకమైనటువంటి జిప్సం రసాయనాలు ఉండుటవలన, తీవ్రమైన హాని జరుగుతుంది. కాబట్టి సాంప్రదాయబద్ధమైన వినాయక చవితి నిర్వహించుకోవాలని ముఖ్యఅతిథి తెలియపరిచారు. బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో అందరిలో ఐక్యతను పెంపొందించే విధంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉషారాణి, ఉపాధ్యాయులు చంద్ర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరుల తల్లి కాళికాదేవి అమ్మవారికి కుంకుమార్చన పూజలు





**పూసపాటిరేగ, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి ద్వాదశ దేవాలయంలో వేంచేసి ఉన్న కాళికాదేవి అమ్మవారికి చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా సహస్ర కుంకుమార్చన పూజలను నిర్వహించారు. కాళికాదేవి అమ్మవారిని సిద్ధోదక స్నానాన్ని నిర్వహించి వివిధ పుష్పాలతో అలంకరించారు. మహిళల సౌభాగ్యం గా భావించే కుంకుమార్చన పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవి ఖడ్గమాల తో పాటు లలితా సహస్రనామాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను కూడా అందజేశారు. చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా అధిక మంది భక్తులు వస్తారన్న ఉద్దేశంతో దేవస్థాన అధికార సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను చేయడంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# వాల్ పోస్టర్లును ఆవిష్కరించిన 2003 ఏడాది టీచర్స్ ఫెడరేషన్




**బొబ్బిలి, ఆగస్టు 22: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మున్సిపాలిటీ ప్రాంగణంలో శుక్రవారం 2025న నందు డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం, ఆంధ్ర ప్రదేశ్, వాల్ పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం చేయడం జరిగినది. మెమో 57 ప్రకారం డిఎస్సీ 2003 ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి, ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, దేశంలోని 16 రాష్ట్రాలు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయగా మన రాష్ట్రం మెమో 57 ను అమలు చేస్తాము అంటూనే అమలు చేయక, గత ఐదు సంవత్సరాలుగా కాలయాపన చేయడం జరిగిందని తీవ్ర నిరాశ నిస్పృహలకు గురయ్యారు. ఇందుకు నిరసనగా ఈనెల 25వ తేదీన విజయవాడలోని అలంకార్ సెంటర్ నందుగల ధర్నాచౌక్ వద్ద, మహా ధర్నా నిర్వహించుటకు సన్నాహక సూచికగా ఈ పోస్టర్ ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం, ఆంధ్రప్రదేశ్ పోస్టర్ ఆవిష్కరణలో విజయనగరం జిల్లా డిఎస్సీ 2003 కార్యకర్తలు పాల్గొన్నారు కన్వీనర్ ఎస్. రవి కుమార్, జి.కాశి విశ్వనాథ్ కె.సింహాచలం ఎ.నటశేఖర ఎల్. మోహన్, తాతా రావు, పోలినాయుడు, శ్రీనివాస్ నాయకులు మరియు వివిధ సంఘాల బాధ్యులు హాజరై తమ మద్దతు తెలియజేశారు.

# లోక్ సభ అధ్యక్షులు ఎంపిక కమిటీలో నాగార్జున



**చీపురుపల్లి ఆగస్టు 22 మేజర్ న్యూస్ :** పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులను ఎంపిక చేసే కమిటీలో జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జునకు చోటు లభించింది. తెలుగు దేశం పార్టీ ని బలోపేతం చేసేందుకు లోక్ సభ నియోజకవర్గం అధ్యక్షుల నియామికం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్‌లు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా సమన్వయకర్తలుగా విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జునను నియామకం చేస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీచేసింది. ఒక్కో నియోజకవర్గం నకు ముగ్గురు సమన్వయకర్తలను నియమించేందుకు టిడిపి కసరత్తు ప్రారంభించింది. గుంటూరు లోక్ సభ నియోజకవర్గం సమన్వయకర్తలుగా రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరుక్, శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున ను నియమించారు. వీరు గుంటూరు లోక్ సభ నియోజకవర్గం లో శాసనసభ్యులు, ముఖ్య నాయకులు, స్థానిక పార్టీ శ్రేణులుతో పరిస్థితిలు చర్చించి సమర్ధత కలిగిన ముగ్గురు సమన్వయకర్తలను ఎంపిక చేసి అధిష్టానానికి సిఫార్సు చేస్తారు. పార్టీ అధిష్టానం తన పై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను శతశాతం పూర్తి చేస్తానని ఈ సందర్భంగా నాగార్జున విలేకరులకు తెలిపారు.

# లోవోల్టేజీ సమస్య లేకుండా చూస్తాం.!

## – విద్యుత్ శాఖ ఉద్యోగులకు డిఈపి త్రినాధరావు ఆదేశాలు



**మెరకముడిదాం ఆగస్టు 22 మేజర్ న్యూస్ :** గ్రామాల్లో లో వోల్టేజి సమస్య లేకుండా చూస్తామని ఏపీఈపీడీసీఎల్ డిఈ పి.త్రినాధ విద్యుత్ వినియోగదారులకు హామీ ఇచ్చారు. గర్భాం విద్యుత్ శాఖ సెక్షన్ ఆఫీసులో శుక్రవారం విద్యుత్ వినియోగదారులు మరియు మండల ప్రజాప్రతినిధులతో అవగాహన సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ పి.త్రినాధ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు, వినియోగదారులు, కన్స్యూమర్ల తో సత్ ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాల్లో రైతులకు గృహ వినియోగదారులకు లోవోల్టేజ్ సమస్య రాకుండా చూడాలని విద్యుత్ ఉద్యోగులకు డిఈ ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. అవసరమైన రైతులు దరఖాస్తు చేసుకున్న వెంటనే కనక్షన్ ఇస్తామని తెలిపారు. ఇదిలా ఇదిలా ఉండగా వినియోగదారులు కు "పీఎం సూర్య ఘర్ పై "అవగాహన కల్పించారు. విద్యుత్ వినియోగం ను సులభతరం చేసి దాని ద్వారా వినియోగదారులు కు మేలు చేసేందుకు " ప్రధాన మంత్రి సూర్యా ఘర్" పేరుతో ఇస్తున్న సోలార్ ను అందరూ వాడుకోవాలని అన్నారు. పూర్తిగా బ్యాంకు లోన్ తో సోలార్ కనక్షన్‌లు ఇస్తున్నట్లు డి ఈ తెలియజేశారు. వినియోగదారుడు వాడుకున్న ఈ సోలార్ కనక్షన్ ద్వారా 300 యూనిట్లు ఏపీఈపీడీసీఎల్ కౌంట్లోకి వెళు పోతుందని అన్నారు. అందులో వినియోగదారుడు వాడుకున్న ఉదాహరణకు100 యూనిట్లను మినహాయించి 200 యూనిట్లకు,యూనిట్ కు రూ 2.60 పైసలు చొప్పున వినియోగదారుడు తీసుకున్న బ్యాంకు లోన్ కు డైరెక్ట్ గా ఏపీఈపీడీసీఎల్ వారే జమచేయడం జరుగుతుందని డి ఈ త్రినాధ్ విద్యుత్ వినియోగదారులకు తెలియజేశారు. ఇలా జమ చేయడం వల్ల వినియోగదారుడు తీసుకున్న లోను తగ్గుదల అవుతోందని అన్నారు. ఈ అవగాహన సమావేశంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎడిఈ బి.వి. రమణ, ఏ ఈ దివాకర్ తో పాటు మండల పరిషత్ అధ్యక్షురాలు తాడ్డి. కృష్ణ వేణి ప్రతినిధి, తాడ్డి. వేణుగోపాల రావు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి. సన్యాసినాయుడు, విద్యుత్ శాఖ లైన్మెన్ వెంకట నాయుడు, సి.ఓ దాలినాయుడుతో పాటు అందరు ఎనర్జీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి వేడుకల్లో క్రమశిక్షణ పాటించాలి

**– ఆంధ్ర ఎస్సై కె.సీతారాం**



**మెంటాడ, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో వినాయక ఉత్సవాల సందర్భంగా విగ్రహాల ఏర్పాటు డీజే తదితర ఆర్భాటాలకు తప్పని సరిగా సచివాలయం ద్వారా అనుమతి తీసుకోవాలని ఆంధ్ర ఎస్సై సీతారాం అన్నారు. ప్రజలు ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడంలో ఎలాంటి అభ్యంతరం లేదని ప్రజా స్వామ్య పరిమితులు చట్టబద్ధ నియమాలు తప్పకుండా పాటించాలన్నారు. విగ్రహా స్థాపన శోభాయాత్రలు డీజే వాడకం వంటి అంశాలపై సచివాలయానికి దరఖాస్తు చేసి అక్కడి నుంచి పోలీస్ శాఖ అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని ఎస్సై స్పష్టం చేశారు. ఆహ్లాదకర వాతావరణం శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వినాయక నవరాత్రి వేడుకల్లో క్రమశిక్షణ పాటించడం వలన ఎటువంటి ఆందోళనకర సంఘటనలు చోటు చేసుకోవని ప్రతి ఒక్కరూ చట్టపరమైన అనుమతులు తీసుకుని ఉత్సాహాలు జరుపుకోవాలని కోరారు. ఎవరైనా చట్టాన్ని అధిగమిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.

## థియేటర్లో ఆర్.నారాయణ మూర్తి నటించిన సినిమా చూసిన మాజీ ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, ఆగష్టు 22: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణంలో టిబిఆర్ థియేటర్లో శుక్రవారం ఒక సాధారణ వ్యక్తిలా బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సినిమా చూసారు. ఈ మేరకు శుక్ర వారం దర్శకుడు ఆర్.నారాయణ మూర్తి దర్శకత్వం వహించిన యూని వర్సిటీ సినిమా రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన సందర్భంగా ఆయన థియేటర్ కి వెళ్లి నాయకులతో కలిసి సినిమా చూశామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నటుడు ఆర్ నారాయణ మూర్తి యూని వర్సిటీ సినిమా ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించారని కొనియాడారు. ప్రస్తుతం సమాజంలో ప్రభుత్వ రాజకీయ వ్యవస్థలు ఎలా భ్రష్టు పట్టుకు పోతున్నాయో కళ్లకుట్టినట్లుగా చూపించారని తెలిపారు. మరి ముఖ్యంగా చెప్పాలంటే విద్యా వ్యవస్థలో విద్యార్థులకు వాళ్ల తల్లిదండ్రులకు ఎదురవుతున్న సమస్యలను క్లుప్తంగా సినిమా ద్వారా వాళ్లకు అర్థమయ్యే రీతిలో నారాయణ మూర్తి దర్శకత్వం వహించి సినిమాను చాలా బాగా చూపించారని ఆయనకు అభినందనలు తెలిపారు. ఈయనతో పాటు మున్సి పల్ మాజీ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలకు అనుమతులు తప్పనిసరి

## బొబ్బిలి రూరల్ సిఐ నారాయణరావు ప్రకటన



**తెర్లాం, ఆగస్టు 22 మేజర్ న్యూస్ :** ఈనెల 27వ తేదీ నుంచి జరుపుకునే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు పోలీసు వారి అను మతులు విధిగా అనుమతులు పొందాలని బొబ్బిలి రూరల్ సీఐ నారాయణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని కమిటీ వారు పోలీసుల అనుమతులు విధిగా పొందాలి అలాగే విగ్రహాలు నిలపడానికి వివాదస్పద స్థలాలు ట్రాఫిక్ అంతరాయం కలిగే విధంగా ఉండే స్థలాలను మాత్రం ఎంచుకోవాలన్నారు. వినాయక విగ్రహాలకు నిర్వాహకులే తగిన భద్రత కల్పించుకోవాలన్నారు. తప్పనిసరిగా నలుగురికి తక్కువ కాకుండా విగ్రహా రక్షణ కొరకు ఉండాలన్నారు. బలవంతపు వసూళ్ల కు పాల్పడకూడదని అలా చేపడితే వారి పైన కఠిన చర్యలు తప్పక తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక విగ్రహాల వద్ద గాని లేదా నిమజ్జనం రోజున గాని ఇలాంటి డీజేలు డాన్స్ ప్రోగ్రాములు నిర్వహించరాద న్నారు నిమజ్జనం వీలైనంతవరకు చీకటి పడక ముందే అణువు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు .నిమజ్జనానికి వెళ్లే ముందు ఊరేగింపు కార్యక్రమంలో ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మైకు ఉపయోగించేవారు మైకు పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలన్నారు పర్మిషన్ లో ఉన్న నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. విగ్రహాల వద్ద బాక్స్ టైపు సౌండ్ బాక్సును మాత్రమే వాడాలి అన్నారు ఉపయోగించరాదు మసీదు చర్చల సమీపంలో విగ్రహ ప్రతిష్ట చేయరాదని ప్రార్థన జరుగు సందర్భంలో సౌండ్ లేకుండా ఉండేలా చూసుకోవాలని ఆయన తెలిపారు. విగ్రహాల వద్ద నిమజ్జనం ఊరేగింపు సమయంలో కొత్తవారుగాని అనుమానిత వస్తువులు గాని ఉన్నచో వెంటనే సమీపంలో ఉన్న పోలీసు అధికారులకు తెలియజేయాలన్నారు .వినాయక విగ్రహాల వద్ద మరియు నిమజ్జనం వెళ్లేటప్పుడు భక్తులు మత్తు పానీయాలు సేవించరాదని ఒకవేళ అలా సేవించితే నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు వదంతులను తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అవసరమైన పోలీసు వారిని సంప్రదించాలన్నారు విగ్రహాల వద్ద పూజ మరియు ఇతర కార్యక్రమాలను రాత్రి పది గంటలకు అల్లా పూర్తి చేసి ముగించాలన్నారు విగ్రహ ప్రతిష్టకు విద్యుత్ శాఖ ఇంజనీర్ల అనుమతి పత్రం తీసుకొని తాత్కాలిక విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసుకునేటప్పుడు ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు బంగారు మరియు విలువైన ఆభరణాలను తీసుకొని ఇంటికి తాళం వేసి అందరూ ఒకేసారి విగ్రహాల వద్దకు రాకుండా ఇంటిలో ఎవరైనా ఉంచి వెళ్లాలని మైకు ద్వారా పదే పదే భక్తులకు విజ్ఞప్తి చేసి వ్యతిరేక కమిటీ వాళ్లని పేర్లను బంగార ఆభరణాలను ధరించవచ్చు అన్నారు మహిళలపై ఎలాంటి దొంగతనాలు జరగకుండా చూడాలని ఆడ దొంగలు తిరుగుతున్నారు కాబట్టి ఈ విషయమై భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు విగ్రహాల వద్ద నోట్ బుక్ తప్పక ఉంచుకోవాలని పోలీసు వర తనిఖీకి వచ్చినప్పుడు నోట్బుక్ చూపించి వీటి పోలీసులు వచ్చేటప్పుడు నోట్ బుక్ చూపించి అందులో సంతకాలు చేయించుకోవాలన్నారు నిమజ్జనం రోజు ఊరేగింపునకు వాడే వాహనాలకు ముంతిస్తూ అనుమతి తీసుకుని వాహనాలు అయిపోయిన తర్వాత ఊరేగింపు మొదలు పెట్టాలన్నారు నిమజ్జనం రోజు చిన్నపిల్లలను నిమజ్జనం జరిగే ప్రదేశమునకు రాకుండా చూసుకోవలసిన బాధ్యత నిర్వాహకులైతే అన్నారు వినాయక విగ్రహాలు పెట్టిన వాహనము నడుపు డ్రైవరు ఎటువంటి పరిస్థితుల్లో మద్యం సేవించరాదని అదే విధంగా విధిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు ఎప్పటికప్పుడు పోలీసు వారు ఇచ్చే ఆదేశాలు పాటించాలని వినాయక మండపాలకు ఆన్లైన్ పర్మిషన్ తీసుకోవాలని అందుకోసం వెబ్సైట్లో నిర్దేశించిన అనుమతులు పొందాలన్నారు విద్యుత్ అగ్ని ప్రమాదాలు వాటిలకొండ మునిసిపాలిటీ లేదా పంచాయతీ గ్రామాల్లో ఉన్న వారు పోలీస్ పర్మిషన్ తీసుకోవాలన్నారు మైక పర్మిషన్ కి ఎలాంటి చలానా కట్టిన అవసరం లేదన్నారు వినాయక చవితి పండుగ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆనవరం క్షేత్ర సహాయకుడు మోహన్‌రావు కన్నుమూత



**బాడంగి, ఆగస్టు 22, (మేజర్ న్యూస్) :** మండలంలోని ఆనవరం గ్రామానికి చెందిన క్షేత్ర సహాయకుడు అలమండ మోహన్‌రావు అనారోగ్యం తో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. ఆయన అకాల మరణం గ్రామంలో విషాదఛాయలు మిగిల్చింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఎస్. రామకృష్ణ, ఉపాధి హామీ పథకంలోని ఏపిఓ సాయి రామ్, పలువురు ఉపాధి సిబ్బంది మోహన్‌రావు కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మన ఊరు మన బడి కార్యక్రమంలో

## పూర్వ విద్యార్థుల దాతల సహాయంతో సైకిల్ షెడ్ నిర్మాణం





**లక్కవరపు కోట ఆగష్టు23, మేజర్ న్యూస్ :** మండలంలోని కొట్యాడ గ్రామం లో గల జడ్పీ హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల గ్రామస్తులు విరాళంగా ఇచ్చిన 50000 తో విద్యార్థులు విద్యార్థి నీలు తమ సైకిల్లను భద్ర పరిచేందుకు అవసరం అయినా సైకిల్ షెడ్ పాఠశాల ఆవరణలో నిర్మాణం పూర్తి చేసి పిల్లలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ విషయం పై పాఠశాల ఎచ్ ఎం అప్పలనాయుడు అలాగే ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గుమ్మడి శ్రీనివాసరావు మాట్లాడుతు ప్రతి రోజు పాఠశాల కీ చుట్టు ప్రక్కల గల గ్రామాల నుంచి ఎక్కువ మంది విద్యారలు సైకిల్ పై వస్తున్నారని ఈ సైకిల్ పెట్టు కునే షెడ్ లేక ఎండలో ఉంచడం వలన గాలి పోవడం వంటివి జరిగి పిల్లలు ఇబ్బంది పడుతున్నారు అని పాటశాల వాట్సాప్ గ్రూప్ లో ఈ విషయం వివరించి విరాళాలు అభ్యర్థించగా పూర్వ విద్యార్థులు స్పందించి 50 వేలు అందించగా స్కూల్ ఆవరణలో రెండు షెడ్‌లు నిర్మిచడం జరిగింది అని ఈ సందర్బంగా విరాళం అందించిన వారికీ కృతజ్ఞతలు తెలిపారు. కొట్యాడ గ్రామంకీ చెందిన చప్పా రమణ 10 వేలు ఎస్ కోట నాయుడు డాక్టర్ 5 వేలు ఏళ్ల ఈశ్వరరావు కొట్యాడ గ్రామం 5 వేలు మిగిలిన దాతలు వెయ్యి 5 వందలు చప్పున మొత్తంగా 50వేలు అందించారాని ఎచ్ఎం జామి అప్పలనాయుడు తెలిపారు.

# భోగాపురంలో బిక్కుబిక్కు చదువులు




**భోగాపురం, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** భోగాపురం మండలంలో విద్యారంగ సమస్యలను పరిష్కారం కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసనలు తెలిపారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో విద్యార్థులంతా కలిసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా

## విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరసన

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జె.రవికుమార్ మాట్లాడుతూ భోగాపురం మండలం కేంద్రంలో ఉన్న బీసీ బాలుర వసతి కేంద్రం శిధిలావస్థకు చేరుకొని రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు సొంత భవనం నిర్మాణం చేయకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. సొంత భవనం లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టారన్నారు. విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, తల్లికి వందనం నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నెల్లిమర్ల నియోజవర్గ వ్యాప్తంగా మూడు మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నా అభివృద్ధి చెందిన భోగాపురం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం ఇక్కడ పాలకుల చేతగానితనమని దుయ్యబట్టారు. ఇవే కాకుండా జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలను వివరిస్తూ ఈనెల 25న ఛలో కలెక్టరేట్ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పి.రమేష్, జిల్లా కమిటీ సభ్యులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రావమ్మా మా ఇంటికి మహాలక్ష్మి



**విజయనగరం టౌన్ ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** శ్రావణమాసం 5వ శుక్రవారం సందర్భంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. దుప్పాడ అష్టలక్ష్మి దేవాలయం అర్చకులు రమేష్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి ఉత్సవ విగ్రహాన్ని వేద మంత్రాలతో ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవ్వా శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలనతో కుంకుమ పూజలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది మహిళలు పాల్గొన్నారు. కుంకుమ పూజకు అవసరం అయిన పూజాద్రవ్యములు కమిటీ సభ్యులు ఉచితంగా అందజేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. పెంటపాటి ముత్యాలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మడిపల్లి వెంకట చలం, గ్రంధి గుప్త, పెంటపాటి కామరాజు, బొద్దు పండు, నారాయణం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి



**రామభద్రపురం, ఆగస్టు 22 (మేజర్. న్యూస్) :** సీజనల్ వ్యాధులపై ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్సి అధికారిని లక్ష్మీ సూచించారు. స్థానిక పీహెచ్సీలో శుక్రవారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ప్రజలు కాచి వడపోసిన నీటిని తాగాలని తెలిపారు. ముఖ్యంగా కాలువలు, నీటి కుంటల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా దోమల నివారణకు అన్ని చర్యలు చేపట్టాలని, వీటివలన మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు ఆదిలక్ష్మీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## మైక్రోఫ్లూయిడిక్ డివైసెస్‌పై అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం



**నెల్లిమర్ల, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో "మైక్రోఫ్లూయిడిక్ డివైసెస్: టూల్స్, ఫాబ్రికేషన్ టెక్నిక్స్ అండ్ ఎమర్జింగ్ అప్లికేషన్స్" అనే అంశంపై ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి అమెరికాలోని లారెన్స్ బెర్క్లే నేషనల్ ల్యాబొరేటరీలో పోస్ట్‌డాక్టోరల్ రీసెర్చర్‌గా పనిచేస్తున్న డాక్టర్ హరికా దేచిరాజు రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు.ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఇసిఇ) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎఫ్‌డిపి ద్వారా మైక్రోఫ్లూయిడిక్ టెక్నాలజీ రంగంలో వస్తున్న అభివృద్ధి, మార్పులు, వాటి వినియోగాలు, భవిష్యత్ అవకాశాలు తదితర అంశాలపై అధ్యాపకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# బొబ్బిలవలస టిడిపిలో "కొత్తింటి" జోరు..!

**– కొత్తింటి ఎంట్రీతో మాజీ సర్పంచ్ బేజారు! – మండల నాయకుల వర్గాల సమీకరణాలతో కొత్త సమస్యలు!**



**మెరకముడిదాం ఆగస్టు 22 మేజరు న్యూస్ :** మెరకముడిదాం మండలం బిళ్ళలవలస పంచాయతీ టిడిపి పార్టీలోకి " కొత్తింటి" ఎంట్రీ తో బిళ్ళలవలస తెలుగుదేశం పార్టీ పాత నాయకునిలో కొత్త అలజడి మొదలయ్యింది. ఇంత వరకూ ఆ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ తరపున ఒకే ఒక నాయకత్వం ఉండేది. పార్టీకి సంబంధించి ఏ పనులైనా, ఆ నాయకుడు చేసుకుపోయేవాడు. ఆ పంచాయతీలో వివాదాలు లేకుండా పార్టీ హ్యాపీగా సాగిపోయింది. ఈ పాత నాయకుడును, మండల టిడిపి నాయకుల్లో ఒకరు ప్రోత్సహిస్తారని వినికిడి. గురువుగా కూడా భావిస్తారని చెప్పుకుంటారు. ఇది తెలిసి మండల టిడిపిలో రెండో వర్గం నాయకుడు కి ఎక్కడో కాలింది. అనుకోకుండా ఈ పంచాయతీలో కొత్త తరం నాయకుడు "కొత్తింటి"ని మండల రెండో వర్గం నాయకుడు "రీ ఎంట్రీ " చేసి ఆయన తరపున ఒక వర్గం తయారు చేసుకున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బిళ్ళలవలస లో ఈ "కొత్తింటి" పలువురుకి పెద్ద ఎత్తున దాన ధర్మాలు చేస్తున్నట్లు తెలిసింది. ఏ చిన్న విషయాన్ని కూడా ఉపయోగించుకొని ఆ గ్రామంలో" కొత్తింటి" కార్యక్రమాలు చేసుకు పోతున్నాడు. టిడిపి అధిష్ఠానం, మండల టిడిపిలో ఒక వర్గ నాయకుడు "కొత్తింటి" కి సపోర్టు గా ఉన్నారని సమాచారం. దీంతో 40 ఏళ్ళుగా రాజకీయ ఒడిదుడుకులుకులోనై, ప్రత్యర్ధులతో అనేక ఇబ్బందులు పడిన ఆ పాత నాయకుడు, నిరాశ , నిస్పృహలకులోనై ఇవేమీ కుళ్ళు రాజకీయాలు అంటూ ఎవరినో, ఒకరిని రాజకీయాలు చేసుకొనిద్దా అంటూ నైరాశ్యంలోకి వెళ్లిపోయినట్లు సమాచారం.

తెలుగుదేశం పార్టీ తరపున మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వైయస్సార్ ప్రభంజనంలో కూడా టిడిపి, వైయస్సార్ పార్టీ మధ్య నువ్వా, నేనా అనే రీతిలో పోటీ జరిగి ఇంచు మించుగా సరి సమానంగా ఓట్లు శాతం రావడం ఆ పాత నాయకుడు కృషే అని చెప్పుకుంటారు. అలా టిడిపి కి ఓట్లు రాడానికి ఆపాత నాయకుడు కృషి ఎంతైనా ఉందనే చెప్పాలి. ఇదిలా ఉండగా శాసనసభ ఎన్నికల తరువాత మండల టిడిపి నాయకుల్లో" కొత్త ట్రెండ్" మొదలైంది. నీకు వర్గం ఉంటే నాకు వర్గం అక్కర్లేదా ! నాకు ఒక వర్గం ఉండాలి కదా! అంటూ ఒకే గ్రామంలో ఎవరి వర్గాలను వారు తయారు చేసుకుని వివాదాస్పదం అవుతున్నారు. ఈ కోవలోనే ఇటీవల చెల్లాపురం పంచాయతీలో పంచాయతీలో వర్గాన్ని తయారు చేయుటకు ప్రయత్నించి అబాసు పాలయ్యారు.

ఇప్పుడు రెండో వంతు బిళ్ళలవలసకు వచ్చింది. మండల నాయకులు ఇలా తయారు చేసుకొని రాబోయే ఎంపీపీ, జడ్పిటిసి ఎన్నికల్లో తమ మనిషిని పోటీకి నిలబెట్టుకొని తమకు తాము లబ్ది పొందాలని చూస్తున్నారు. దీంతో మండల టిడిపి పార్టీలో కొత్త అలజడి మొదలై, వీరి వర్గ రాజకీయాలుతో " ఉన్నదీ పోయే – ఉంచుకున్నదీ పోయే" అన్నట్లు తయారయిందని విమర్శలు వస్తున్నాయి. ఈ ట్రెండ్ కనుక వీరు ఇలానే పాలో అయి అన్ని పంచాయితీలకు విస్త రింప చేసుకుంటూ పోతే, "రెంటికీ చెడ్డ రేవడిలా!" టిడిపి తయారయ్యే సమయం దగ్గరలో ఉంటుంది. ఇంకా ఇలాంటి సంఘటనలు ఇంకెన్ని పంచాయతీలో చోటు చేసుకుంటాయో వేచి చూడాలి. ఈ వార్త లో ఉన్న అంశాలు అన్నీ అక్షర సత్యాలు. పూర్తి వివరాలు సేకరించి ఆధారాలతో పాఠకులకు ఈ వార్తను అందించడమైనది.

## ప్రమాదవశాత్తుకాలుజారి కాలువలోపడి వ్యక్తి మృతి



**తెర్లాం, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు కాలుజారి కాలువ లో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇది. పోలీసులు కథనం ప్రకారం మండల పరిధిలోని సింగిరెడ్డి వలస గ్రామానికి చెందిన జమ్మల శంకర్రావు (50) అనే వ్యక్తి బహిర్ భూమికి వెళ్లే కాలువలో కడుక్కోవడానికి వెళ్లి కాలుజారి పడి మృ తి చెందినట్లు పలువురు భావిస్తున్నారు. శుక్రవారం జరిగిన సంఘటనపై మృతి దేహాన్ని గ్రామస్తులు చూసి స్థానిక పోలీసులకు గ్రామ విఆర్ఓ వీఆర్ఏలో సమాచారం అందించారు. వారిచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై సాగర బాబు తాసిల్దార్ జి హేమంత్ కుమార్ సంయుక్తంగా వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతుని వివరాలు సేకరించారు అదేవిధంగా మృతి చెందిన జమ్మల శంకర్రావు భార్య చెన్నైలో కూలి పని చేసుకుంటూ కాలం గడుపుతున్న నేపథ్యంలో ఈ దుర్ఘటన జరగడం గ్రామస్తులు తమ విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుడు కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్న తరుణంలో ఈ ప్రమాదానికి గురైనట్టు స్థానికులు సమాచారం బట్టి తెలుస్తోంది . జరిగిన సంఘటన సంఘటనపై స్థానిక ఎస్సై సాగర్ బాబు కేసు నమోదు చేసి గ్రామ పెద్దల సమక్షంలో శవపంచనామా జరిపించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాడంగి సామాజిక ఆసుపత్రికి తరలించి దర్యాప్తు ప్రారంభించారు.

### కూటమి ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలను

## అమలు చేసే వరకు నిలదీస్తాం : మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, ఆగస్టు 22: మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలను అమలు చేసే వరకు నిలదీస్తాం అని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు.ఈ మేరకు శుక్రవారం కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ నాయుడు కాలనిలో బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంభంగి పాల్గొన్నారు. అనంతరం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో పురపాలక సంఘం పరిధిలో గల 21వ వార్డు నాయుడు కాలనీలో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయామని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, వార్డు ఇంచార్జ్ చంద్రంపూడి రమేష్, బొబ్బిలి నియోజకవర్గ ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షుడు బలగ సాయికృష్ణ, రుత్తల నాగేశ్వరరావు, బొబ్బిలి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బేతనపల్లి శంకర్రావు, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షేక్ అన్వర్ భాషా, వివిధ వార్డు ఇంచార్జ్‌లు, వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 25న ఛలో కలెక్టరేట్



**చీపురుపల్లి ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 25న చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ మండల కమిటి అధ్యక్షులు జగదీష్ తెలిపారు. భారత విద్యార్థి ఫెడరేషన్ చీపురుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం చేసే చలో కలెక్టరేట్ పోస్టర్‌ను శుక్ర వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్న విద్యా రంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు సమస్యలు ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండేటప్పుడు విద్యారంగా అభివృద్ధికై కృషి చేస్తామని, ఫీజు రీయింబర్స్మెంట్ సరైన సమయానికి అందిస్తామని, ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికై పాటుపడతామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పక్కన పెడితే విద్య వ్యవస్థ వెనక్కి తెచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ బిల్లును రూ.3 వేలకు పెంచాలని, పెండింగ్ ఉన్న బిల్లులు విడుదల చేసి హాస్టల్స్ కు సొంత భవనాలు కేటాయించాలని, జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందించాలని, ఎయిడెడ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు అందించాలని, కేంద్ర గిరిజన యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేసి, వీసీ స్థానాన్ని భర్తీ చేయాలని, ఎయిడెడ్ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తున్న జీవో నెంబర్ 42, 35 లను రద్దు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి తల్లికి వందనం రూ.15వేలు అందించాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కారం చెయ్యాలని చలో కలెక్టరేట్‌కి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రజలు, విద్యార్థులు, మేధావులు చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఎస్ఎఫ్ఐతో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులు శ్రీలత, మధు, సూర్య, సాయి పాల్గొన్నారు.

### వినాయక మండపాల ఏర్పాటుకు

## అనుమతి తప్పనిసరి



**రామభద్రపురం, ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** వినయాకమండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసువారి అనుమతి పొందాలని ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్లో మండలంలోని మహిళా పోలీసులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద ఏర్పాటు చేసే వినోధ కార్యక్రమాలు, వెకులకు అనుమతి తప్పనిసరన్నారు. అలాగే మండపాల వద్ద విద్యుత్, అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల చర్యలు ఉత్సవ కమిటీవారు తీసుకో వాలని, సంబంధిత శాఖల అనుమతి కూడా పొందాలన్నారు. మండపాల వద్ద నిర్వహించబోయే వినోద కార్యక్రమాల సమయంలో ట్రాఫిక్ కు, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎప్పటికప్పుడు పోలీసువారికి సహకరిం చాలన్నారు. గణేష్ ఉత్సవాలు జరిగే సమయంలో గానీ, నిమజ్జనం సమయంలోగానీ డీజేలకు ఎటువంటి అనుమతి లేవన్నారు. నిమజ్జనంలో ఎటువంటి మందుగుండు సామగ్రి కాల్చరాదన్నారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ విషయాలను గ్రామాల్లో జరిగే వినాయక మండపాల నిర్వాహకులకు తెలియ జేయాలని ఆయన మహిళా పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వలు సచివాలయాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# ఎస్.కోట నియోజకవర్గం ఈసారి అయినా విశాఖపట్నం జిల్లాలో కలిసేనా




**లక్కవరపు కోట, ఆగస్టు22, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన, మార్పు చేర్పులపై 3 బృందాలుగా విభ జించి మంత్రుల పర్యటన షెడ్యూల్ ఖరారు చెడింది-ఈ నెల 29, 30 శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖ, తూ.గో.జిల్లాల్లో మంత్రులు అనగాని, బీసీ జనార్ధన్ రెడ్డి, హెూమ్ మినిస్టర్ అనితల పర్యటన అలాగే వచ్చే నెల 2న అల్లూరి జిల్లాలో మంత్రుల బృందం పర్యటన-ఈ నెల 29న వేరే బృందం ప.గో., కృష్ణా జిల్లాల్లో మంత్రులు నాదెండ్ల, నారాయణ పర్యటన-ఈ నెల 30న చిత్తూరు, కడప జిల్లాల్లో మంత్రుల పర్యటన -ఈ నెల 30న ప్రకాశం, నెల్లూరులో మంత్రులు నిమ్మల, సత్యకుమార్ పర్యటన-వచ్చే నెల 2న గుంటూరు జిల్లాలో మంత్రుల పర్యటన ఇలా నిర్వహించడం జరుగుతుంది ఈ సారి అయినా విశాఖపట్నం జిల్లా లో ఎస్ కోట నియోజకవర్గంను కలపాలి అనే ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ నేరవేరు తుందోలేదో చూడాలి ఎన్ని కల ముందు కూడా ఈ చర్చ వాడి వేడి గా జరిగింది.

అప్పటి వైసీపీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కూడా ఈ అంశంను అప్పటి ప్రభుత్వం దృష్టికీ తీసుకొని వెళ్లినా వైసీపీ ప్రభుత్వం ఈ అంశంను ప్రక్కన బెట్టి జిల్లాలను విడదీయడం తో ఎస్ కోట ప్రజల ఆశ పై నీళ్లు జల్లినట్లు అయ్యింది అయితే టీడీపీ ప్రభుత్వం గెలిస్తే ఎస్ కోట నియోజకవర్గం ను విశాఖపట్నంలో కలిపేలా తన వంతు కృషి చేస్తాను అని ప్రస్తుత ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రజలకు హామీ ఇచ్చారు ఎంపీ శ్రీ భరత్ కూడా ఈ హామీ ని నిలబెడతాను అని పలు సమావేశాలలో ప్రజలకు హామీ ఇచ్చారు ఇప్పుడు మళ్ళీ జిల్లా ల పునర్విభజ పై పునః పరిశీలన చేయడం ద్వారా ఈ సారి అయినా విశాఖపట్నం కీ అతి దగ్గర లో వున్నా ఎస్ కోటను విశాఖపట్నం జిల్లా లో కలుపుతారనే ఆశ ప్రజల్లో మొదలయ్యింది చూడాలి మంత్రుల కమిటీ ఏ రిపోర్ట్ ఇస్తుందో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో.

# ప్రజల అంక్షలను విలువలను ప్రతిభింబించేవి జానపద కళలే

### - కారుణ్య సంస్థ చైర్మన్ జె.సి.రాజు




**బొబ్బిలి, ఆగష్టు 22: మేజర్ న్యూస్ :** జాన పద కలలే ప్రజల ఆశలను, ఆకాంక్ష లను, విలువలను ప్రతిభింబిస్తాయని కారుణ్య సంస్థ చైర్మన్ జెసి రాజు అన్నారు. జానపదకళల దినోత్సవ సందర్భంగా కారుణ్య కార్యాలయంలో బొబ్బిలి పరిసర ప్రాంతాల్లో వివిధ జాన పద కళలలో పెరిన్నిక కన్న బొంతలకోటి శంకర రావు (తూర్పు భాగవతం,) కరుణ కుమార్ (కోలాటం. ) ఆర్నిపల్లి రామ్ ప్రసాద్(రెలా రెలా)బి సత్యం (బిందెల డాన్స్)కృష్ణ (పందిరి పాట)డి ఎల్లయ్య(చెక్క భజన)లను జెసి రాజు, కారుణ్య సభ్యులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు.

జెసి రాజు మాట్లాడుతూ జానపద కలలు విజ్ఞానం, వినోదం, వికాసాన్ని అందిస్తామని, అవి ప్రజాలనుండి ప్రజలకు వారసత్వంగా వస్తాయన్నారు.ఒక సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయాలను, ఆచారాలను ప్రతిభింబిస్తాయని అన్నారు. కార్యక్రమంలోకారుణ్య ప్రతినిధి పి.వి.ఏ.మెర్సీ బాయ్ కారుణ్య కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రోటరీ కార్యదర్శి శివకాంత్ సభ్యులు అర్ ఎన్ రాజు, చిన్నారావు, చందు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయండి : జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** జిల్లాలోని స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. జిల్లాలో పిసిపిఎన్‌డిటి చట్టం అమలుపై తమ ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నెల వారీగా జరుగుతున్న స్కానింగ్, ప్రసవాలు, అనధికారికంగా ఆసుపత్రుల్లో జరుగుతున్న గర్భశ్రావాల గురించి ప్రశ్నించారు. గర్భస్థ లింగ నిర్ధారణ చేయడం నేరమని, ఇలా చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలోని స్కానింగ్ సెంటర్ల రెన్యువల్, కొత్త వాటికి అనుమతులపై చర్చించారు.


అనుమతి లేకుండా కొత్తగా స్కానింగ్ సెంటర్లను ఏర్పాటు చేయకూడదని అన్నారు. ప్రతీ స్కానింగ్ సెంటర్‌లో తప్పనిసరిగా ధరల పట్టికను, లింగ నిర్ధారణ చేయడం నేరమని పేర్కొన్న బోర్డులను ఉంచాలని ఆదేశించారు. సరోగసీ కేంద్రాలకు కూడా రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసేందుకు డివిజన్ల వారీగా ఆర్‌డిఓ, డిఎస్‌పి, డిప్యుటీ డిఎంఅండ్‌హెచ్‌లతో కమిటీలను వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ బృందాలు స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి తమకు నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జీవనరాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మశ్రీరాణి, అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.రాణి, డిప్యుటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు డాక్టర్ ఎన్.సూర్యనారాయణ, డాక్టర్ చాముండేశ్వరి, డిఐఓ డాక్టర్ అచ్యుత కుమారి, డిపిఎంఓ డాక్టర్ రవికుమార్ రెడ్డి, డిఎస్‌పి గోవిందరావు, ఆర్‌డిఓ డి.కీర్తి, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# స్వమిత్ర సర్వేపై సమీక్ష సమావేశం



**బొబ్బిలి, ఆగష్టు 22: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వమిత్ర సర్వే పై మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పి.రవికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ ఎంపిడిఓ అల్లు భాస్కరరావు మాట్లాడుతూ సర్వేలు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశం లో అందరూ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సర్వేయర్‌లకు స్వమిత్వ సర్వే నిమిత్తం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుణుపూర్ జంక్షన్‌లో నాలుగు షాపులను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు





**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట పంచాయతీలో గునుపూరు జంక్షన్లో నూతనంగా నిర్మించిన నాలుగు షాపులను రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తాసిల్దార్ శేఖరం విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం.... గుణుపూర్ జంక్షన్ లో ఎల్విన్ పేట పంచాయితీకి చెందిన గ్రామ కంఠం భూములను ఆక్రమించి అక్రమంగా పలు షాపుల నిర్మాణం చేసిన మేరకు ఆయా షాపులను ఎల్విన్ పేట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం తమ సిబ్బందితో వెళ్లి సీజ్ చేశామని తెలిపారు. ఈ షాపులు నేతేట్టి ఈశ్వరరావు (చంటి) కి సంబంధించినవిగా తాము నిర్ధారించామని తెలిపారు. అయితే ఇదే షాపుల కోసం సంబంధించి గతంలో కూడా పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది పలుమార్లు నోటీసులు అందించారని, అయినప్పటికీ ఈశ్వరరావు ఆయా షాపులను ఎవరి అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణం చేపట్టారని తెలిపారు. కాబట్టి ఎలివిన్ పేట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు అందిన ఫిర్యాదు మేరకు తాము ఆయా షాపులను శుక్రవారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.శివరామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ అజయ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## సొంత డబ్బులతో గొల్ల వీధిలో పారిశుధ్య పనులు

**టిడిపి నాయకుడు కేశవరావుకి ప్రశంసలు**



**మక్కువ, ఆగస్టు 23, (మేజర్ న్యూస్) :** మక్కువ మేజర్ పంచాయితీలో ఆ గ్రామ టిడిపి నాయకుడు సొంత డబ్బులు వెచ్చించి గత కొన్నళ్లగా కాల్వలో పేరుకుపోయిన పూడికను తొలగించారు. మక్కువ మేజర్ పంచాయితీ పరిధిలో గల గొల్లవీధి లో కొన్నాళ్లగా కాలువల్లో పూడికలు తియ్యకపోవడం తో మురికి నీరు, రోడ్ల పైకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సమస్య అధికారుల దృష్టికి అనేకమార్లు మార్లు తీసుకొని వెళ్ళినప్పటికి స్పందిచ్చలేదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గొల్ల వీధి యూత్ సభ్యులు సమస్యను మక్కువ తెలుగుదేశం పార్టీ నాయకులుదాసరి కేశవరావు దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. స్పందించిన ఆయన శుక్రవారంనాడు సొంత నిధులు వెచ్చించి గొల్లవీధి కాల్వల్లో పేరుకుపోయిన పూడికను తొలగించారు. దీంతో గొల్ల వీధి సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం తొలగిస్తున్న దివ్యాంగుల పెన్షన్లు



**పాలకొండ, ఆగస్టు 22,మేజర్ న్యూస్ :** దివ్యాంగుల పెన్షన్లు సదరం సర్టిఫికేట్ రీ వెరిఫికేషన్ పేరిట, కూటమి ప్రభుత్వం లక్ష మంది పెన్షన్లు రద్దు చేసిందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ శాసనసభ్యురాలు కళావతి అన్నారు. శుక్రవారం వారు విలేకరుల తో మాట్లాడుతూ పింఛన్లు తొలగింపు తో కలెక్టరేట్ల చుట్టూ దివ్యాంగుల తిరుగుతున్నారన్నారు. పింఛను తొలిగించారన్న మనోవేదనతో మనస్తాపానికి గురవుతున్నారని ,దివ్యాంగుల ఉసురు ఈ ప్రభుత్వం నకు తగులుతుందని,దివ్యాంగులకు అండగా వైస్సార్సీపీ ప్రభుత్వం త్వరలోనే నిరసన,ధర్నా కార్యక్రమాలు చేస్తుందని నాయకులు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంబాల జోగులు, వీరఘట్టం ఎంపీపీ దమలపాటి రమణ నాయుడు ,పట్టణ అధ్యక్షులు వెలమల మన్మథరావు, కౌన్సిలర్లు దుప్పాడ పాపినాయుడు, కడగల రమణ, పాలవలస ధవళేశ్వర్, వైశ్యరాజు గోవింద పాల్గొన్నారు.

# పైలట్ ప్రాజెక్ట్ నిర్వహణ లోపం.. తాగునీటికి శాపం

– మక్కువలో తాగునీరు సక్రంగా అందించాలంటూ మహిళా నిరసన – గత ఐదమాసాలుగా తాగునీరు సక్రంగా అందలేదంటూ మహిళలు ఆవేదన

– నిర్వహణ సక్రమంగా లేకనే సమస్య అంటూ సర్పంచ్ ఆరోపణ – సిసి రోడ్డు వేసినపుడు పైపు లైన్ దెబ్బ తిన్న కారణంగానే సమస్య అంటున్న మహిళలు

– టిడిపి నాయకుడు సోదరి సారథ్యంలో మహిళలు నిరసన – ఇది కేవలం రాజకీయం అంటున్న సర్పంచ్ రామలక్ష్మి







**మక్కువ, ఆగస్టు 23, (మేజర్ న్యూస్) :** మక్కువ పైలట్ ప్రాజెక్టు నిర్వాహణ లోపం కారణంగా పార్వతీపురం మన్యం, మక్కువ మేజర్ పంచాయతీలో తాగునీటీ సమస్య తెలెత్తింది. ఈ కారణంగా మక్కువ మేజర్ పంచాయితీలో గల నాలుగు వీధిలకు సక్రమంగా తాగునీరు అందడం లేదని శుక్రవారం నాడు ఆయా వీధులకు చెందిన మహిళలు కాలీ బిందెలతో ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో మక్కువ టిడిపి నాయకులు దాసరి కేశవరావు సోదరి పెంట్రేడ్డి నాగమణి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మక్కువ మేజర్ పంచాయతీకి చెందిన కూరాకుల దిగువ వీధి , ఎగువ వీధి , మంగళ వీధి , జాలార వీధులకు గడచిన ఐదారు మాసాలుగా తాగునీరు సక్రమంగా అందడం లేదంటూ ఆయా వీధిలో చెందిన మహిళలు ఖాళీ బిందెలతో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు.

కూరాకుల వీధి సమీపంలో రోడ్ నిర్మాణం చేసేటప్పుడు పైపులైను దెబ్బతిన్న కారణంగానే తాగునీటి సమస్య ఏర్పడుతుందని ఆయా వీధుల మహిళ ఆరోపిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం 13 గ్రామాలకు తాగు నీరందించే పైలెట్ ప్రాజెక్టు సంబంధించిన వాల్వు దెబ్బతిన్న కారణంగా, దాని ప్లేస్ లో ఇంతవరకు కొత్త వాల్వు ఏర్పాటు చేయకపోవడంతో నీటి నిల్వ పూర్తిస్థాయిలో నిల్వ చేయలేక పోవడంతో గడచిన కొద్దిరోజులుగా తాగునీరు సక్రంగా సరఫరా కావడం లేదు. ఈ కారణంగానే మేజర్ పంచాయతీ మక్కువ లో కొన్ని వీధులకు పూర్తిస్థాయిలో తాగునీరు అందడం లేదని గ్రామ సర్పంచ్ ఒంటి రామలక్ష్మి తెలిపారు. రోడ్డు నిర్మాణం కారణంగా తాగునీరు సరఫరా చేసే పైపులైన్ దెబ్బతింటే.? తాగునీరు పూర్తిస్థాయిలో నిలిచిపోతుంది. కానీ దీనికి ప్రధాన కారణం పైలట్ ప్రాజెక్ట్ నిర్వహణ సక్రమంగా లేకపోవడమేనని ఆమె ఆరోపించారు. కానీ 1,20 లక్షల లీటర్ల కెపాసిటీ గల పైలెట్ ప్రాజెక్టు నీటి ట్యాంకులో వాల్వు లేని కారణంగా కేవలం సుమారు 20,000 లీటర్ల మాత్రమే నీటి నిల్వ ఉండడంతో సంబంధిత గ్రామాలకు అంతంత మాత్రంగానే తాగు సరఫరా అవుతుంది. దీన్ని కొంతమంది కావాలనే రాజకీయం చేస్తున్నారని సర్పంచ్ ఒంటి రామలక్ష్మి ఆరోపిస్తున్నారు.

అయితే తమ వీధులకు తాగునీరు సక్రమంగా అందడం లేదని ఆయా వీధుల మహిళలకు స్థానిక టిడిపి నాయకుడు దాసరకేశ్వరరావు సోదరి పెంట్రేడ్డి రెడ్డి నాగమణి సారధ్యమయించడం గమనార్హంగా పలువురు చెబుతున్నారు. పైలట్ ప్రాజెక్ట్ నిర్వహణ లోపల కారణంగా తగినంత మేరకు తాగునీరు నిల్వ చేయకపోవడంతో ప్రాజెక్ట్ పరిధిలో గల గ్రామాలకు సక్రంగా తాగునీరు అందకపోతే, గ్రామపంచాయతీ ఏలా బాధ్యత వహిస్తుందని సర్పంచ్ ప్రశ్నిస్తున్నారు.? తమ గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీరు సక్రమంగా అందించేందుకు అహర్నిషలు శ్రమిస్తున్నప్పటికీ , పైలెట్ ప్రాజెక్టు నిర్వహణ వైఫల్యం కారణంగా తాగునీటి సమస్య తలెత్తితే, ఆ బాధ్యత ఎవరిదని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే సమయంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం జేఈ జోగారావు , డిఇ పిఎంకె రెడ్డి ఎంపీడీవో కార్యాలయం రావడంతో మహిళలు తమ సమస్యలు డిప్యూటీ ఎంపీడీవో నడిమింటి సూర్యనారాయణ తో పాటు వారికి విన్నవించుకున్నారు. సమస్యను పరిశీలించి, మక్కువలో అన్ని వీధులకు తాగునీరు సక్రమంగా అందించేందుకు చర్యలు చేపడతామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. దీంతో మహిళలు వెనుతిరిగారు.

# అంటిపేటలో ఉపాధి హామీ పథకంపై శ్రామికులకు అవగాహన



**సీతానగరం ఆగస్టు 22 మేజర్ న్యూస్ :** మండలంలో అంటిపేట గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంపై శ్రామికులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు . ఉప ముఖ్య మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ సూచన మేరకు సామాజికతనికి డైరెక్టర్ జి.శ్రీకాంత్ పర్య వేక్షణలో సామాజిక తనిఖీ బృందం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కోపరేటివ్ చైర్మన్ భాస్కర్ రావు నాయుడు మాట్లాడుతూ ఈ పథకాన్ని అందరూ ఉపయోగించు కొని జీవనోపాధిని మెరుగు పరుచు కావాలని తెలిపారు చేసే పనులు గ్రామానికి చాలా ఉపయోగ కరంగ ఉన్నాయని తెలిపారు. మాజీ జెడ్పీటీసీ కృష్ణం నాయుడు మాట్లాడుతూ పథకంలో ప్రతి కుటుంబం 100 రోజులు పని పొంది జీవన పరిస్థితిని మెరుగు పరుచుకోవాలని వారు తెలియజేశారు ఎస్ఆర్పిలు దాసు గోవింద్ మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ మరియు కమ్యూనికేషన్ టీం ద్వారా గ్రామంలో ఉండే ఉపాధి శ్రామికులకు ఉపాధి హామీ పథకంలోని హక్కులు, సౌకర్యాలు, రాజీలేని అంశాలుపై పూర్తి అవగాహన కల్పించారు వేతన రేటు 307 రూపాయలు ఉపాధిలో కల్పిస్తున్న 94 రకాల పనుల గురించి వివరించారు.

పథకంలోని పనులను చాటి చెప్పేందుకు గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు గ్రామంలో ఇప్పటివరకు చేసిన పనులు ఇంకా భవిష్యత్ లో చేయవలసిన పనులు వివరాలను గ్రామ పటం వేసి పిఆర్ఏ మ్యాప్ ద్వారా ప్రజలకు వివరాలు వెల్లడించారు అనంతరము గ్రామ సభ పెట్టి గ్రామసభలో ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ జరిపి సందేహాలను నివృత్తి చేశారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బొంగు తిరుపతి . తవిటి నాయుడు , సెక్రెటరీ ,సోషల్ ఆడిట్ సిబ్బంది శ్రీను, సురేష్, రమేశ్, మూర్తి, గ్రామ పెద్దలు బలరాము విశ్వనాథం పాల్గొన్నారు.

# జవహర్ నవోదయకు నలుగురు విద్యార్థులు ఎంపిక





A జహానవి B. స్ఫూర్త K రమ్యశ్రీ

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 22 (మేజర్ న్యూస్) :** జి ఏం వలస మండలం, పెదమేరంగి సెంటర్ సమీపంలో గల తిరుమల సాయి హైస్కూల్‌లో చదువుతున్న నలుగురు విద్యార్థులు మూడవ జాబితాలో 8వ తరగతికి జవహర్ నవోదయకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి తెలిపారు. ఏజాహ్నవి, బిస్ఫుర్ణ, కే.రమ్యశ్రీ,బడే శ్రావణి అనే విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. ఇప్పటివరకు ఈ ఏడాది తమ పాఠశాల నుండి 6,8 తరగతులకు జవహర్ నవోదయకు 16 మంది ఎంపికైనట్లు ఆమె చెప్పారు. తిరుమల సాయి హై స్కూల్ ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు తమ పాఠశాల నుండి 141 మంది విద్యార్థులు జవహర్ నవోదయకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. జవహర్ నవోదయకు ఎంపికైన విద్యార్థులకు ఆ పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ రౌతు వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు సత్తి వాడ శంకరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఉపాధి పనులు సామాజిక తనిఖీలుపై ప్రజావేదిక

**- లోపాలను గుర్తించిన పిడికె రామచంద్రరావు - సరిచేసుకోవాలని ఉపాధి హామీ సిబ్బందికి హెచ్చరిక...**
**- నిర్దేశించిన సమయంలోగా లోపాలను సరి చేసుకోవాలి - విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**- పలువురు సిబ్బంది నుంచి రికవరీకి ఆదేశాలు - ఏపీవో పనితీరుపై పిడి రామచంద్రరావు తీవ్ర అసంతృప్తి**



**గరుగుబిల్లి, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీల్లో చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో లోపాలను గుర్తించేందుకే సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని పార్వతిపురం మన్యం జిల్లా డుమా ప్రాజెక్టు డైరెక్టర్ కె రామచంద్రరావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో శుక్రవారం గ్రామ పంచా యతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు చేపట్టిన అనంతరం ప్రజావేదికను నిర్వహిం చారు.ఈప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ రామచంద్ర రావు మాట్లాడారు.ఆయా గ్రామ పంచాయతీల్లో గుర్తించిన లోపాలను తక్షణమే సరి చేసుకోవాలని లేని యెడల సంబంధిత ఉపాధి హామీ పథకం అధికారులపై చర్యలు తప్ప వని ఈసందర్భంగా హెచ్చరించారు. పలు గ్రామ పంచాయతీల్లో వేతన దారులకు పనులు కల్పించక పోవ డంతో నిరుద్యోగ భృతి చెల్లించేం దుకు సంబంధిత ఉపాధి హామీ పథకం సిబ్బంది నుండి రికవరీ నిమిత్తం ఆదేశించారు.పలు గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పనులు జరిగే ప్రదేశంలో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పట్ల ఉపాధి హామీ పథకం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.20 రోజుల్లో పనులు జరిగే ప్రదేశాల్లో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని లేని యెడల సంబంధిత ఉపాధి హామీ పథకం సిబ్బందిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు.ఉపాధి హామీ పథకం నిధులతో పలు గ్రామాల్లో చేపట్టిన పలు పనులకు సంబంధించి కొలత ల్లో తేడాలు ఉండడంతో సాంకేతిక సహాయకులపై పిడి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ ఎం గౌరీనాథ్ పని తీరుపై పిడి రామచంద్రరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈసమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీడి గుంట్రెడ్డి శ్రీహరిరావు, ఎంపీడీవో జి పైడితల్లి, ఉపాధి హామీ పథకం ఈ సి డి తేజేశ్వరరావు, మండల ఉపాధి పథకం ఏపీవో మండల గౌరీనాథ్, సామాజిక తనిఖీలు విభాగం ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపునాయు డు,తదితరులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతాలనే నమ్ముకున్న విలక్షణ నటుడు ఆర్.నారాయణమూర్తి

**'యూనివర్శిటీ పేపర్ లీక్' చిత్రాన్ని వీక్షించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**



**పార్వతీపురం, ఆగష్టు 22, మేజర్ న్యూస్ :** విలక్షణ నటుడు, మనందరికీ తెలిసిన వ్యక్తి ప్రముఖ సినీ దర్శకులు, నిర్మాత ఆర్.నారాయణమూర్తి నమ్మిన సిద్ధాంతాలనే ప్రజలకు సినిమాల రూపంలో తెలియజేస్తున్నారని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. విలక్షణ నటుడు ఆర్. నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో నటించిన "యూనివర్శిటీ పేపర్ లీక్" సినిమాను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర స్వయంగా బుకింగ్ లోకి వెళ్లి తమతోపాటు తనతో వచ్చిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు తన సొంత ఖర్చులతో టిక్కెట్లు తీసుకొని వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్.నారాయణమూర్తి సమాజానికి ఏదో ఒక మెసేజ్ ఇచ్చేందుకే వివిధ రకాల కోణాల్లో విభిన్నమైన కథలతో సినిమాలు తీస్తున్నారన్నారు. సినీరంగం ద్వారా తను నమ్మిన సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేస్తున్నారన్నారు. నారాయణమూర్తి తీసిన సినిమాలను తాను చిన్నప్పటి నుంచి చూస్తూ ఉన్నానని, ఒరేయ్ రిక్షా, ఎర్రసైన్యం వంటి తదితర చిత్రాలు నన్ను ఎంతో ఆకట్టుకున్న అన్నారు. ఇటీవల ఆర్.నారాయణమూర్తి పార్వతిపురం వచ్చిన సందర్భంగా తనను కలిసి సినిమాకు సంబంధించిన అనేక విషయాలు చర్చించడం జరిగిందన్నారు. యూనివర్సిటీలో జరుగుతున్న దోపిడీలు, ప్రస్తుత సమాజంలో ఉన్న మన గ్రామీణ ప్రాంతాలలో అంతరించిపోతున్న భాష సంస్కృతిని తెలియజేసే విధంగా ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా సూచించిందని అన్నారు. పార్టీకి అతీతంగా ఆయనపై ఉన్న అభిమానంతో ఈ సినిమాను నేను వీక్షించానని, ప్రతి ఒక్కరు ఈ సినిమాను ఆదరించాలని అన్నారు. ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, రౌతు వేణుగోపాల్ నాయుడు,బోను చంద్రమౌళి, గుంట్రెడ్డి రవికుమార్, టిడిపి కౌన్సిల్ సభ్యులు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకొండ రెవెన్యూ డివిజన్‌ను జిల్లా చేయాలి లేదా పాత శ్రీకాకుళం జిల్లాలోనే ఉంచాలి

**పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించిన పాలకొండ జిల్లా సాధన సమితి**



**పాలకొండ, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** పాలనాపరమైన సౌలభ్యానికి అందుబాటులో ఉన్న పాలకొండ రెవెన్యూ డివిజన్ ను జిల్లా చేయాలని కోరుతూ పాలకొండ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా శుక్రవారం స్థానిక పాలకొండ పోస్ట్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు జిల్లా సాధన సమితి పిలుపుమేరకు పలువురు పోస్ట్ కార్డులు వ్రాసి పోస్ట్ చేసి ఉన్నారు. ఈ కార్యక్రమం జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షులు కనపాక చౌదరినాయుడు ప్రారంభించగా కార్యదర్శి వండాన కూర్మారావు,సబ్బ నానాజీ ట్రెజరర్, ఉద్యోగులు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ రమణమూర్తి, డాక్టర్ చిరంజీవి పాత్రో,ఆర్ఎంపీ డాక్టర్ త్రినాధరావు, కొట్నాన అప్పన్న. కోటేశ్వరరావు, సుంకర గురునాథరావు పాల్గొన్నారు.

## ప్రవచన కారులు శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**గరుగుబిల్లి, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** ప్రజల్లో మరింత భక్తి భావం పెంపొందించేందుకు యాలాల శ్రీను వాసరావు లైదా ములో ఆశ్రమం నిర్వ హించడం అభినందనీయమని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) అన్నారు.మండల పరిధిలోని చిలకాం గ్రామంలో శుక్రవారం సరస్వతి దేవి విగ్రహం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్య క్రమాలకు హాజరైన లైదాం ఆశ్రమం నిర్వాహకులు మరియు ప్రముఖ ప్రవచనకారులు యాలాల శ్రీనివాస రావుకు ఎంపీటీసీ సభ్యులు సత్తి బాబుతో పాటు ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త మరియు భగవద్గీత ఉపాస కులు కంచుమోజు రామ్మోహనరావు లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రముఖ ప్రవచన కారు లు మరియు లైదాం ఆశ్రమం నిర్వా హకులు యాలాల శ్రీనువాసరావుకు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)తో పాటు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కంచుమోజు రామ్మోహనరావులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానిం చారు.

## నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

**శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో వైద్య శిబిరం నిర్వహణ**
**శ్రీషిరిడి సాయి దేవస్థానం ఆధ్వర్యంలో వైద్య శిబిరం**
**తనిఖీలు నిర్వహించనున్న పుష్పగిరి కంటి వైద్యులు డాక్టర్ నిఖిల్**



**గరుగుబిల్లి, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరంను నిర్వ హించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశా మని శ్రీషిరిడి సాయిదేవ సంస్థానం కమిటీ సభ్యులు తెలిపారు.జిల్లా అందత్వ నివారణ సంస్థ పార్వతీ పురం మన్యం జిల్లా వారి ఆధ్వ ర్యంలో విజయనగరం శ్రీవెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకార ముతో ఉచిత నేత్ర వైద్య శిబిరము ను నిర్వహించడం జరుగుతుంద న్నారు.ఉచిత నేత్ర వైద్య శిబిరంలో విజయనగరం శ్రీవెంకటేశ్వర పుష్ప గిరి కంటి ఆసుపత్రికి చెందిన కంటి వైద్య నిపుణులు డాక్టర్ నిఖిల్ పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహించ డం జరుగుతుందన్నారు. అదే విధముగా ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్న వారికి ఆపరేషన్‌లు నిర్ధారణ జరి గితే అదే రోజు మధ్యాహ్నం విజయనగరం శ్రీవెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ లు చేయడం జరుగుతుందన్నారు.ఉచిత రవాణా సౌకర్యముతో పాటు ఉచిత భోజన ము మరియు వసతి సౌకర్యం కల్పిం చనున్నారని తెలిపారు.ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్ష పరీక్షల నిమిత్తం వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డుతో పాటు ఫోన్ నెంబరు తీసుకుని రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఉచిత నేత్ర వైద్య శిబిరమును గరుగుబిల్లి గ్రామంతో పాటు పెద్దూరు,గొట్టి వలస, బురదవెంకటాపురం,రావు పల్లి, కొత్తూరు, కొత్తపల్లి ,రావుపల్లి, తదితర గ్రామాల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని శ్రీషిరిడి సాయి దేవ సంస్థానం కమిటీ సభ్యులు కోరారు.

## సీతంపేట ఐటీడిఏ పీఓగా పవార్ స్వప్నల్ జగన్నాద్



**సీతంపేట ఆగష్టు 22 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటీడిఏ ప్రాజెక్టు అధికారిగా పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నల్ జగన్నాద్ (ఐ ఏ ఎస్) కు సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు పాల కొండ సబ్ కలెక్టర్ గా పనిచేస్తూ సీతంపేట ఐటీడీపీఓ గా అదనపు బాధ్యత లు చేపట్టిన యస్వంత్ కుమార్ రెడ్డి కి బదిలీ జరిగింది. ఎక్కడ కు అన్నది తెలియదని ఐటీడీఏ వర్గాలు చెపుతున్నాయి.

## మలేరియా, డెంగ్యూ వ్యాధులు తీవ్రతను తగ్గించాలి

**పార్వతీపురం ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** ఏడీస్ దోమల వల్ల పట్టణ ప్రాంతాలలో డెంగ్యూ జ్వరాలు ప్రబలుతాయని, మంచి నీరు ఇంటి పరిసర ప్రాంతాలలో నిల్వ లేకుండా చూసుకోవాలని జిల్లా మలేరియా అధికారి వై మణి అన్నారు.తమ పరిధిలో ప్రస్తుత మలేరియా డెంగ్యూ వ్యాధుల తీవ్రతను వైద్యాధికారి డాక్టర్ చాంద్ ని అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం పార్వతీపురం పట్టణం జగన్నాధపురం పరిధిలో గల బొగ్గులవీధి, వివేకానంద నగర్ ఠాగూర్ వీధి, కొత్తవలస లోని నందమూరి కొలనీ తదితర ప్రాంతాలలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయా వీధులలో దొరికిన లార్వాలను ప్రజలకు చూపించి వాటివల్ల కలిగే అనర్ధాలను ప్రజలకు తెలియజేసారు. జగన్నాధపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను తనిఖీ చేసి అక్కడ చేస్తున్న టెస్టుల వివరాలు నాణ్యత ప్రమాణాలను పరిశీలించి అవసరమైన వివరాలను ఎల్ టీ వెంకట రమణను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, ఏ ఎన్ ఎమ్ లు శ్యామల,లీల సుజాత మరియు ఆశాలు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాల త్వరగా పూర్తి చేయాలి

### జడ్పీ సీఈఓ



**నరసన్నపేట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం జమ్ము పంచాయతీ గడ్డయ్యపేట ప్రభుత్వ లేఅవుట్ కాలనీ ప్రాంతాన్ని జడ్పీ సీఈవో శ్రీధర్ రాజు శుక్రవారం ఉదయం పరిశీలించారు. సుమారు 1100 గృహాలు ఈ ప్రాంతంలో మంజూరయ్యాయని ప్రస్తుతానికి 400 నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం 200 గృహాలలో మాత్రమే మాత్రమే లబ్ధిదారులు నివసిస్తున్నారని,మిగిలిన గృహాలను లబ్ధిదారులు ఇంకా నిర్మాణాలు ప్రారంభించలేదని, వాటిని వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయం సకాలంలో అందుతుందని, అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యలను జడ్పి సీఈఓ తెలియజేశారు. కాలనీలో కనీస సదుపాయాలు కరువైనాయని, మురుగునీటిపారుదల రోడ్డు సౌకర్యం పూర్తిగా లేదని, త్రాగేందుకు త్రాగునీటి సౌకర్యం కూడా కల్పించలేదని, వీధిలైట్లు కూడా వేయడం లేదని తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తమ కాలనీవాసులకు స్మశాన స్థలం మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమను తమ సమస్యలను పట్టించుకోవాలని, పలుమార్లు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసినా స్పందించడం లేదని, అధికారులు స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కోసమాలలో గ్యాప్ సర్టిఫికేషన్ పొలంబడి



**మెలియాపుట్టి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం కోసమాల గ్రామంలో ఇండి గాప్ సర్టిఫికేషన్ పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్. దాన కర్ణుడు ఆధ్వర్యంలో రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ పొలంబడి కార్యక్రమంలో రైతులకు శాస్త్ర సాంకేతిక, యాజమాన్య పద్ధతిలో ఎరువులు వాడకం,సేంద్రియ ఎరువులు వాడకం, పురుగు మందులు తెగులు మందులు వినియోగం పైన రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రీయ పద్ధతి ద్వారా ద్రవ జీవామృతాలు తయారీ పొలంలో వాడుకునే విధానం గురించి అవగాహన కల్పించారు. పొలంబడి కార్యక్రమంలో 30 మంది రైతులు 25 ఎకరాలు ఎంపిక చేశారు. 14 వారాలు పాటు జరిగే ఈ పొలంబడి కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తూ కోత సమయంలో వాళ్ళ దగ్గర ధాన్యము శాంపుల్ స్వీకరించి టెస్టింగ్ కి పంపించి పురుగు మందుల అవశేషాలు పరీక్ష జరిపి... పాసైన తదుపరి రైతులకు సర్టిఫికేషన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఉద్దానం ద్వారా ధాన్యం కొనుగోలు చేయించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుల క్రాంతి, ఉద్దానం ఎఫ్పి ఓ సీఈవో భాగ్యలక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయదారులకు లింగాకర్షక బుట్టల పంపిణీ



**నరసన్నపేట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దేవాది గ్రామంలో నరసన్నపేట డివిజన్ పరిధిలో గల పోలాకి, నరసన్నపేట, జలుమూరు, సారవకోట మండలలో ప్రకృతి వ్యవసాయ గ్రామాల ప్రకృతి వ్యవసాయ రైతులకు వరి, కూరగాయ పంటలకు పసుపు పల్లాలు, లింగాకర్షక బుట్టలు పెట్టటకు రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది. అలాగే ఆ యొక్క గ్రామాలకు సంబంధించిన క్యాడర్స్ కి డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ పసుపు పళ్ళాలు, లింగాకర్షక బుట్టలు వరి, కూరగాయల పంటలో పెట్టడం వలన పచ్చ దోమ తెల్ల దోమ నివారణస్తోంది, అలాగే కాయ కాండ తొలుచే పురుగు నివారణస్తోంది. ఇవి1 ఎకరానికి 15 పసుపు పళ్ళాలు, 6 లింగాకర్షక బుట్టలు పెట్టాలని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ తోట .రమణ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సీతారామయ్య , మేరీ లజపతిరావు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలను వినియోగించి పాఠ్యాంశ బోధనలు చేపట్టాలి



**సారవకోట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** చిన్న కిట్టాలపాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఎంఈఓ ఎంవి రమణ శుక్రవారం సందర్శించి ఉపాధ్యాయులు హ్యాండ్ పుస్తకాలను వినియోగించి పాఠ్యాంశ బోధనలో చేపట్టాలని ఈనెల 30వ తేదీన స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ఉన్నందున ఎఫ్ ఏ వన్ పరీక్షలు యొక్క మార్కులు ఆన్లైన్లో అప్లోడ్ చేసే ప్రక్రియ పూర్తి చేయాలని అలాగే పదవ తరగతి విద్యార్థులు యొక్క పాఠ్యాంశ బోధన సామర్థ్యాలను పరిశీలించే కార్యక్రమాలు చేపట్టారు తదుపరి విద్యా విధానం పట్ల హెచ్ఎం ఏ రమేష్ మరియు ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

## ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం



**సారవకోట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** సారవకోట ఎంపీపీ ఈ పాఠశాల ఆవరణలో ఏడు వేల రూపాయలు విలువ చేసే ఆహ్లాద వాతావరణం కలిగించే నీడనిచ్చే మొక్కలను ప్రధానోపాధ్యాయులు కొప్పల రామచంద్రుడు తన సొంత ఖర్చులతో మొక్కలను కొనుగోలు చేసే గురువారం ఎంఈఓ ఎంఏ రమణ ఆధ్వర్యంలో మొక్కలను నాటించే కార్యక్రమం నిర్వహించారు అనంతరం చిన్నారులకు ఐరన్ మాత్రలు వేసే కార్యక్రమంలో పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సి ఆర్ పి షణ్ముఖరావు పాల్గొన్నారు

## నియోజకవర్గస్థాయి రాజకీయ పార్టీల సమావేశం...



**నరసన్నపేట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తాహాసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి రాజకీయ పక్షాల సమావేశం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నరసన్నపేట తహసిల్దార్ టి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణలు, చేర్పులు, మార్పులు, పోలింగ్ బూతుల ఏర్పాటు మొదలగు విషయాలపై రాజకీయ పక్షాల నుండి సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో టిడిపి, వైసిపి, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎలక్షన్స్ పై ప్రతి నెల జరిగినట్టు గానే పొలిటికల్ పార్టీ మీటింగ్ తహశీల్దారు కార్యాలయం నందు జరిగినది. తహశీల్దారు, నరసన్నపేట, జలుమూరు, పోలాకి, సారవకోట మరియు ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు, నరసన్నపేట పాల్గొనడం జరిగింది.

## ఉపరాష్ట్రపతి నామినేషన్ పరిశీలనలో పాల్గొన్న అభ్యర్థి నాయుడుగారి రాజశేఖర్



**జలుమూరు, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** భారతదేశ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీచేసిన నాయుడు గారి రాజశేఖర్ శుక్రవారం రాజ్యసభ సెక్రటరీ జనరల్ సమక్షంలో స్క్రూటీని సమావేశంలో పాల్గొనడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్నికల అధికారి సి మోడీ తో మాట్లాడుతూ ఇండిపెండెంట్ అభ్యర్థులకు సరైన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 14 ,16 కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని నాయుడు గారు రాజశేఖర్ అన్నారు.

## భార్య భర్తలకు భగత్ సింగ్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**కొత్తూరు, ఆగస్టు 22, మేజర్ న్యూస్:** కొత్తూరు మండలం లబ్బ గ్రామం లో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న నిమ్మక సురేష్ , ఆయన భార్య రజనీ లకు భగత్ సింగ్ ట్రస్ట్ 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆదుకొంది. సురేష్ భార్య రజనీ కేన్సర్ వ్యాధితో బాధ పడుతోంది. విశాఖ పినాకిని ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పదిరోజుల కొకసారి కిమో థెరఫీ అవసరమని డాక్టర్లు తెలిపారు.కొన్ని రోజులు ఆసుపత్రి లో ఉంటూ చికిత్స పొందు తున్నారు. భోజనం కోసం బయటకు వస్తుండగా సురేష్ కు కారు ఢీకొనడం తో మక్క విరిగి పోయింది. ఇద్దరు కూడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరికి ఏడాది వయస్సు గల పాప ఉండగా తల్లిదండ్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.కనీస అవసరాలకు కూడ సొమ్ము లేక పోవడంతో భగత్ సింగ్ ట్రస్ట్ కొంత మేర ఆదుకొంది సురేష్ దంపతులకు ట్రస్ట్ 20 వేల చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల నాయకులు రింగ్ రోడ్డు బాధ్యతలు అయిన రామన్నపాలెం చోడపల్లి గ్రామాల్లో పర్యటన

**నిర్వాసితులను కలిసి మాట్లాడిన ప్రజా సంఘం నాయకులు**



**అచ్యుతాపురం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ప్రజా సంఘాలు నాయకులు రింగ్ రోడ్డు బాధిత గ్రామాలు పర్యటన రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అప్పారావు గారు మాట్లాడుతూ అప్పన్నాపాలెం జంక్షన్ నుంచి చోడపల్లి మీదగా అనకాపల్లి వెళ్లే మెయిన్ రోడ్డు కి రింగ్రోడ్డు కోసం భూములు ఇల్లు కోల్పోతున్న రైతులు రామన్నపాలెం రైతులు రోడ్డు ప్లానింగ్ జిరాయితీ పంట పొలాల్లో నుంచి రోడ్డు వేయడం వల్ల రైతులందరికీ నష్టదాయకంగా ఉన్నది బంజరి ప్రభుత్వ భూములు ఉండగా జిరాయితీ భూముల్లో అడ్డంగా రోడ్డు వేయడం వల్ల రైతులు జీవనోపాధి కోల్పోయి అవకాశాలు ఉన్నాయి కావున రోడ్డు ప్లానింగ్ మార్చాలని రైతులు తెలిపారు చో దపల్లి ఊరు మీదగా రావడం వల్ల ఇల్లు ఇల్లు స్థలాలు కోల్పోవడం వలన కుటుంబాల జీవితాలు రోడ్డపాలు అవుతాయని న్యాయం చెయ్యాలని వాపోయారు 50 అడుగుల కంటే పంటలు పండే భూములను తీసుకోవద్దని టి డి ఆర్ బాండ్లు వద్దు నగదు రూపంలో నష్టపరిహారం ఇవ్వాలని ఇల్లులు స్థలాలు కోల్పోయిన వారికి ప్రత్యక్ష న్యాయంగా ఇల్లు కట్టించి ఇవ్వాలని భూములు కోల్పోయిన వాళ్లకి భూములు ఇవ్వాలని కోరారు ఆర్ రాము కె సోమునాయుడు డి గోవిందు ఆర్ శ్రీను పాల్గొన్నారు.

## బాబు షురూటీ మోసం గ్యారంటీ

**గ్రామ రచ్చబండ కార్యక్రమం 14వ రోజు**



**అచ్యుతాపురం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కరణం ధర్మశ్రీ బాబు షురూటీ మోసం గ్యారంటీ గ్రామ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాంబిల్లి మండలంలోని కొత్తపట్నం, వాడనరసాపురం, గోవిందపాలెం గ్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిచయం అవుతూ, గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు తెలియజేయాలని ప్రతి కార్యకర్తను ధర్మశ్రీ ఆకాంక్షించారు. వైసీపీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి ఎంపీపీ శ్రీ గొట్టుముక్కల శిరీష శ్రీనుబాబు జడ్పిటిసి దూలి నాగరాజు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు పిన్నమ్మ రాజు కిషోర్ గొట్టుముక్కల గిరిరాజు ప్రచార కమిటీ చైర్మన్ కోవిరి రామకృష్ణ సచివాలయాల కన్వీనర్ నీరుకొండ వెంకట సూర్య నారాయణ, బద్ది నారాయణరావు రాఘవేంద్ర వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## వరి నాట్లుపై అవగాహన కల్పించిన అధికారులు

**ముందస్తు చర్యలతో మేలు,**

**సమతులంగా ఎరువుల వాడకం తప్పనిసరి**



**అచ్యుతాపురం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం వరి నార్లు చాలా ఆరోగ్యంగా ఉన్నాయని, నాట్లు వేసే సమయంలో కొద్దిపాటి జాగ్రత్తలు అవసరమని అనకాపల్లి ప్రాంతం వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. బి. భవాని అన్నారు. శుక్రవారం హరిపాలెం, అందలాపల్లి గ్రామాలలో, శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పర్యటించింది. ఎలమంచిలి పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.బి. జి.ఎస్ కుమారి, బీసీటీ-కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్, వ్యవసాయ అధికారి శంకర గోవింద్ లతో కూడిన బృందం ప్రస్తుత వరి పంటలను పరిశీలించారు. ప్రస్తుతం వరి నారుమల్లు చాలాచోట్ల ఆరోగ్యంగానే ఉన్నాయని, కొన్నిచోట్ల మాత్రమే వరి ఈగ ఆశించిందని తెలిపారు. ఇంకా నారు నాటడానికి 3 రోజుల నుంచి 7 రోజుల వరకు సమయం ఉన్నట్లయితే, ఐదు సెంట్ల నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు చల్లడం ద్వారా, వరి ఈగ, ఆకు ముడత పురుగు, కాండంతొలుచు పురుగులను ప్రధాన పొలంలో చాలావరకు తగ్గించుకోవచ్చని వివరించారు. చివరి దమ్ములో సూటి ఎరువులైన సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 150 కిలోలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 20 కిలోలు, యూరియా 30 కిలోల వరకు వేసుకోవచ్చని సూచించారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వాడని పక్షంలో ఎకరాకి 50 కిలోల డిఏపి, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వాడవచ్చని అన్నారు. వీలైనంతవరకూ వరుసలలో నాట్లు వేసుకోవడం ద్వారా, చీడపీడల ఉధృతి తగ్గించవచ్చని, చీడపీడలు ఆశించినా సులభంగా నియంత్రించుకోవచ్చని అన్నారు. 30 రోజులు వయసు దాటిన నారుమడి నుంచి నారు నాటేట్లయితే... నారు ఆకు మరీ పొడవుగా లేకుండా, కొనలు తుంచి నాటడం ద్వారా, మూన త్వరగా తిరిగి మొక్క త్వరగా నిలబడుతుందని, ఆకు కొనలు తుంచే పద్ధతిని చేసి చూపించారు. గత సంవత్సర అనుభవాల దృష్ట్యా కలుపు ఉధృతి పెరిగే అవకాశం ఉన్నట్లయితే... కలుపు మందులు వాడాలని సూచించారు. ఇందుకోసం నాటిన మూడు రోజులకు ప్రిటిలాక్లోర్ కలుపు మందు ఎకరాకు 400 నుంచి 500 మిల్లీలీటర్లు, 20 కిలోల పొడి ఇసుకలో కలిపి, బురద పదును మీద ఒక ఎకరా పొలం పై చల్లడం ద్వారా కలుపు రాకుండా నివారించవచ్చునని వివరించారు. ఎద వరిలో కలుపు నియంత్రణకు పలు సూచనలు చేశారు. క్షేత్ర సందర్శనలో అభ్యుదయ రైతులు పరశురాం, వెంకట రమణ లతో పాటు, గ్రామ వ్యవసాయ సహాయకులు నీరజ పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు సరఫరా చేయడంలో

# కూటమి ప్రభుత్వం విఫలం



**మునగపాక, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** రైతులకు సరైన సమయంలో ఎరువులు విత్తనాలు అందకపోవడం వల్ల ఖరీఫ్ సీజన్ మొదలైంది, కానీ రైతు భరోసా కేంద్రంలో ఎటువంటి సేవాలు అందడం లేదని, రైతుల కష్టాలు తీర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ విమర్శించారు దీనిపై ఈనెల 26వ తేదీ మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయం వరకు రైతులతో ర్యాలీగా వెళ్లి నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది, అనంతరం ఎమ్మార్వో కి వినత పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు, అలాగే గడిచిన సంవత్సరం నుండి పంచాయితీకి 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేయలేదని, దీనివల్ల పంచాయితీలు అభివృద్ధి కుంటుపడుతుందని, రాష్ట్రంలో వైసిపి సర్పంచులు ఎక్కువమంది ఉన్నారని, అభివృద్ధి చేతకాక, ఈ నిధులు మంజూరు చేయలేదని, విమర్శించారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆడారి త్రిమూర్తులు, బొడ్డేడ శ్రీనివాసరావు, సుందరపు తాతాజీ, కర్రీ పెద్దబ్బాయి, ఎంపీటీసీలు మద్దాల వీరు నాయుడు, మళ్ల కాశి సురేష్, మొల్లేటి శంకర్, దొడ్డి వరహ, బొడ్డేడ బుజ్జి, దొడ్డి బుజ్జి, కాంగ్రేగులు జగన్ పెతకం శెట్టి రామజోగునాయుడు, మల్ల కనుమ నాయుడు, ఆడారి కాసుబాబు, నారాలశెట్టి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచి కృషితో ఆక్రమించిన గోర్జ స్థలంకు మోక్షం



**నర్సీపట్నం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న గోర్జ స్థలం అన్యాక్రాంతం కావడంతో సర్పంచ్ శిరీష చర్యలకు పూనుకున్నారు. సర్వే నెంబర్ 84/1 గోర్జు ఆక్రమణలపై మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష 31-12-24 న నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు బుధవారము రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి సరిహద్దులు నిర్వహించారు. దీనితో సీ సీ డ్రైన్ నిర్మాణానికి మార్గము సుగమము అయినదని సర్పంచ్ అల్లంపల్లి శిరీష తెలియజేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ వెంకటేశ్వరరావు. వీఆర్వో సూర్యనారాయణ, సర్వేయర్ రమ్య, మంగరాజు, ఉప సర్పంచ్ లాలం రాము, నాయకులు రుత్తల నాని ,అల్లంపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. మాకవరపాలెం పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.

## ముఠా కార్మికుల జిల్లా మహాసభను జయప్రదం చేయండి సిఐటియు




**అచ్యుతాపురం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ముఠా కార్మికుల జిల్లా మహాసభలు మొట్టమొదటిసారి ఈనెల 26వ తేదీ మంగళవారం నాడు అచ్యుతాపురంలో జరుగుతున్నాయని ఈ మహాసభల్లో జిల్లాలో ముఠా కార్మిక నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ముఠా సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్ రాము కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఠా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్య చరణ రూపొందిస్తారని ముఠా కార్మికులకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకార అందరం లేదని ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేసి ఈఎస్ఐ, పీఎఫ్ , పింఛన్ సౌకర్యం కల్పించి ముఠా కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాల నరసింగరావు, రాజాన సత్తిబాబు, వాసు, తాతారావు, శంకర్రావు, గణేషు తదితరులు పాల్గొన్నారు.

# ఎ. సి.ఎ ఆధ్వర్యంలో టాలెంట్ హంట్ కార్యక్రమం...

**- ప్రతిభగల క్రికెట్ క్రీడాకారులకు సువర్ణ అవకాశం..**

**- వై.ఎం.సి. ఎ: సెక్రటరీ గొద్దు చిట్టిబాబు..**



**నరసన్నపేట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, శ్రీకాకుళం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులలో ప్రతిభ గుర్తించేందుకు టాలెంట్ హంట్ అనే కార్యక్రమంలో భాగంగా అండర్ 12, అండర్ 14, అండర్ 16, విభాగాలలో శుక్రవారం నాడు నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ నందు క్రికెట్ క్రీడలో ప్రతిభ కలిగిన వారిని గుర్తించేందుకు ఎంపికలు నిర్వహించారు. మూడు స్థాయిలలో ఎంపికలను చేపట్టి ప్రతిభగల క్రికెట్ క్రీడాకారులను జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా శిక్షణ అందిస్తారు. ప్రావీణ్యత కలిగిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి జట్టులోకి ఎంపికలు నిర్వహిస్తారు. ఈ సదవకాశం నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ కు లభించడం పట్ల వై ఎం సి ఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు ఆనందం వ్యక్తం చేశారు. నరసన్నపేట క్రికెట్ క్రీడాకారులకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అద్భుత అవకాశ లభించిందని, క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించాలని, ఎంపికలో మేటిగా ప్రతిభ చాటి జిల్లా రాష్ట్రస్థాయిలో పాల్గొనేందుకు కృషి చేయాలని చిట్టిబాబు క్రీడాకారులకు సూచించారు. నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ లో టాయిలెట్ నిర్మాణాలు చేపట్టాలని, బౌలింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ సౌకర్యాన్ని అందించాలని ఎ సి ఎ సభ్యులకు చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు. దీనికి సాలకూలంగా సభ్యులు స్పందించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ టాలెంట్ హంటర్ మెంబెర్ రవి శంకర్ (చలం), జిల్లా క్రికెట్ సంగం ట్రీషర్ సైలని జిల్లా క్రికెట్ మెంబెర్స్ రవి కిరణ్, వైఎంసిఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు, నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ కోచ్ శ్రీనివాసరావు వై ఎం సి ఎ సభ్యులు గొద్దు సాయి, బండి అనిల్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్న బిజెపి ప్రభుత్వం

**సారవకోట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వము అయిన బిజెపి ప్రభుత్వం కొన్ని ప్రత్యేక సంక్షేమ అభివృద్ధి పథకాలను సంచార కులాలు అయిన మేదర కుమ్మర గంగిరెద్దుల మరియు ఓబిసి కులాల వారి అభివృద్ధి కోసం సంక్షేమం కోసము ప్రత్యేక సంక్షేమ పథకాలను వారి జీవనోపాధి మెరుగుపరిచేందుకు అమలు చేస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ కొనతుల మణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు ఏ సంచార కులాలను కోరుడింగి గ్రామము సారవకోట గ్రామంలో పర్యవేక్షించి వేళ్ళతో సమావేశపరిచి ఏ పథకాలు పట్ల శుక్రవారం అవగాహన కల్పించారు ఈ పథకాలు కోసం మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఆమెను సంప్రదించాలని తెలియజేశారు సారవకోట మండలం స్వగ్రామమైన చిన్న కిట్టాలపాడు కు వచ్చి సంప్రదించాలని కోరారు.

## మోతాదుకి మించి ఎరువులు వాడరాదు



**కోటబొమ్మాళి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** వరి సాగుకు మోతాదుకి మించి ఎరువులు వాడరాదని రాగోలు వ్యవసాయ పరిశోధన కేంద్రం హెడ్ డాక్టర్ కె. మధు కుమార్ అన్నారు. శుక్రవారం, ఎత్తురాళ్లపాడు గ్రామంలో ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా ఖరీఫ్ 2025 సీజన్ లో వరి పంటలో చేపట్టవలసిన మేల్కైన యాజమాన్య పద్ధతులు గురించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటలోని ఎరువుల యాజమాన్యం పురుగు, తెగులు యాజమాన్యం గురించి వివరముగా రైతులకు వివరించారు. ముఖ్యముగా వరిలో మోతాదుకి మించి యూరియా వాడొద్దని, నానో యూరియా వాడాలని, పోటాష్ ను రెండు సార్లు తప్పని సరిగా వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమం శ్రీకాకుళం వ్యవసాయ అధికారి వై సురేష్ , మండల వ్యవసాయాధికారి యస్. గోవింద రావు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## పండుగ సీజన్‌లో లక్షా 50 వేల పని అవకాశాలు



**విశాఖపట్నం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** సీజన్ సమీపిస్తోంది. భారతదేశం అంతటా 400 కంటే ఎక్కువ నగరాల్లో ఈ సీజనల్ పని అవకాశాలు సృష్టించబడ్డాయి. వేల మంది మహిళలు మరియు 2,000 కంటే ఎక్కువ వికలాంగులు ఆన్‌బోర్డ్‌లో ఉన్నారు. రాబోయే పండుగ సీజన్‌లో లక్షలాది మంది కస్టమర్లకు సేవ చేయడానికి సిద్ధమవుతున్నందున, అమెజాన్ ఇండియా తన కార్యకలాపాలలో 150,000 కంటే ఎక్కువ సీజనల్ పని అవకాశాలను సృష్టించినట్లు ఈరోజు ప్రకటించింది. ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ల నెట్‌వర్క్ (FC\T), సార్ట్ సెంటర్లు మరియు లాస్ట్ మైల్ డెలివరీ స్టేషన్లు. వీటిలో భారతదేశంలోని 400 నగరాల్లో ప్రత్యక్ష మరియు పరోక్ష పని అవకాశాలు ఉన్నాయి. ముంబై, ఢిల్లీ, పూణే, బెంగళూరు, హైదరాబాద్, లక్నో, కొచ్చిన్, కోయంబత్తూర్, ఇండోర్, రాయ్‌పూర్, జలంధర్, జోధ్‌పూర్, రాంచీ, అనంత్‌నాగ్, జల్గావ్ వంటి నగరాలు ఉన్నాయి. ముఖ్యంగా, అమెజాన్ వేలాది మంది మహిళా సహచరులకు మరియు దాని నెట్‌వర్క్‌లో 2000 కంటే ఎక్కువ వికలాంగులకు అవకాశాలను సృష్టించింది.

రాబోయే పండుగ సీజన్‌కు సన్నాహకంగా అమెజాన్ ఇండియా ఇప్పటికే ఈ కొత్త అసోసియేట్‌లలో ఎక్కువ భాగాన్ని చేర్చుకుంది. పెరిగిన కస్టమర్ డిమాండ్‌ను సమర్థవంతంగా నిర్వహించడంలో మాకు సహాయపడటానికి 1.5 లక్షలకు పైగా అదనపు వ్యక్తులతో మేము మా నెరవేర్పు మరియు లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసాము. వస్తున్నారు" అని సంస్థ వైస్ ప్రెసిడెంట్ అభినవ్ సింగ్ తెలిపారు.

## కోటబొమ్మాళి పట్టన అద్యక్షుడుగా గోవింద్



**కోటబొమ్మాళి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు కోటబొమ్మాళి మండల కేంద్రానికి చెందిన కోరాడ గోవింద్‌ను పట్టణ అద్యక్షుడుగా శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో ఆ పార్టీ నాయకుడు ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర టిడిపి కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్, పార్టీ నాయకులు పూజారి శ్కెలజ, కర్రి అప్పారావు, వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, తదితరులు గోవింద్‌కు అభినందనలు తెలిపారు.

## కార్పొరేట్లో రంగంలో రాణిస్తున్న నౌకాదళం అనుభవజ్ఞుడు విజయ్ సుబ్రమణియన్

**విశాఖపట్నం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** సమాజానికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తులలో విజయ్ సుబ్రమణియన్ కూడా ఉన్నారు. ఆయన 2014లో లెఫ్టినెంట్ కమాండర్‌గా పదవీ విరమణ చేయడానికి 10 ఏళ్ల పాటు భారత నౌకాదళంలో పనిచేశారు. ఆయన నౌకాదళ కెరీర్‌లో కాకినాడ తీరంలో నిలిపిన నౌకాదళకు చెందిన ఓడలో 72 గంటల నాన్-స్టాప్ రెస్క్యూ మిషన్, కమాండర్-ఇన్-చీఫ్ ప్రశంసలను పొందడం, నావికాదళం వ్యాప్తంగా అందుబాటులో ఉన్న యుద్ధ నౌకలలో జీవన పరిస్థితుల మెరుగుదలలకు నాయకత్వం వహించడం తదితరాలు కీలకంగా ఉన్నాయి. విజయ్‌కు ఆపరేషన్స్ మేనేజర్‌గా అవకాశం కల్పించి, మొదటి మరియు ఏకైక కార్పొరేట్ ఎంప్లాయర్‌గా అమెజాన్ నిలిచింది. అమెజాన్ నాయకత్వ సిద్ధాంతాలు, యాజమాన్యం, పనిలో పక్షపాతం లేనటువంటి సైనిక విలువల మధ్య సమన్వయానికి నౌకాదళ నేపథ్యం సహకరించింది. అయితే, కార్పొరేట్ జీవితానికి మార్పు ప్రత్యేకమైన సవాళ్లను తీసుకువచ్చింది. ఈ సంధి కాలంలో, తన కార్పొరేట్ మార్పు సమయంలో సైనిక అనుభవజ్ఞులకు మద్దతు ఇస్తున్న ప్రాముఖ్యతను గుర్తించిన విజయ్, మాజీ సైనిక దళ సభ్యుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సహకారం, నెట్‌వర్కింగ్, సహచరుల మద్దతును అందించే 'వారియర్స్ ఎట్ అమెజాన్' ఉద్యోగి నేతృత్వంలోని సమూహం ద్వారా విలువైన వనరులను కనుగొన్నారు. ఆయన అమెజాన్‌లో అభ్యాసం, అభివృద్ధి అవకాశాలను కూడా స్వీకరించారు. కార్పొరేట్ విజయానికి అవసరమైన కొత్త వ్యాపార సామర్థ్యాలను అభివృద్ధి చేస్తూ, తన సైనిక పునాదిని మరింత బలోపేతం చేసుకోవడంలో అతనికి కంపెనీ సహకారాన్ని అందించింది. ఆయన 2021లో లక్సెంబర్గ్‌కు మకాం మార్చినప్పుడు అతని కెరీర్ అంతర్గత చలనశీలత కార్యక్రమం ద్వారా గణనీయమైన పురోగతిని సాధించింది- కావాలనుకుంటే భారతదేశ కార్యకలాపాలకు తిరిగి వచ్చే స్వేచ్ఛను అందిస్తూ అతనికి నాయకులు మద్దతు ఇచ్చారు. ఇది అతనికి ప్రపంచ స్థాయిలో మరింత బాధ్యతను స్వీకరించడానికి వీలు కల్పించడంతో పాటు 50 ఏళ్లు నిండే ముందు 50 దేశాలను సందర్శించాలనే అతని కుటుంబ లక్ష్యంతో ఈ చర్య సరిపోయింది. నేడు, విజయ్ (యూరప్, మిడిల్ ఈస్ట్ మరియు ఆఫ్రికా) కోసం గ్లోబల్ లాజిస్టిక్స్‌కు నాయకత్వం వహిస్తున్నారు. సంక్లిష్ట కార్యకలాపాలను సజావుగా నిర్వహించడంలో అతను కీలక పాత్రను పోషిస్తున్నారు. అతని సైనిక అనుభవం, అమెజాన్ పాత్రలో అతనికి ప్రయోజనం చేకూరుస్తూనే ఉంది. "సంక్షోభంలో ప్రశాంతంగా ఉండటం, అనిశ్చితిలో ప్రణాళిక వేయడం లేదా విభిన్న జట్లకు నాయకత్వం వహించడం వంటివి అయినా సైన్యం నన్ను బాగా సిద్ధం చేసింది. ఒక పెద్ద లాజిస్టిక్స్ అంతరాయం సమయంలో, నా నేపథ్యం పలు వాటాదారులను కలుపుకుని వెళుతూ, పరిస్థితిని త్వరగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు నాకు సహాయపడింది" అని ఆయన తెలిపారు.

# “వైజాగ్ స్కిల్ సెయిల్-2025”



**విశాఖపట్నం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** స్కిల్ డెవలప్‌మెంట్ కాన్‌క్లేవ్ విత్ గ్రీన్ పోర్ట్ స్టార్ట్-అప్” ను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ శుక్రవారం నిర్వహించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం సముద్రరంగ నైపుణ్య అభివృద్ధిని ప్రోత్సహించడమే కాకుండా, సుస్థిర మరియు గ్రీన్ పోర్ట్ విధానాలపై దృష్టి సారించిన వినూత్న స్టార్ట్-అప్స్‌కు ప్రోత్సహించడం. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా రంగ నిపుణులు, పోర్ట్ కీలక భాగస్వాములు పాల్గొని నైపుణ్యాభివృద్ధి, వ్యాపారారంభ అవకాశాలు మరియు పర్యావరణహిత పోర్ట్ పరిష్కారాలపై చర్చించారు. డా. ఎం. అంగముత్తు చైర్‌పర్సన్, స్వాగత ప్రసంగం అందిస్తూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన ప్రసంగంలో ఆయన గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ “వికసిత్ భారత్ 2047” దృష్టికోణానికి అనుగుణంగా తక్షణ మరియు దీర్ఘకాలిక ప్రణాళికలను వివరించారు. విశాఖపట్నం సముద్రరంగంలో అపారమైన అవకాశాలను కలిగి ఉందని, అలాగే విశాఖను దేశంలో అగ్రగామి సముద్ర మరియు నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా మార్చేందుకు మంత్రిత్వశాఖ చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోర్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సహకారాన్ని ఇస్తోందని వెల్లడించారు. విశాఖపట్నం సముద్ర విద్యా రాజధానిగా మారుతుందని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యం తో ఉన్నదని తెలిపారు. నీతీ ఆయోగ్ విశాఖపట్నాన్ని పోర్ట్ రంగంలో కీలక వృద్ధి కేంద్రముగా గుర్తించిందని ఆయన చెప్పారు. పోర్ట్ ప్రతీ సంవత్సరం సుమారు 5,000 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా, 2030 నాటికి 50,000 మందికి, 2047 నాటికి 5 లక్షల మందికి శిక్షణ అందించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు పారిశ్రామికవేత్తలుగా అవతరించాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీ ఎం.ఎన్. హరేందీర ప్రసాద్, జిల్లా కలెక్టర్, విశాఖపట్నం, తన ప్రత్యేక ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వ “స్వర్ణాంధ్ర 2047” లక్ష్యాన్ని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే పొడవైన సముద్ర తీరం ఉన్నందున సముద్రరంగాన్ని ప్రధాన రంగంగా గుర్తించామని, పోర్టు ఆధారిత తయారీ రంగాన్ని అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, అలాగే నైపుణ్యసంపన్న మానవ వనరుల తయారీ అత్యవసరమని పేర్కొన్నారు. శ్రీ ఆర్. లక్ష్మణన్, , జాయింట్ సెక్రటరీ (పోర్ట్స్) వర్చువల్ ప్రసంగంలో మంత్రిత్వశాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి సముద్రరంగ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలనుఅమలు చేస్తున్నదని పునరుద్ఘాటించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షిప్ బిల్డింగ్ క్లస్టర్స్‌ను అభివృద్ధి చేయడానికి, సంస్థలతో భాగస్వామ్యం ప్రతిపాదనను ముందుకు తెచ్చిందని తెలిపారు. శ్రీ ఎన్. శ్రీధర్, ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ కస్టమ్స్, పోర్ట్ చేపడుతున్న అభివృద్ధి చర్యలు త్వరలో ఫలితాలను ఇస్తాయని, ముఖ్యంగా విశాఖ పోర్టును పర్యావరణహితంగా మార్చే దిశగా అవి సహాయపడతాయని పేర్కొన్నారు. టి.కె. రామచంద్రన్, గ్రీన్ పోర్ట్ స్టార్ట్-అప్ ఇన్నోవేషన్ చాలెంజ్ ప్రారంభించబడిందని, ఈ కార్యక్రమం సముద్రరంగాన్ని మార్చగల వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రీనర్ షిప్స్ మరియు క్లీన్ పోర్ట్స్, ప్లాస్టిక్-టు-ప్రోడక్ట్ ఇన్నోవేషన్స్, సర్క్యులర్ ఎకానమీ మోడల్స్, పోర్టులు మరియు నౌకలలో పునరుత్పాదక శక్తి సమీకరణ వంటి రంగాలపై దృష్టి సారిస్తోందని చెప్పారు. ఈ రంగాలు పర్యావరణ పరిరక్షణ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన సమీకరణ పట్ల ఉన్న ప్రాధాన్యతను ప్రతిబింబిస్తున్నాయని ఆయన తెలిపారు. అలాగే గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ‘అడ్వాన్స్‌మెంట్ త్రూ కనెక్టివిటీ’ సూత్రం ద్వారా భారత రవాణా వ్యవస్థను పునర్నిర్మించిన ప్రధానమంత్రిగారి దూరదృష్టి నాయకత్వం ప్రేరణగా నిలుస్తోందని, ‘హార్బర్స్ ఫర్ గ్రోత్ అండ్ హార్బర్స్ ఫర్ అడ్వాన్స్‌మెంట్’ పిలుపు గ్రీన్ మరియు స్మార్ట్ పోర్టుల నిర్మాణానికి దోహదపడుతోందని పేర్కొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**సబ్బవరం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం లో మూడు రోడ్ల జంక్షన్లో పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు వారి సోదరులు పంచకర్ల లివెంకటేశ్వరరావు 22-8-2025 తేది శుక్రవారం నాడు ఉదయం మన అందరి పెద్దన్నయ్య సినీ చలనచిత్రానికి పెద్దదిక్కు డాక్టర్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు పుష్కరించుకొని సబ్బవరం మండలం సబ్బవరం లో మూడు రోడ్ల జంక్షన్లో చిరంజీవి జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది .కేక్ కటింగ్ అనంతరం జనరేషన్ యువ అనాధాశ్రమానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది,అనంతరం చిన్న గొల్లల పాలెం లో వెలిసిన ముత్యమాంబ అమ్మవారి ఆలయ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇందలి రమణ, మండల అధ్యక్షుడు కర్రీ కనకరాజు, బి ఎ రావు (అడ్వకేట్), బంతి కోళ్ల పద్మ, ఎంపీటీసీ దేవుడు బాబు, రెండవ వార్డ్ మెంబర్ శేఖర్, పల్లి మంగరాజు, జెట్టి ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు మెగా అభిమానులు పాల్గొనడం జరిగింది.

## ఆరిపాక పశు వైద్య శాలను ఆకస్మిక తనిఖీ

### డాక్టర్ వి. చిట్టినాయుడు



**సబ్బవరం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలోని ఆరిపాక గ్రామంలో పశు వైద్య శాలను మరియు బంగారమ్మపాలెం రైతు సేవా కేంద్రాన్ని ఈరోజు తేదీ 22-8-2025న సబ్బవరం ఇంచార్జి సహాయ సంచాలకులు డా. వి. చిట్టి నాయుడు ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పశు వైద్య శాల పరిధిలోని అన్ని గ్రామాలలో జరుగుతున్న క్రెడిట్ నీడ్ అసెస్మెంట్ సర్వే మరియు పాడి రైతులకు అందుతున్న లింగ నిర్ధారిత వీర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డా. స్వర్ణ లత మరియు పశు సంవర్ధక సహాయకులు అరుణ పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలో జరుగుతున్న రోలర్ స్కేటర్ పోటీలకు చైత్ర దీపిక ఎంపిక




**నర్సీపట్నం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:**నర్సీపట్నానికి చెందిన రోలర్ స్కేటర్ పి. చైత్ర దీపిక ఆస్ట్రేలియాలో జరగనున్న వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్ %-% 2025 లో భారత్ తరపున పోటీపడబోతున్నారు. ఈ పోటీలు ఆగస్టు 28 నుంచి 31 వరకు క్వీన్స్‌ల్యాండ్‌లోని మౌంట్ వారెన్‌లో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఇటీవల హైదరాబాద్‌లో ఆస్ట్రేలియన్ హై కమిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సమావేశం వివరాలను ఆస్ట్రేలియన్ కాన్సులేట్, బెంగళూరు తమ సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా హై కమిషనర్ విక్ సింగ్, సంగీత కృష్ణమూర్తి (సీనియర్ డైరెక్టర్), రామకృష్ణ దస్త్రాల (డైరెక్టర్, ఆస్ట్రేలియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్) భారత స్కేటర్లను కలుసుకొని ప్రోత్సహించారు. వారి ఆత్మీయ స్వాగతం, ప్రేరణాత్మక సందేశాలు భారత స్కేటర్లలో ఉత్సాహాన్ని నింపాయి. “ఆస్ట్రేలియా%-%భారత్ మధ్య సంబంధాలు క్రీడా రంగం సహా అన్ని రంగాల్లో బలపడుతున్నాయి. స్కేటర్లందరికీ శుభాకాంక్షలు” అని కాన్సులేట్ తమ పోస్ట్‌లో పేర్కొంది. ఈ సమావేశంలో చైత్ర దీపికతో పాటు అర్జున అవార్డు గ్రహీత అనూప్ కుమార్ యామా, వడ్లాని హృతిక్ పాల్గొన్నారు. అనూప్ కుమార్ యామా 1999లో బ్రిస్బేన్ గోల్డ్ కోస్ట్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ ద్వారా ఆస్ట్రేలియాలో తన తొలి అంతర్జాతీయ పోటీకి హాజరైన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. అయితే, నర్సీపట్నానికి చెందిన చైత్ర దీపిక అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం స్థానికులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, ప్రవాస ఆంధ్రులుకు గర్వకారణంగా నిలిచింది. దేశానికి పతకాలు సాధించాలని ఆమె పట్టుదల వ్యక్తం చేసింది.

# శాంతి భద్రతల సమస్య రానీయకుండా పండగ జరుపుకోవాలి

- వినాయక విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి
- విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి
- చింతపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ వినోద్ బాబు



**చింతపల్లి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** రాబోవు వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకొని చింతపల్లి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల సమస్య తలెత్త కుండా పండుగను ఆనందోత్సాహా లతో జరుపు కోవాలని చింతపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలు, స్థానిక ఏ ఎస్ పి. నవజ్యోతి మిశ్రా సూచనల మేరకు శుక్రవారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో రాబోవు వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకొని, శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ మేరకు ప్రజల సహకారంతో పాటు వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తమకు సహ కరించాలన్నారు. ఈ సందర్భం గా వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ప్రధానంగా మూడు అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. వినాయక మండపాల ఏర్పాటుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం, మండపాల నిర్వహణ, విగ్రహాల నిమజ్జనం తదితర విషయాలను పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి వినాయక చవితి వేడుకలను ఆనందోత్సాహాల నడుమ ప్రశాంతంగా జరగడానికి అనుకూల వాతావరణాన్ని కల్పించ డానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు అందరూ అధికారులతో సహ కరించి, వినాయక చవితి వేడుకలను సురక్షితంగా, ప్రజా శాంతికి భంగం కలగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు.. వినాయక మండ పాలు ఏర్పాటు చర్చి లు, మసీదులు, ఆసు పత్రుల దగ్గర ఏర్పాటుకు అనుమతి లేదని, అలాగే వివాదాస్పద స్థలాలలో కూడా ఏర్పాటు చేయరాదని, ట్రాఫిక్ సమస్య రాకుండా సురక్షిత ప్రాంతాల లో మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల దగ్గర సి సి కెమెరా లను ఏర్పాటు చేసు కోవాల న్నారు. మండపాల వద్ద ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నిర్వాహకులు విధిగా అగ్నిమాపక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండ పాల వద్ద ప్రజలకు, భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌండ్ సిస్టం ను ఏర్పాటు చేసుకోవా లని సూచించారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు మాత్రమే అను మతి ఉందన్నారు. నిర్వాహకు లు కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలన్నారు. మండపాల దగ్గర అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా నిర్వాహకులలో ఒకరు తప్పని సరిగా మండపం చెంత ఉండా లన్నారు. నిమజ్జన స్థలాలు, సమయాలను, ఎక్కడ నుండి ఎక్కడకు(రూట్ మ్యాప్ )అనే విషయాలను ముందుగా తమకు తెలియపరచాల న్నారు. నిమజ్జన కార్యక్రమం జరుగు స్థలాలకు చిన్నపిల్లల ను తీసుకెళ్లకూడదని సూచిం చారు. వినాయక చవితి వేడు కలలో అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్సులు, పేకాట తదితరాలు చేయరాదన్నారు. అదే విధంగా మండపాల వద్ద అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించేటప్పుడు పోలీస్ శాఖకు ఒక రోజు ముందుగా తెలియపరచాలని కోరారు. ఇదిలా ఉండగా వినాయక చవితి వేడుకలను ఆనందో త్సాహాలతో నిర్వహించు కోవడానికి స్వచ్ఛందంగా విరాళాలు తీసుకోవాలే తప్ప, రహదారి కి అడ్డంగా త్రాడును ఏర్పాటు చేసి బలవంతపు వసూళ్లు చేయరాదని ఈ సందర్భంగా ఆయన హెచ్చ రించారు. అనుమతులు పొందిన తరువాత విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇతరులకు ఇబ్బందికరంగా లేని చోట మాత్రమే మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలు విధిగా తెలియపరచాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవడానికి అధికారిక వెబ్సైట్ ద్వారా https://ganeshutsav.net దరఖాస్తు చేసుకోని, అనుమతులు పొందాలలన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర రావు, అన్నవరం ఎస్సై వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేతో అటవీ రేంజి అధికారి భేటీ



**అరకులోయ, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగంను అటవీశాఖ అరకులోయ రేంజ్ అధికారి జి. కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యుడికి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతనంగా అటవీశాఖ అరకులోయ రేంజి అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన జి.కోటేశ్వరరావు భేటీ అయ్యారు. అటవీ అభివృద్ధిపై ఎమ్మెల్యేతో కొద్దిసేపు రేంజ్ అధికారి చర్చించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది ఎన్.అప్పన్న,పి.ఉ ద్దంగి తదితరులు పాల్గొన్నారు.

# మరింత బాధ్యతగా పనిచేస్తాను



**మెలియాపుట్టి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో మెలియాపుట్టి మండలం నుంచి జనసేన పార్టీ నుండి తనను ఏఎంసీ డైరెక్టర్గా నియమించి అవకాశం కల్పించినందుకు కూటమి నాయకులకు ఏఎంసీ డైరెక్టర్ చింతల ప్రశాంత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయనకు మెలియాపుట్టిలో జనసేన నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ నాయకులు సుడా చైర్మన్ కోరికన రవికుమార్, పాతపట్నం నియోజకవర్గం జనసేన నాయకురాలు కోరికాన భవాని, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. జనసేన పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దుక్క బాలరాజు, నక్క గోపమ్మ ,సన్నా రథో, చిన్ని కృష్ణ, పత్రి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# “స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను విజయవంతం చేయాలి..

## ఎం పి డి ఓ సీతా మహాలక్ష్మీ



**చింతపల్లి, ఆగస్టు 22, మేజర్ న్యూస్:** “స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ను విజయ వంతం చేయాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సీతామహాలక్ష్మి అన్నారు. ఈ మేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన “స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెల 3 వ శనివారం జరుగు తున్న విషయం తెలిసిందే నన్నారు.కాగా 3 వ శని వారం జరగాల్సిన:”స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అనివార్య కారణాల వలన 4 వ శనివారం నకు వాయిదా పడిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 23 న తలపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చింతపల్లి మండల పరిషత్ కార్యాలయం నుంచి ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభ మవుతుందని, ఈ సందర్భం గా ర్యాలీ నిర్వహించ నున్నట్లు తెలిపారు .ఈ కార్య క్రమము నకు చింతపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు అనూష దేవి, జడ్ పి టీ సీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీ టి సి లు , సర్పంచు లు హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు.కూటమి నాయకులు, చింతపల్లి మండల స్థాయి అధికారులు తో పాటు గ్రామస్తులు కార్యక్రమానికి హాజరై , స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆమె కోరారు.

# నాణ్యమైన విద్య, భోజనం విద్యార్థులకు అందాలి



**నరసన్నపేట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్ :** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు యు.శాంతారావు, పి. దాలినాయుడు శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. రుచిగా రుచిగా విద్యార్థులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. కోమర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ 1 శాంతారావు శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల బోధన సామర్థ్యాలను పరిశీలించి మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయుల ఆదేశించారు. విద్యార్థులు అందరికీ చదవడం రాయడం రావాలని సూచించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు..

# హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్‌ని కలిసిన సిరిపురం



**హిరమండలం / ఎల్ ఎన్ పేట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి రామకృష్ణ తన నివాసానికి శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు . బిజెపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం కృషిచేయ్యాలని,రైతులు పండించిన వాణిజ్య పంటలకు స్థానికం గానే మార్కెటింగ్ సౌలభ్యం కల్పించి మార్కెట్ యార్డ్ అభివృద్ధి చెందే విధంగా కృషి చెయ్యాలని చూసించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం 5 మండలాల బీజేపీ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు తాడేలా భూపతి జిల్లా కార్యదర్సులు పనుకు సూర్యనారాయణ , కాపలా దమయంతి, పూర్వ ఉపాధ్యక్షులు దుక్క శ్రీకాంత్ రెడ్డి,పూర్వ జిల్లా కార్యదర్శి వలు రౌతుప్రసాద్ , కొత్తూరు మండల అధ్యక్షులు బురడా భాస్కరరావు, హిరమండలం మండల అధ్యక్షులు రెల్ల ఢిల్లీశ్వరరావు, పేట మండల అధ్యక్షులు మహంతి రవి ,పాతపట్నం మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు ,జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహామూర్తి ,పాతపట్నం మండల ప్రధాన కార్యదర్శి బడియాల బాబురావు, దారపు గోవింద్, హిరమండలం ప్రధాన కార్యదర్శి తిరుపతి, చల్లా ఈశ్వర్, పడాల తిరుపతిరావు, జనసేన నాయకులు మామిడి బాబ్జి తదితరులు ఉన్నారు.

### బ్రిటిష్ సమాధుల స్థలాల వద్ద నిర్మిస్తున్న

# అక్రమ కట్టడాలను కూల్చకపోతే కోర్టు ధిక్కరణ కేసు వేస్తాం

### ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజయ్ శర్మ



**నర్సీపట్నం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** బ్రిటిష్ సమాధులు ఉన్న స్థలం లో అక్రమంగా చేపడుతున్న నిర్మాణం కూల్చక పోతే కోర్టు ధిక్కరణ కేసు వేయడం జరుగుతుంది. కోర్టు తీర్పు అమలు చేయాలి.. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఏ అ జయ్ శర్మ. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక బృందం ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట గుర్తు గా ఉన్న బ్రిటిష్ సమాధులను శుక్రవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ శర్మ గారు మాట్లాడుతూ చారిత్రాత్మక అల్లూరి సీతారామరాజు పోరాటానికి స్మృతి గా ఉన్న బ్రిటిష్ సమాధుల స్థలం లో అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే నర్సీపట్నం రెవిన్యూ , మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడం విచారకరమన్నారు. కోర్టు ఆదేశాలకు ధిక్కరించి జరుగుతున్న నిర్మాణాలు పైన అధికారులు నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తు తరాలకి స్వతంత్ర పోరాటం యొక్క స్ఫూర్తి కలిగించేందుకు ఇటువంటి చారిత్రాత్మకమైనటువంటి స్థలాలని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ స్థలం లో ప్రవేట్ వ్యక్తులు షాపింగ్ కాంప్లెక్స్ కడుతుంటే స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు వారికి అండగా ఉండడం దారుణం. ఇప్పటికైనా రెవెన్యూ మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ కట్టడాలని కూల్చాలన్నారు. లేనిపక్షం లో అధికారులపై కోర్టు ధిక్కరణ కేసు వేసి ప్రభుత్వ స్థలం కాపాడుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక నాయకులు శాస్త్రి గారు, నర్సీపట్నం టాక్స్ పేయర్ అసోసియేషన్ నాయకులు కే త్రిమూర్తులు రెడ్డి గారు పాల్గొన్నారు.


## తొలగించిన వికలాంగులు పెన్షన్లు తిరిగి పునరుద్ధరించాలి

### కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు



**కొయ్యూరు, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** తొలగించిన వికలాంగుల పెన్షన్లు వెంటనే తిరిగి పునరుద్ధరించాలని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూరు శాతం వికలాంగురాలైన షీని జరీనా బేగం పెన్షన్ రద్దు చేయడం విచారకరమన్నారు. మండలంలో 70, 80 కిలోమీటర్ల దూరంలో మారుమూల గ్రామాలలో వికలాంగులు పలువురు రహదారి సౌకర్యం లేని పరిస్థితుల్లో ప్రభుత్వ పథకాలు వివరాలు తెలుసుకోలేక నష్టపోతున్నారన్నారు. ఏ విధమైన సమాచారం లేకుండా పెన్షన్లు రద్దు చేయడం శోచనీయమన్నారు. రద్దయిన పెన్షన్లు తక్షణమే అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రద్దయిన పెన్షన్దారులు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఇంతవరకు సంబంధిత అధికారులు తెలియ చేయకపోవడం దురదృష్టమన్నారు. కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోగా, ఉన్న పెన్షన్లను రద్దు చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి వికలాంగతతో మంచానికి పరిమితమైన షీని జరీనా బేగం పెన్షన్ రద్దు చేయడం అన్యాయమన్నారు. అర్హులైన వికలాంగులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రభుత్వం స్పందించి,వికలాంగులకు తిరిగి పెన్షన్లు యధావిధిగా ప్రతి నెల అందజేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. తదనంతరం మంచానికి పరిమితమైన షిని జరీనా బేగం ను పరామర్శించారు.

## నేడు ఎస్ కే ఆర్ ఫంక్షన్ హాల్‌లో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు పంపిణీ చెయ్యనున్న



**అచ్చుతాపురం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ఈరోజు ఉదయం 11 గంటలకు అచ్యుతాపురం లో గల ఎస్ కే ఆర్ ఫంక్షన్ హాల్ నందు స్త్రీ శక్తి పథకం మద్దతుగా మహిళలతో మరియు సీఎం సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా జరుగుతుంది సమావేశం జరుగును. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ,రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి లాలం భవాని భాస్కర్. కార్యక్రమానికి ఎలమంచిలి నియోజకవర్గం మీడియా మిత్రులందరూ తప్పనిసరిగా రావలసిందిగా కోరుచున్నాము

## భక్తిశ్రద్ధలతో వాసవీమాతకు పూజలు



**అచ్యుతాపురం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం ఆర్య వైశ్యల ఆలయ సమిదిలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం 5వ శుక్రవారం సందర్భంగా కారుమూరి గోపి,చందు, రవి, కన్నబాబు, నానాజీ,శివరాం,మల్లికార్జునరావు,స్వామి ఆధ్వర్యంలో కుంకుమ పూజలు మరియు మణిద్వీప వర్ణ పూజలు మహిళలచే ఘనంగా జరిగాయి.ఆర్యవైశ్యల కులదైవం వాసవీమాతకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## అదీపు రాజును కలిసిన ఎలమంచిలి నియోజవర్గ యువజన అధ్యక్షులు



**అచ్చుతాపురం, ఆగస్టు 22 మేజర్‌న్యూస్:** శుక్రవారం వైస్సార్సీపీ యువజన విభాగం 5 జిల్లా లు (కో ఆర్డినేటర్ ) పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజుని మర్యాద పూర్వకంగా కలిసి న యలమంచిలి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు మరియు చీమల పల్లి గ్రామ సర్పంచ్ సియాద్రి బుజ్జి అచ్చుతాపురం మండలం యూత్ అధ్యక్షులు కారుకొండ గంగూలీ శ్రీను రాంబిల్లి యూత్ అధ్యక్షులు ధూళి వెంకీ జిల్లా అధ్యక్షులు పుల్లేటి వెంకటేష్ పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు సహకరించండి



**మునగపాక, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు విస్తరణకు బాధితులు ప్రజలు సహకరించాలని మండల తహసిల్దార్ పి సత్యనారాయణ కోరారు, నాగులపల్లి సచివాలయంలో శుక్రవారం,జేపీ అగ్రహారం, నాగులపల్లి, ఒంపోలు, గంగా దేవి పేట, రోడ్లు విస్తరణలో కోల్పోతున్న బాధితులతో ప్రభుత్వం ఇచ్చే టిడి ఆర్ బాండ్లు తీసుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు, రోడ్డు విస్తరణ వల్ల మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, భూములు యొక్క రేట్లు పెరుగుతాయని, ఉద్యోగ అవకాశాలు, యాక్సిడెంట్లు నివారించవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, వీఆర్వోలు ఎస్ పూర్ణ మహేష్, మహేష్, పంచాయతీ కార్యదర్శి త్రినాధ తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి జన్మదిన సేవా కార్యక్రమాలు



**మునగపాక, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** పద్మభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని స్టంట్ మాన్ బద్రి ప్రోత్సాహంతో కొండకర్ల హెచ్చ ఫౌండేషన్ వారి అనాధాశ్రమంలో మధ్యాహ్నం భోజనం,నకు సరిపడ సరుకులు, నిత్యవసర సరుకులు చిరు అభిమానులు, కొయిలాడ మోహన్ గంగాధర్, గొంతెన శివశంకర్, కొలుకూరి కుమార్, కరణం సత్తిబాబు, సతీష్, తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ ఆదిత్యకు సత్కారం




**అరకులోయ, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** వైద్య విధాన పరిషత్ అరకులోయ ఏరియా ఆసుపత్రి అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ ఆదిత్యకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.డాక్టర్ కు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కొండబాబు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పి. నాగబాబు,వై.విజయలక్ష్మి, శాలువా కప్పి సత్కరించారు. అంతకుముందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ,విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు.భారతదేశ ప్రధానమంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో టీబీ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.క్షయ వ్యాధి లక్షణాలున్న వారు ఆసుపత్రిని ఆశ్రయించి పరీక్షలు చేయించుకుని క్రమం తప్పకుండా మందులు వాడాలని డాక్టర్ ఆదిత్య సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏరియా ఆసుపత్రి టీబీ ఇన్చార్జి రామకృష్ణ,కళాశాల అధ్యాపకులు గణేష్, అప్పారావు,లచ్చన్న, సోంబాబు,రాజు,సురేష్, భవాని,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులు ఆందోళన చెందొద్దు

### ఎంపీడీవో ఎం.వి సువర్ణ రాజు



**దేవరాపల్లి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** అర్హులైన దివ్యాంగులు ఆందోళన చెందనవసరం లేదని ఎంపీడీవో సువర్ణ రాజు అన్నారు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అర్హత లేకపోయినా ఇంతవరకు పెన్షన్ తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కొన్ని ఫిర్యాదులు రావడం వల్ల దివ్యాంగులందరికీ ఒకసారి నోటీసులు ఇచ్చి తనిఖీ చేయడం జరిగిందన్నారు ఈ తనిఖీలలో అనర్హులను తొలగించారని అయితే అర్హులై ఉన్నవారు కి మరొకసారి అవకాశం కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెకండరీ హెల్త్ కార్యాలయం సంచాలకులు ఒక ప్రకటన విడుదల చేశారు ఈ విషయాన్ని దివ్యాంగులు గమనించి అర్హత కలిగిన వారు మండల అభివృద్ధి అధికారి వారిని సంప్రదించి మీ యొక్క అర్జీని సమర్పించాలని మళ్లీ షెడ్యూల్ ప్రకారం మిమ్మలను ఆసుపత్రికి హాజరుకావాలని మరొక్కసారి నోటీసు వస్తుంది అన్నారు ఎక్కడ ఎప్పుడు అనే వివరాలు నోటీసులో పొందుపరుస్తారు ఎక్కడికి రమ్మని నోటీసులో చెప్తారో అక్కడకు వెళ్లి మరొకసారి తనిఖీ చేయించుకొని సదరు సర్టిఫికెట్ తీసుకుని ఎంపీడీవో ఆఫీస్ కి నేరుగా సమర్పించిన యెడల వైద్యులు ఇచ్చిన వికలాంగు తత్వ శాతాన్ని బట్టి మీ పెన్షన్ మరలా పునరుద్ధరించడం జరుగుతుంది అంతేగాని పెన్షన్లు పూర్తిగా తొలగించబడడం అనేది అవాస్తమని ఆయన అన్నారు .

## గంజాయి అపకీర్తి నుంచి అల్లూరి జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుదాం

### ఈగల్ బృందం, సీఐ వినోద్ బాబు, ఎస్ఐ వెంకటేశ్వరరావు





**దేవరాపల్లి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** గంజాయి సాగు చేస్తున్నామన్న అపకీర్తి నుంచి అల్లూరి జిల్లాను డ్రగ్స్ రహిత ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడంలో యువత ముఖ్య భూమిక పోషించాలని స్థానిక సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు, ఎస్సై వి వెంకటేశ్వరరావు లు అన్నారు. మండలంలోని అంతర్ల గ్రామం వద్ద ఉన్న ఐటిఐ కళాశాల లో ఈగల్ బృందంతో కలిసి వారు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల (డ్రగ్స్) నుంచి, మన రాష్ట్రంలో గంజాయి నిర్మూలన కొరకు చేస్తున్న కార్యక్రమాల గురించి డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల వచ్చే అనారోగ్య సమస్య ల గురించి మరియు ఆర్థికపర మైన, విద్యాపరమైన, సామా జికపరమైన సమస్యల గురించి, ఎన్ డి పి ఎస్ చట్టం గురించి అదే విధంగా డ్రగ్స్ కేసులో దొరికితే విధించే శిక్షలు , జరిమానాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా అల్లూరి నడిచిన ఈ జిల్లాను ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దే విధంగా నడుచుకోవాలని, గంజాయి పంట పండిస్తున్నా మన్న అపకీర్తి లేకుండా చేయడం మనందరి బాధ్యత అని, డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటుకై " ప్రతిజ్ఞ" చేయించారు. 1972 ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ గురించి, 8977781972 వాట్సాప్ నంబర్ గురించి చెప్పడం జరిగింది. పాఠశాల మరియు కళాశాలలు, ఆశ్రమ వసతి గృహాల వద్ద ఈగల్ క్లబ్స్ యొక్క ఏర్పాటు గురించి వాటి కార్యాచరణ గురించి విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ కేసులో దొరికిన నేరస్తులను శిక్షించడమే కాకుండా వారి ఆస్తులను జప్తు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా వివరించారు.

## ఫ్లాగ్‌షిప్ డ్యుయల్ చిప్‌సెట్స్, ఏఐ కెమెరా, బిగ్ బ్యాటరీతో..

## పీ4 సిరీస్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** భారత యువతలో అత్యంత ప్రాచుర్యం పొందిన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ రియల్ మీ, ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన రియల్ మీ పీ4 సిరీస్ ను రియల్ మీ పీ4 ప్రో, రియల్ మీ పీ4 ను ఆవిష్కరించింది. ఫ్లాగ్‌షిప్-లెవెల్ ఇన్నోవేషన్స్‌తో రూపుదిద్దుకున్న ఈ సిరీస్, ఎటువంటి రాజీ లేకుండా నిలిచే అత్యుత్తమ ఆల్-రౌండర్ గా నిలుస్తూ, డ్యుయల్-చిప్ పవర్డ్ పని తీరు, ప్రో-గ్రేడ్ ఇమేజింగ్, సినిమాటిక్ డిస్‌ప్లేలు, ఆల్-డే ఎండ్యూరెన్స్ ను లక్షలాది యువ వినియోగదారుల చేతుల్లోకి తెస్తోంది. హైపర్ విజన్ ఏఐ చిప్, స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 4 ప్రాసెసర్, డ్యుయల్ 50ఎంపీ ఏఐ కెమెరాలు, 144హెచ్జెడ్ హైపర్‌గ్లో అ?మోలెడ్ డిస్‌ప్లే, 7000ఎంఏహెచ్ టైటాన్ బ్యాటరీ వంటి విప్లవాత్మక ఫీచర్లతో, రియల్ మీ పీ4 సిరీస్ ఈ ప్రైస్ సెగ్మెంట్‌లో వినియోగదారులు ఆశించే స్టాండర్డ్‌ను తిరిగి నిర్వచించింది. ఇది వరుసగా రూ. 20,000, రూ. 15,000 లోపు అత్యుత్తమ డ్యుయల్-చిప్ స్మార్ట్‌ఫోన్ గా తనను తాను ప్రతిష్టించుకుంది.

## ఆనంద్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన మండల బిజెపి అధ్యక్షులు చిన్న



**రావికమతం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులుగా నియమితులైన ఆదారి ఆనంద్ బాబుకు మండల బిజెపి అధ్యక్షులు, మేడివాడ సహకార సంఘ అధ్యక్షులు అయిన గూటాల చిన్న శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా నియమించిన సమాచారం తెలిసిన వెంటనే ఎలమంచిలి లో ఆయన స్వగృహానికి మండల బిజెపి కార్యదర్శి దంట్ల సత్యనారాయణతో వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా మాధవ్, ఉపాధ్యక్షుడిగా ఆనంద్ బాబు నియామకంతో అనకాపల్లి జిల్లాలో పార్టీ బలపడాలని చిన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి గ్రామ స్థాయిలో బిజెపి పార్టీ బలపడేందుకు కృషి చేస్తామని నూతనంగా నియమితులైన ఆనంద్ బాబు కు భరోసా ఇచ్చారు.

## గణిత భోధిని పుస్తకాలును ఉచితంగా అందజేసిన లయన్.డా.ఎం.కె.మిశ్రో

ఎల్ ఎన్ పేట, ఆగస్టు22( మేజర్ న్యూస్) :



లక్ష్మీనర్సు పేట గ్రామంలో మోడల్ ప్రాథమిక పాఠశాల లో ని విద్యార్థి,విద్యార్థినీలు అందరికీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సామాజిక వేత్త లయన్స్ క్లబ్ చైర్ పర్సన్,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు డా.ఎం.కె.మిశ్రో ఉచితంగా గణిత భోధిని పుస్తకాలు ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి రమాదేవి మాట్లాడుతూ లయన్ డా. మిశ్రో చేసిన పాఠశాల అభివృద్ధికి, సమాజ సేవలు మరువలేనివి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి, ఉపాధ్యాయులు ఎన్.రామారావు,పి.లక్ష్మణరావు,టి.ఉపేంద్ర మరియు విద్యార్థి,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఐటీడీపీ కార్యదర్శిగా భాస్కరరావు



**మెళియాపుట్టి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం ఐటీడీపీ కార్యదర్శిగా మెళియాపుట్టి మండలంలోని పట్టుపురం గ్రామానికి చెందిన తామాడ భాస్కరరావు ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఎంపిక చేశారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా సయ్యద్ జహీర్, పడాల శ్రీనులను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నియమించారు. శుక్రవారం మెళియాపుట్టి మండలం పట్టుపురం గ్రామంలో టీడీపీ నాయకులు వీరికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావు, మండల టీడీపీ అధ్యక్షుడు సంబాల వెంకటరావు, తెలుగు యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర రెడ్డి , రవీంద్ర జెన్నా తదితరులు ఉన్నారు.

## గండి బాబ్జి చేతుల మీదుగా రైతులకు సబ్సిడీపై యూరియా, డిఏపి పంపిణీ కార్యక్రమం



సబ్బవరం, **ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం మొగలిపురం మరియు మల్లునాయుడుపాలెం గ్రామంలో రైతులకు సబ్సిడీపై యూరియా మరియు డిఏపి పంపిణీ కార్యక్రమం ఈరోజు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏపీ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి చేతుల మీదగా ఈ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. సబ్సిడీపై ప్రభుత్వం అందించే ఎరువులను తగిన మోతాదులో సరైన సమయంలో వేసి పంట దిగుబడిని పెంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ గండి దేముడు బాబు ,ఎంపీటీసీ సభ్యురాలు తమరాన సన్యాసమ్మ , అంగటి నానాజీ, బైలపూడి రాంబాబు, గండి సత్యం,మేడపాటి రాము, సిరపరపు రాంబాబు, మొదలగు నాయకులు మరియు రైతులు, గ్రామ ప్రజలు,అగ్రికల్చర్ అసిస్టెంట్ సత్యరావు పాల్గొన్నారు.

## దోమల రహిత మండలంగా తీర్చిదిద్దాలి

### ఎండిఓ సీతారామస్వామి



**రావికమతం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** దోమల రహిత మండలం గా తీర్చిదిద్దాలని ఎండిఓ ఎన్. సీతారామస్వామి శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ వర్షాకాలంలో దోమలు ఉధృతి అధికమవుతుందన్నారు. వీటి నివారణకు వీధుల్లో ప్రతిరోజు చెత్తను శుభ్రం చేసి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని తెలిపారు. మురుగు నీరు కాలువల్లో నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని చెప్పారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దోమల నివారణకు మురుగు కాలువల్లో ఫాగింగ్ చేయాలని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు. గ్రామస్తులు దోమతెరలు ఉపయోగించే విధంగా చైతన్యవంతులు చేయాలని కోరారు. వీటిపై అన్ని గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి గ్రామ ప్రజలకు తెలపాలని వివరించారు. ఆరోగ్య సిబ్బంది వైద్యాధికారులతో సదస్సులు ఏర్పాటు చేసి దోమ కాటు వలన గురయ్యే రోగాలు గూర్చి అవగాహన కల్పించాలని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు. 3 వ శనివారం పారిశుధ్య పనులు పెద్ద ఎత్తున నిర్వహించాలని వివరించారు.

## జాతీయస్థాయి దివ్యాంగ విద్యార్థుల పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలి



**రావికమతం, ఆగస్టు 22, మేజర్ న్యూస్:** తొమ్మిది, పది చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు జాతీయ స్కాలర్షిప్ కు ఈనెల 31 లోగ దరఖాస్తు చేసుకోవాలని మేడివాడ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు, భవిత కేంద్ర ఉపాధ్యాయుడు జగన్నాథ నాయుడు లు శుక్రవారం తెలిపారు. దరఖాస్తులు https:#scholarships. gov. In వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు దరఖాస్తుతో పాటు యు ఐ డి కార్డు, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అప్లోడ్ చేయాలని వివరించారు.

# జిల్లా పోలీసు శిక్షణా కేంద్రాన్ని పరిశీలించి డీఐజీ గోపీనాథ్ జట్టి




**శ్రీకాకుళం రూరల్, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శిక్షణార్థులకు అవసరమైన సౌకర్యాలను, మౌళిక వసతి ఏర్పాట్లు పరిశీలనకై గ్రామీణ మండలం తండేవలస లో ఉన్న జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, , జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ క్రమంలో ముందుగా పోలీస్ శిక్షణ కేంద్రంలో పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్స్, వంట గాడి,తరగతి గదులు, వైద్య గది,పరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులతో కలసి పరిశీలించి, శిక్షణ నిమిత్తం అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చేపట్టవలసిన మరమ్మత్తు పనులను పరిశీలించి, భద్రత పరమైన తగు జాగ్రత్త చర్యలు ముందస్తుగా చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. సిబ్బంది వివరాలు పై ఆరా తీసి శిక్షణ కేద్రంలో తరగతి గదులను, భోజనం గదులను,బ్యారక్ లను,స్నానపు గదులను పరిశీలించి అదనంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి డిఐజి అధికారులకు పలు సూచనలు చేశారు. శిక్షణ కేంద్రంలో పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించి, శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్,ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే మైదానాలను పరిశీలించారు. క్లాస్ రూమ్స్, కంప్యూటర్ గది,రన్నింగ్ ట్రాక్, పరేడ్ గ్రౌండ్స్ ను పరిశీలించి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రేంజ్ డీఐజీ వెంట జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి,ఆదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు వివేకానంద శేషాద్రి ప్రసాదరావు,సీఐలు ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ పట్ల కేజీబీవీలో విద్యార్థినిలతో సీఐ సమావేశం



**కొయ్యూరు, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ సూచనల మేరకు, వేణుగోపాల్ మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ కొయ్యూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా పోక్సో చట్టం, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ, శక్తి యాప్ ఉపయోగాలు, ఆత్మరక్షణ ప్రాముఖ్యత గురించి అవగాహన సమావేశం నిర్వహించారు.అలాగే విద్యార్థులకు తమ తల్లిదండ్రులు కూడా సమాజంలో జరుగుతున్న విషయాలపై అవగాహన కలిగిస్తూ ఉండాలని సిఐ వెంకటరమణ కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సీఐ మరియు కొయ్యూరు ఎస్ఐ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండల మల్లన్నకు హరిద్ర లేపనంతో అలంకరణ



**టెక్కలి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక రావివలస గ్రామంలో వెలిసినటువంటి శ్రీశ్రీశ్రీ ఎండల మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారిని హరిద్ర లేపనం (పసుపు) తో అలంకరణ చేపట్టారు. దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో స్వామివారి స్వయంభు లింగానికి మొత్తం పసుపు రాసి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ శుక్రవారం పర్వదినం సందర్భంగా ప్రత్యేక అలంకరణ చేపట్టినట్లు ఆలయ ఈవో జి.గురునాధరావు తెలిపారు.

## టీ. అర్జాపురంలో దోమల నివారణకు ఫాగింగ్



**రావికమతం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** డెంగీ జ్వరం విజృంభించకుండా తీసుకునే చర్యలో భాగంగా టి. అర్జాపురంలో శుక్రవారం ఆరోగ్యశాఖ, మలేరియా శాఖ కలిపి సైపోథిన్ ద్రావణాన్ని స్ప్రే చేశారు. గ్రామానికి చెందిన కొసిరెడ్డి లక్ష్మికి డెంగ్యూ జ్వరం సోకి ప్రస్తుతం కేజీహెచ్ లో చికిత్స పొందుతుంది. దీంతో ముందస్తు జాగ్రత్త చర్యగా మలేరియా అధికారి సత్యనారాయణ, కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ పి రామారావులు లక్ష్మి ఇంటి పరిసరాలు పరిశీలించారు. టైగర్ దోమ కుట్టడం వల్ల డెంగ్యూ వ్యాధికి ప్రజలు గురవుతారని తెలిపారు. దోమల నివారణకు పంచాయతీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలని కోరారు. దోమతెరలు ఉపయోగించాలని తెలిపారు.

## నూకాలమ్మ ఆలయంలో శ్రావణ పూజలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో బాలలయంలో ఉన్న అమ్మవారికి శ్రావణమాసం ఐదవ శుక్రవారం సందర్భముగా బాలాలయంలో ఉన్న అమ్మవారికి వివిధ రకాల మధురఫలాలతో అలంకరణ చేశారు. అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, మండపంలో సామూహిక మహిళలకు కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవ కమిటీ మాజీ ఛైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి ఆలయ ధర్మకర్తలు దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## హెూం మంత్రి అనిత ఇంటి వద్ద వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు





**నక్కపల్లి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** మండలంలో సారిపల్లిపాలెంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నివాసంలో శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. సుమారు ఎనిమిది వేల మంది మహిళలు పాల్గొని, భక్తిశ్రద్ధలతో వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటుచేసి అమ్మవారిని ఆశీనులను చేసి అష్టోత్తర శతనామావళితో పూజలు నిర్వహించారు. వ్రత విశిష్టతను వేద పండితులు వివరించగా, హెూం మంత్రి అనిత మహిళలందరితో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ముత్తయిదువులకు, మహిళలకు మంత్రి వస్త్రాలను బహూకరించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతం అంటే మహిళలకు పెద్ద పండుగ అని అన్నారు. ప్రతీ ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా సామూహికంగా పూజలు నిర్వహించామన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన మహిళలు నన్ను, నా కుటుంబాన్ని ఆశీర్వదించారు అని చెప్పారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఎన్డీయే నాయకులకు మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సతీమణి లావణ్యదేవి, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు సతీమణి అరుణ, పాయకరావుపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రహదారిపై ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి డీఎస్పీ శ్రావణి

**కశింకోట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:**రహదారి ప్రమాదాల నివారణ చర్యలులో భాగంగా కశింకోట పోలీసు స్టేషన్ పరిధిలోని రోడ్డు ప్రమాద బ్లాక్ స్పాట్ ప్రదేశాలను డీఎస్పీ శ్రావణి శుక్రవారం పరిశీలించారు. జాతీయ రహ దారిపై బ్లాక్ స్పాట్స్‌ను పరిశీ లించిన ఆమె మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు అధికంగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలపై నివేదిక తయారు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను,



కారు ప్రయాణాకులు సీటు బెల్ట్ ధరించడం తప్పని సరి అని సూచించారు. హైవేపై ప్రయాణికులు వేగానికి తగ్గట్టు నిర్దేశించిన లైన్లలో వెళ్లాలని సూచించారు. జాతీయ రహదారిపై వాహనాలు ఉంచడానికి పార్కింగ్ బే కేటాయించారని,భారీ వాహనాలు అక్కడే పార్కింగ్ చేయాలన్నారు. ఆమెతోపాటు సీఐ అల్లు స్వామి నాయుడు, రాజమండ్రి జాతీయ రహదారి మేనేజర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల బస్సు స్టాండ్‌లో ప్రభుత్వం ఉచితంగా అందించిన ఎగ్ కార్డ్ ప్రారంభం



**వి మాడుగుల, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఉచితంగా అందించిన ఎగ్ కార్డ్ ని మాడుగుల బస్టాండ్ ఆవరణలో శుక్రవారం ప్రారంభించారు. మండలంలో వెనకబడిన కుటుంబాలకు ఆసరా కల్పించేలా ప్రభుత్వం పేదవారికి చేయూత అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీంట్లో భాగంగా మండలంలో బాగా వెనకబడి ఉన్న పేదలను గుర్తించి వారి జీవనోపాధికి దారి చూపించారు. వెనకబడిన పేదలను గుర్తించి ప్రభుత్వం వెలుగు సంస్థ ద్వారా 50వేల రూపాయలు విలువచేసే ఎగ్ కార్డ్ ని ఉచితంగా అందించింది. మాడుగుల కేంద్రంలో నూడిల్స్ వ్యాపారం పై ఆధారపడి తల్లి, ఇద్దరు కొడుకులు, కోడలు చిన్న బండి ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తూ, కుటుంబాన్ని జీవనాధారమైన గ్రామానికి చెందిన బొంగరాల పద్మని ఎంపిక చేసి ప్రభుత్వం అందించిన ఎగ్ కార్డ్ ని ఉచితంగా అందించారు. దీంతో పాటు కస్పా జగన్నాధపురం గ్రామానికి చెందిన ఆడారి లక్ష్మికి కూడా ఇలాంటిది మంజూరు అయ్యిందని, అతి త్వరలో ఆమెకు అందిస్తామని అలాగే త్వరలో మరొకటి సేంక్షన్ చేసేందుకు వెసులుబాటు ఉందని అది కూడా అర్హులైన వారిని గుర్తించి అందించడం జరుగుతుందని వెలుగు అధికారులు తెలిపారు. తనను గుర్తించి జీవనోపాధికి దారి చూపించిన ప్రభుత్వానికి పద్మ తన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు మహిళలు పాల్గొన్నారు.


## అనకాపల్లిలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదిన కార్యక్రమాలలో భాగంగా ఈ శుక్రవారం స్థానిక అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయం వద్ద పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాకే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బీమరశెట్టి గ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మెగా అభిమానులు, జనసేన నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మెగా అభిమానులు, జనసైనికులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**- గణేష్ మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలనాలు చెల్లించనవసరం లేదు - జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి**




**శ్రీకాకుళం, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** ఈ నెల 27న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు, మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా ఆన్లైన్ లో అనుమతులు పొందాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, ఐపిఎస్, తెలిపారు.గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే నిర్వాహకులు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సింగిల్ విండో విధానంతో https://ganeshutsav.net క్లిక్ చేసి, నిర్ధేశించిన అనుమతులు పొందాలన్నారు. సింగిల్ విండో విధానంతో ప్రజలు సులభంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమర్జనంకు అనుమతులు పొందవచ్చునని జిల్లా ఎస్పీ తెలిపారు. మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలనాలు చెల్లించనవసరం లేదని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి స్పష్టం చేసారు.గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించు కోవడానికి, ఇప్పటికే పోలీసు శాఖ జారీ చేసిన నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించి పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కోరారు.

## విద్యార్థులకు పాఠ్యాంశ బోధన అర్ధమైన రీతిలో బోధించాలి

### ఏ. ఏం. ఓ.కృష్ణ వేణి



**కశింకోట, ఆగస్టు 22, మేజర్‌న్యూస్:** పది,ఇంటర్ లో శతశాతం ఉత్తిర్ణత సాధించాలి అని అసిస్టెంట్ అకాడిమిక్ మొనటరింగ్ అధికారిని కృష్ణ వేణి అన్నారు, మండలంలో తేగాడ మోడల్ స్కూల్ ను శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులుకు అర్ధం అయ్యె రీతిలో పాఠ్యంసాలు బోధించాలి.విద్యార్థులు తరగతి వారిగా ఇస్తున్న బోధన పరిశీలించారు.విద్యార్థులకు బోధన సరిగా లేకపోయినా, భోజన సరిగా అమలు చేయకపోయినా బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి కరమైన భోజనం అందించాలి అన్నారు,ముందుగా హాజరు పట్టిని పరిశీలించారు, అనంతరం ఉపాధ్యాయలుతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయలు,విద్యార్థులు పాల్గొన్నారు.